ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
26-10-2024శనివారం సంపుటి: 30 సంచిక: 268 పేజీలు: 12 వెల: 6.50

మహారాష్ట్రలో బాలీవుడ్ పోరాటం
ఎన్సీపిలో చేరిన సిద్దిఖి తనయుడు జిశాన్ 9లో

# రెండేళ్లలో పోలవరం పూర్తి

## అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు


## క్షేత్రస్థాయి కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు

## నేటి నుంచి టిడిపి సభ్యత్వ నమోదు

## రూ.100తో సభ్యత్వం తీసుకొంటే రూ.5లక్షల బీమా సౌకర్యం



**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** క్షేత్ర స్థాయి నుంచి పార్టీ కార్యకర్తల అంకితభావం, నిస్వార్ధంతో చేసే త్యాగాలు తెలుగుదేశంపార్టీకి గట్టి రక్షణ కవచాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు,కష్టనష్టాల్లోను పార్టీకి అత్యంత విశ్వసనీయతో పనిచేసేది వారేనన్నారు. క్రమశిక్షణ,విధేయత, పట్టుదల ఉన్న కార్యకర్తలు టీడీపీకి ఉన్నాకన్నారు.ఈ నెల 26 నుంచి జరగనున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఆ పార్టీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. పార్టీని బలోపేతం చేయడం, నామినేటెడ్ పదవుల భర్తీపై ఉండవల్లిలోని తన నివాసంలో నేతలతో చర్చించారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే టిడిపి సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేలా తెదేపా ఏర్పాట్లు చేస్తోంది. రూ.100సభ్యత్వంతో తెదేపా కార్యకర్తలకు రూ.5లక్షల వరకు ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందించనున్నారు. అలాగే రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపై ఉదయం నుంచి మూడు గంటల పాటు నేతలతో సీఎం చర్చించారు. సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ విడుదల చేసేలా కసరత్తు చేస్తున్నారు. మొదటి దశలో ఇచ్చిన 21నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో రెండో జాబితా ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కూటమి పక్షాలతోనూ చంద్రబాబు సంప్రదింపులు జరుపుతున్నారు. కష్టపడిన వారికే పదవి అనే విధానంలో భాగంగా నామినేటెడ్ పోస్టులకు ఎంపికపై చర్చిస్తున్నారు. పార్టీని ఏ లాభం ఆశించకుండా అన్ని వేళల్లో అండగా ఉన్న కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యతను ఇస్తామన్నారు.ఏ ఒక్కరికి అన్యాయం జరుగదన్నారు.గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని గౌరవించి పోటీకి దూరంగా నిలిచిన కార్యకర్తలు,నాయకులను ఎప్పుడు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. రాష్ట్రంలో గత నాలుగు నెలల కాలంలో మనం జెఎస్పీ,బిజెపిలతో కలిసి నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వం మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు.మన నిర్ణయాలకు కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతు లభించడం మనం సాధించిన విజయం అన్నారు.దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్లు కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.సామాజిక పెన్షనులు పంపిణీ పథకం,ఫీజు రీఎంబర్సు మెంటు బకాయిల చెల్లింపుకు తీసుకున్న నిర్ణయాలు,ప్రతి నెల మొదటి రోజునే దాదాపు లబ్దిదారులందరికి పెన్షన్ అందించడం,అన్నింటికి మించి రూ.5కే ఆహారం అందించే అన్నా క్యాంటీన్లు, అమరావతి,పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు తీసుకుని వచ్చే దిశలో మనం ప్రయత్నం చేసామన్నారు.రహదారి,రవాణా వ్యవస్థలో ప్రగతి దిశలో అడుగులు వేస్తున్నామన్నారు.ఇవన్ని ప్రజలందరికి ప్రజాప్రతినిధులు,పార్టీ క్యేడర్ అవగాహన కలిగే రీతిలో ప్రచారం చేయాలన్నారు.సభ్యత్వ నమోదు భారీగా ఉండాలన్నారు. ఇక పోలవరం అంశంపై ఆయన అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ >>2



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్

# శాంతి బాటే మన మాట

## పశ్చిమాసియా నిప్పులపై నీళ్లు చల్లాలి: ప్రధాని మోడీతో భేటీ అయిన జర్మనీ ఛాన్సలర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ఉక్రెయిన్,పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్ర ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఆయా ప్రాంతాల్లో శాంతిస్థాపనకు కృషి జరగాలని అందుకు భారత్ సిద్ధమేనని స్పష్టం చేసారు. భారత్ జర్మనీ ఏడవ అంతర్‌ప్రభుత్వ సంప్రదింపుల చర్చల్లోభాగంగా భారత పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్‌తో మోడీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ఉక్రెయిన్ రష్యా మధ్య సుదీర్ఘంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో >>2

# బాధితులకు పూర్తి సాయం

## సాంకేతిక సమస్యలతో అందని వరదబాధితులకు రెండురోజుల్లో పరిహారం

## ప్రతి దరఖాస్తు పరిశీలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవ వచ్చిన భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు అందించినా సాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. వరదలు తగ్గిన 15 రోజుల్లో 419528 మందికి ప్రభుత్వం పరిహారం అందించింది. ఇప్పటివరకు మొత్తం రూ.618 కోట్ల పరిహారం నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేశామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ముందుగా రూ.602 కోట్లు బదిలీ చేశామని తరువాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు తెలిపారు. తరువాత కూడా చాలా మంది పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్నారని వాటిని కూడా పరిగణలోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. మళ్లీ కొత్తగా 2954 దరఖాస్తులు రాగా పరిశీలనలో 1646 దరఖాస్తులు అర్హత కలిగినవిగా గుర్తించామని మిగిలిన వాటిలో 1052 దరఖాస్తులు అర్హత లేనివిగా తేల్చామని చెప్పారు. అర్హత కలిగిన 1646 మందిలో 850 మందికి గురువారం బ్యాంక్ అకౌంట్లలో పరిహారం జమ చేశామని చెప్పారు. మిగిలిన 796 మందికి రేపు వారి అకౌంట్లలో పరిహారం జమచేస్తామని అధికారులు సీఎంకు తెలిపారు. అకౌంట్ల వివరాల్లో తప్పులు, ఇతర సాంకేతిక సమస్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. పరిహారం కోసం వచ్చే ప్రతి దరఖాస్తు పరిశీలించాలని అర్హులు ఉంటే తప్పకుండా సాయం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. సచివాలయాల్లో లబ్దిదారుల వివరాలు పూర్తిగా ప్రదర్శించాలని సీఎం సూచించారు. ఒకవేళ ఎవరైనా పరిహారం పొందడానికి అనర్హులు అయితే ఆ విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజెప్పాలని ఆదేశించారు. మొత్తం 2954 దరఖాస్తుదారుల వివరాలను సచివాలయంలో వెబ్ సైట్‌లో ఉంచాలని సీఎం ఆదేశించారు. వీరితో పాటు మొదటి ఫేజ్‌లోపరిహారం పొందిన 419528 మంది పేర్లు కూడా ఆయా సచివాలయాల్లో ప్రదర్శించాలని సీఎం సూచించారు. బీమా విషయంలో తీసుకున్న చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటి వరకు 85% బీమా ప్రక్రియ పూర్తయ్యిందని మిగిలిన 15 శాతం కూడా పూర్తి చేస్తామని తెలిపారు. బీమా కంపెనీలతో చర్చించేందుకు రేపు వారిని పిలిపించాలని సీఎం అధికారులకు సూచించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేసిందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఏ ఒక్క అర్హునికి సాయం అందకుండా ఉండకూడదని అందుకే ఇప్పటికీ ఈ అంశంపై తాను సమీక్షలు చేస్తున్నా నని సీఎం అన్నారు. అతి పెద్ద విపత్తును అత్యంత సమర్ధవంతంగా ఎదుర్కొన్న ప్రభుత్వం ఒకరిద్దరికి సాయం విషయంలో వెనకడుగు వేసేది లేదని చెప్పారు. అర్హత ఉన్న మిగిలిన అందరికీ సాయం అందుతుందని బాధిత ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

# దీపావళి నుంచే 'ఉచిత సిలిండర్'

## విధివిధానాలు నిర్దేశిస్తూ నేడు ఉత్తర్వులు: మంత్రి నాదెండ్ల



శుక్రవారం సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్. చిత్రంలో వీరపాండ్యన్, మనజీర్ జిలానీ సమూన్

**సచివాలయం,అక్టోబరు 25,ప్రభాతవార్త:** రా ష్ట్రంలో అర్హులైన వారందరికీ ఈ దీపావళి నుండే మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని,సంబంధిత మార్గదర్శకాలను,విధి విధానాలను నిర్ధేశిస్తూ నేడే ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు రాష్ట్ర రాష్ట్ర ఆహార,పౌర సరఫరాలు,వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని నాల్గో బ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 31న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చ oద్రబాబు లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తదుపరి వెంటనే ప్రతి ఇంటికి మొదటి గ్యాస్‌సిలెండర్ డెలీవరీ చేయడం జరుగుతుందన్నారు.ఎల్‌పిజి కనెక్షన్, తెల్లరేషన్‌కార్డు,ఆధార్‌కార్డు అర్హ్హతగా ఈ పథకం అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 1.55కోట్ల గ్యాస్ కనెక్షన్లు,1.47 కోట్ల రేషన్ కార్డులున్నాయని,వీరిలో అర్హులు అందరికీ ఈ పథకం వర్తింప చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి ప్రభుత్వంపై >>2



## నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

## నవంబరు 6 దాకా చర్యలు వద్దని ఆదేశం

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ చలనచిత్ర నటుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేసారు.తనపై నమోదు చేసి కేసులను క్వాష్ చేయాలంటూ అల్లు అర్జున్,ఆయనతో పాటు మాజీ ఎంఎల్‌ఏ రవిచంద్రకిశోర్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది.ఎఫ్‌ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు వారిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని న్యాయ స్థానంఅదేశించింది. నవంబరు 6వ తేదీన తగిన ఉత్తర్వులు ఇస్తామని హైకోర్టు >>2

# రూ.284కోట్లతో ప్రాజెక్టుల అత్యవసర పనులు

## మంత్రి నిమ్మల రామానాయుడు


**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల్లో అత్యవసర పనులను చేపట్టాలని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల సీఈ, ఎస్ఈలతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల అత్యవసర పనుల నిర్వహణకు సీఎం చంద్రబాబు విడుదల చేసిన రూ.284 కోట్లతో ఆ పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. జగన్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల గేట్లు, షట్టర్లు రోప్స్ వంటివి నిర్వహణ సరిగా లేక నిర్వీర్యంగా మారాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులో అత్యవసరంగా చేపట్టాల్సిన 2323 పనులకు వెంటనే టెండర్లు పిలిచి, యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. సాగునీటి ప్రాజెక్టుల ఆపరేషన్ ,నిర్వహణ కోసం ఏటా రూ.983 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, గతప్రభుత్వం ఐదేళ్లలో కేవలంరూ.275 కోట్లుమాత్రమే ఖర్చు చేసిందని అధికారులు మంత్రికి వివరించారు. >>2



శుక్రవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

# హోటళ్లకు బాంబు బెదరింపులు

## తిరుపతిలో పోలీసులను పరుగులు పెట్టించిన నకిలీ ఈ మెయిల్స్



**తిరుపతి,అక్టోబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం, యాత్రాస్థలం తిరుపతిలో పలు హోటళ్ళకు బాంబు బెదరింపు కలకలం రేపింది. ప్రశాంతమైన తిరుపతినగరంలో ఉన్న ఫళంగా ఈ మెయిల్స్‌ద్వారా బాంబుల బెదరింపులు రావడంతో పోలీసులు పరుగులు తీశారు. నిశితంగా పలు హోటళ్ళలో తిరుపతి జిల్లా పోలీసులు తనిఖీలు చేశారు. ఈ మెయిల్స్ ఉత్తుత్తివని తేలడంతో అటు యాత్రికులు, హోటళ్ళ నిర్వాహకలతోబాటు ఇటు జిల్లా పోలీసులు ఒకింత ఊపిరిపీల్చుకున్నారు. అసలు ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా వాణిజ్యనగరాల్లాగా తిరుపతి నగరంలో హోటళ్ళలో బాంబులు బెదిరింపులు రావడంతో నగరజనంతో బాటు యాత్రికులు కూడా భయాందోళనకు గురయ్యారు. తిరుపతి నగరంలో తిరుమలకు వెళ్ళేందుకు ప్రధాన మార్గమైన లీలామహాల్ కూడలిలోఉన్న మూడుహోటళ్ళకు, నిత్యం యాత్రికుల రాకపోకలతో రద్దీగా ఉండే రామానుజకూడలిలోని మరో హోటల్‌కు ఈ బాంబు బెదిరింపు మెయిల్స్ ఇప్పుడు పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. తిరుపతి యాత్రాస్థలంగానేగాక ప్రసిద్ద ఆధ్యాత్మికనగరం, స్మార్ట్‌సిటీగా ఖ్యాతిచెందింది. ఇక్కడకు దేశ విధేశాలనుండి ప్రతిరోజూ 80 వేల మందివరకు యాత్రికులు తిరుమలకు >>2



26-10pg2exHMNWJQE.qxd:26-10pg2exHMNWJQE.qxd 01/01/01 9:19 AM Page 1






శుక్రవారం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జర్మనీ ఛాన్సలర్ షోల్జ్, సిఇఓలతో ప్రధాని మోదీ

# రెండేళ్లలో పోలవరం పూర్తి

>> పోలవరం ప్రాజెక్టు పనులనుకేంద్రం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రెండేళ్లలో పనులు పూర్తి చేసేలా ప్రణాళిక ఉండాలన్నారు. ఒక వేళ ఈ ప్రణాళిక రూపకల్పనలో ఇబ్బందులు ఎదురైతే తన వద్దకు కాంట్రాక్టర్లతోపాటు అంతా రావాలని సమస్యలను తాను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.పోలవరం పనులపై చర్చించారు. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం, ఆ తర్వాత ప్రధాన డ్యాం, మట్టి డ్యాం నిర్మాణాలపై సీఎం అడిగి తెలుసుకున్నారు. కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తవుతుందని, ఆ తర్వాత ప్రధాన డ్యాం పనులు ప్రారంభించి 2027 జులై నాటికి పూర్తి చేసేలా పోలవరం అధికారులు ప్రణాళిక రూపొందించారు. డయాఫ్రం వాల్ కట్ ఆఫ్ సీజన్‌లోనే పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. డయాఫ్రం వాల్ నిర్మాణం కొంత పూర్తయిన తర్వాత సమాంతరంగా ప్రధాన డ్యాం పనులు కూడాప్రారంభించి పూర్తి చేసేలా చూడాలని చెప్పారు. 2027 జులైవరకు ప్రణాళిక ఏర్పాటు చేసుకుంటే ఎలా అని చంద్రబాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. డిజైన్ల విషయంలో కేంద్ర జలసంఘంతో సమన్వయం చేసుకుంటున్నామని అధికారులు పేర్కొన్నారు. డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తయిన తర్వాతే ప్రధాన డ్యాం నిర్మాణానికి వారు సుముఖంగా ఉన్నారన్న అభిప్రాయాన్ని అధికారులు కొందరు వ్యక్తం చేశారు. కేంద్రం రెండేళ్లలో పోలవరం పూర్తి చేయాలనే గడువు విధించిందని డిజైన్ల ఆమోదం వేగవంతంగా అయ్యేలా చూడాలని ఉంటుందని చంద్రబాబు అన్నారు. కేంద్రం గడువును మీరకుండా ప్రాజెక్టుపనులు పూర్తి చేయాలన్నారు. షెడ్యూలును రూపొందిస్తే తాను పరిశీలించి ప్రజలకు వెల్లడిస్తానన్నారు. 2025 మార్చి వరకు సమయం కావాలనిబావర్ కంపెనీ కోరుతోంది. వరదల సమయంలో కొంత పని ఆపవలసి వస్తుందని అలా లెక్కించిన రోజుల విషయంలో అధికారులు, బావర్ కంపెనీ అంచనాకు మధ్య వ్యత్యాసం ఉందని తెలిసింది. గ్యాప్ 2 ప్రధాన డ్యాం డిజైన్లు 2025 ఫిబ్రవరి నాటికి సిద్ధమవుతాయని 2025 నవంబరు నుంచి పనులు ప్రారంభించి 2027 జులైకి పూర్తి చేసేలా ప్రణాళికలో అధికారులు పేర్కొన్నారు. ప్రధాన డ్యాం గ్యాప్ 1లో రాతి మట్టికట్ట డ్యాంప నులు 2025 మార్చిలో ప్రారంభించి 2026 మార్చినాటికి పూర్తిచేసేలా ఈ ప్రణాళిక ఉంది.డయాఫ్రం వాల్ పనులు 2025 జనవరిలో ప్రారంభించి 2026మార్చికి పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

# దీపావళి నుంచే 'ఉచిత సిలిండర్'

>> రూ.2,684.75 కోట్ల భారం పడుతుందన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను రాష్ట్రప్రభుత్వం ఎదుర్కొంటున్నాగానీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం అమల్లో భాగంగా ఈనెల 29నుంచి గ్యాస్ బుకింగ్స్ ప్రారంభించడం జరుగుతుందని, గ్యాస్ బుకింగ్ చేసుకోగానే ఒక ఎస్సెమ్ ఎస్ సంబంధిత లబ్ధిదారుని ఫోన్‌కు వెళుతుందని, గ్యాస్ బుకింగ్ చేసుకున్న 24గంటల్లో పట్టణ ప్రాంతాల్లో, 48గంటల్లో గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లను డెలివరి చేయడం జరుగుతుందన్నారు. ఆదేవిధంగా సిలిండర్ డెలివరి చేసిన 48గంటల్లోనే డిబిటి విధానం ద్వారా లబ్ధిదారు ఖాతాలోకే నేరుగా రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం అందజేసే మూడు ఉచిత సిలిండర్లలో మొదటి సిలిండర్ మార్చి 31లోపు, రెండోది జులై 31లోపు, మూడోది నవంబర్ 30లోగా ఎప్పుడైనా పొందవచ్చని తెలిపారు.ఈ పథకం అమలుకై ఏడాదిని మూడు బ్లాక్ పిరియడ్లుగా పరిగణించడం జరుగుతుందని,మొదటి బ్లాక్ పిరియడ్ ఏప్రిల్ 1 నుంచి జూలై 31వరకు,రెండో బ్లాక్ పిరియడ్ ఆగస్టు 1నుంచి నవంబర్ 30 వరకు మూడోబ్లాక్‌పిరియడ్ డిసెంబర్ 1నుంచి మార్చి 31 వరకు పరిగణించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పథకం అమల్లో లబ్ధిదారులకు ఏమన్నా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్ 1967కుఫోన్‌చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చన్నారు.పథకం అమలుకు ఇప్పటికే మూడు ఆయిల్ కంపెనీలతో మాట్లాడం జరిగిందని,పథకం అమలుకై అడ్వాన్సుగా రూ. 894.92 కోట్లను ఈనెల 29న చెక్కు రూపేణా చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం పాత్రికేయుల ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ రాష్ట్రంలో ఉన్న 1.55గ్యాస్ కనెక్షన్లలో కేవలం 9.65లక్షల గ్యాస్ కనెక్షన్లకు మాత్రమే ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం వర్తింపు అవుతుందన్నారు.కాకినాడలో 52వేల మెట్రిక్ టన్నుల్లో 27వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పిడిఎస్ రైస్‌గా గుర్తించడం జరిగిందని,ఇందుకు సంబంధించి 11మందిపై కేసులు బుక్ చేయడం జరిగిందన్నారు.మాటిచ్చిన ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లోపు చెల్లింపులు చేయడం జరుగుతుందని ఇప్పటి వరకు 147మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 24గంటల్లోపే దాదాపు రూ.34లక్షలు చెల్లించడం జరిగిందన్నారు.ఎవరూ ఊహించని విధంగా రేషన్ డిపోల ద్వారా కేజీ కందిపప్పు కేవలం రూ.67లకే అందజేయడం జరుగుతుందన్నారు. పామాయిల్‌పై ఉన్న కస్టం డ్యూటిని కేంద్రం 7నుంచి 27శాతానికి పెంచిన నేపథ్యంలో రూ.92ల ఉన్న దాని ధర దాదాపు రూ.130లకు పెరిగిందన్నారు.అయితే తమ కమిటీ చొరవతో దాని ధర రూ.110లకు తగ్గించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,300అవుట్ లెట్స్ ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరుగు తున్నదన్నారు.జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అర్హులైన వారందరికీ 2029వరకు ఉచి తంగా బియ్యాన్ని పంపిణీ చేసేవిధంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.అయితే రాష్ట్రంలో నున్న తెల్లకార్డులు కలిగిన 60శాతం కార్డులకు మాత్రమే ఈ పథకం వర్తింపు అవుతుందని,మిగిలిన 40 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ మరియు కార్యదర్శి వీరపాండ్యన్,రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.



శుక్రవారం రాయ్‌పూర్‌లో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న చత్తీస్‌గఢ్ గవర్నర్, ముఖ్యమంత్రి విష్ణుదేవ్

# శాంతి బాటే మన మాట

>> ఈసమస్యకు పరిష్కారందిశగా భారత్ చొరవ చూపించాలని ఒలాఫ్ సూచించడంతో ప్రధానిమోడీ స్పందించి యుద్ధాలవల్ల సమస్యలు పరిష్కారం అవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదని అన్నారు. 20వ శతాబ్దంలో ఏర్పాటయిన గ్లోబల్ ఫోరమ్‌లు 21వ శతాబ్దపు సవాళ్లను పరిష్కరించ డానికి సరిపోవని మోడీ అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో సహా పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావా ల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రతిపాదనలతో షోల్జ్‌కూడా ఏకీభవించారు. అంతకుముందు సదస్సును ప్రారంభించిన మోడీ ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తతలు, విభేదాలు పెరిగినాభారత్ జర్మనీ లమధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారిం దని అన్నారు.

ఈ రెండు దేశాలమధ్య భాగస్వా మ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదని రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాలపరివర్తనకు నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. జర్మనీ ప్రకటించిన ఫోకస్ ఆన్ ఇండియాను ప్రధానిమోడీ స్వాగతించారు.ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతంచేసేందుకు ఉభయపక్షాలకృషి జరుగు తున్నదన్నారు.

# సరస్వతి పవర్ భూములుపై తక్షణం నివేదికలు ఇవ్వండి

## అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశం

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లా దాచేపల్లి,మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీభూములు, వాటి విస్తీర్ణం ఎంత ఉందో తక్షణం నివేదికను ఇవ్వాలని ఏపీ అటవీ పర్యావరణ మంత్రిశాఖను చూస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల కోరారు.ఈ సంస్థకు 1515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే కథనాలు వెలుగు చూసిన క్రమంలో ఉప ముఖ్యమంక్రతి పవన్ కళాణ్ అత్యావసరంగా అధిరార యంత్రాంగంతో చర్చించారు. ఆ సంస్థ చెందిన భూముల్లో ప్రభుత్వ భూములు,జలవనరులు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయడంతో పాటు, అటవీ భూములు ఏ మేరకు న్నాయో సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు అధికారులకు పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.వాగులు,వంకలు, కొండలు ఉన్నందున ఆ సంస్థకు పర్యావరణ అనుమతులు ఏ విధంగా పొందారో తెలియజేయాలని పీసీబీని ఆదేశించారు. ఈ అంశంపై అటవీ,రెవెన్యూ, పీసీబీ ఉన్నతాధికారులతో త్వరలో ఉపముఖ్య మంత్రి సమీక్షించనున్నట్లు సమాచార, అటవీ భూములు విషయంలో ఎంతటి వారున్నా సహించేది లేన్నారు.రెంజ్ పారెస్ట్‌ల్లో అక్రమాలపై వివరాలను సేకరించి నివేదికను ఇవ్వాలని కోరారు.ప్రజలు, ప్రభుత్వ ఆస్తులు కాపాడటానికి రాజకీయాల్లో వచ్చాను.కబ్జాదారులు ఎవ్వరైనా సహించేది లేదన్నారు.

# ప్రగతికి బాటలు వేసే కొత్త రైలు మార్గం: డి.సిఎం పవన్

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో రైల్వే లైను నిర్మాణానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలియచేయడం శుభపరిణామమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.ఆ మేరకు డీసీఎం కార్యాలయం నుంచి ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. రూ.2245 కోట్ల నిర్మాణ వ్యయంతో 57 కిమీ మేర ఎర్రుపాలెం -అమరావతి-నంబూరు మధ్య రైల్వే లైన్ నిర్మించడం వల్ల రాజధాని అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. రాష్ట్ర పురో భివృద్ధికి దోహదం చేసే రైల్వే ప్రాజెక్ట్ మంజూరు చేసిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేక్ కృతజ్ఞతలు తెలిపారు.రాజధానికి వచ్చే ప్రజలకు అధికారులు, ఉద్యోగులకే కాదు అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమ లింగేశ్వర స్వామి ఆలయం, ధ్యానబుద్ధప్రాజెక్టు సందర్శనకు వచ్చేవారికి ఈ రైల్వే లైన్ అనువుగా ఉంటుంది. వాణిజ్యపరంగా , వ్యాపారపరంగా కూడా ఈ రైలు మార్గం కచ్చితంగా రాష్ట్రాభి వృద్ధికి క్రియాశీలకంగా మారబోతోంది. మచిలీ పట్నం, కృష్ణపట్నం, కాకినడా పోర్టులకు కొత్త రైలు మార్గం అనుసం ధామయ్యేలా ఉంటుంది కాబట్టి ఈ రైలు మార్గం వెంబడి పారిశ్రామిక పురోగతి జరుగుతుంది. ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. పర్యా వరణహితంగా 6 కోట్ల కేజీల కర్బన ఉద్గారాలు తగ్గించే విధంగా నిర్మతమవుతోంది. ఇన్ని కోట్ల కేజీల కర్బన ఉద్గారాల తగ్గించడం అంటే 25 లక్షల చెట్టు పెంచినట్లే. ఈ రైల్వే ప్రాజెక్ట్ ద్వారా 19లక్షల పని దినాలు కల్పించే అవకాశం లభిం చడం గొప్ప విషయం. కొండవల్లి రిజర్వ్ ఫారెస్ట్ కి ఎలాంటి విఘాతం లేకుండా అధునా తన పరిజ్ఞానంతో రైల్వే లైన్‌నిర్మాణం కాబోతుంది. అమరావతి రైల్వే లైన్ కచ్చితంగా మోడల్ రైలు మార్గంగా నిలుస్తుంది. బహు ముఖ ప్రయో జనం కలిగిన నూతన రైలు మార్గాన్ని సాధించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి అభినందనలు తెలియ జేస్తున్నాను.

# పల్నాడు జిల్లాలో అతిసారపై జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడిన సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా దాచేపల్లి లో అతిసారతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారనే సమాచారం పై కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి. ప్రస్తుతం దాచేపల్లిలో పరిస్థితి ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యలను వివరిం చిన కలెక్టర్. ఆ ప్రాంతంలో సాధారణ స్థితి వచ్చేంత వరకు నిత్యం పర్యవేక్షించాలని సూచించిన సీఎం బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేసారు.

# ఇసుక సీనరేజ్ రద్దు ఉత్తర్వులు జారీ

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉచిత ఇసుక పాలసీ-2024లో సీనరేజ్ చార్జీని రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా జీవోను విడుదల చేసారు. ఉచిత ఇసుకల పాలసీపై ఈ నెల 21న జరిగిన సమీక్షా సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిండి..జీవోలో ఇకపై ఎటువంటి రుసుం చెల్లించకుండానే నిర్మాణ అవసరాలకు ఇసుకనుతీసుకుని వెళ్ళేలా ఆదేశాల్లో పేర్కొంది, నిర్మాణరంగం వల్ల ఉపాధి ఆదాయం పెరుగుతు న్నందున ఉచిత ఇసుక పూర్తి స్థాయిలో అమ లుకు చర్యలు చేపట్టినట్లు జీవోలో పేర్కొంది. దీనిలో భాగంగా సీనరేజ్ ఫీజు, మెరిట్ ఆన్ శాండ్,డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. స్థానికంగా ఇసుక లభ్యత రవాణా పెరుగు తుందని ప్రభుత్వం తెలిపింది. ఇసుక బ్లాక్ మార్కెటింగ్‌ను విచారించేలా విజిలెన్స్ సైతం పటిష్టం చేయాలని నిర్ణయించింది. ఇసుక లభ్యతను పెంచే విధంగా పాలసీలో మార్పులు, చేర్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఉచిత ఇసుకపై ఉన్న పన్నులు స్వయం గా ఇసుక తవ్వకం తరలింపు,ఇసుక లభ్యంగాని జిల్లాల్లో స్టాక్ యార్డులు ఏర్పాటు చేయాలని సూచించింది. విజిలెన్స్ మానిటరిం గ్‌పై విధి, విధానాలను మార్పు చేసింది. ఇసుక అక్రమం గా తరలిపోకుండా జీపీఎస్ చెక్‌పోస్టుల వద్ద తనిఖీలకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అధికా రులను ఆదేశించింది.

# రూ.284కోట్లతో ప్రాజెక్టుల అత్యవసర పనులు

>> ఈ ఏడాదికి అవసరమైన రూ.983 కోట్లు ఇచ్చేందుకు సీఎం సుముఖత వ్యక్తంచేసినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. పంట కాలువలు, డ్రైనేజీలు ,రిజర్వా యర్ల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ మేనేజ్‌మెంట్ పద్ధతిలో తీసుకోవాలని సీఎం సూచించారన్నారు. గత ప్రభుత్వ అసమర్ధ పాలన నిర్వహణ లోపాల కారణంగా ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 467 లిఫ్ట్ స్కీంలు మూలన పడ్డాయనీ దీంతో 2.90 లక్షల ఎకరాల సాగు తగ్గిందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల ప్రత్యేకచీఫ్ సెక్రటరీ జి. సాయిప్రసాద్ ఈఎన్‌సీ ఎం. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

>> తెలిపింది.సార్వత్రిక ఎన్నికల సమయంలో నంద్యాల వైకాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి అల్లు అర్జున్ వచ్చారు,ఈ క్రమంలో వైకాంగ్రెస్ పార్టీ క్యాడర్ పట్టణ శివారుల నుంచి భారీ వాహనాలు,మోటారు సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించాయి.ఆయన పర్యటనకు అధికారిక అనుమతులు లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేసారు.ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.దీంతో అల్లు అర్జున్,శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి లపై ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారంటూ నంద్యాల టూటౌన్ పోలీసులు కేసునమోదు చేసారు.

# హోటళ్లకు బాంబు బెదరింపులు

>> పలు రకాల వ్యాపారాల కోసం విమానాల్లో, రోడ్డుమార్గాల్లో, రైళ్ళలో చేరుకుంటుంటారు. ఇలా వచ్చిన యాత్రికులు తమతమ టూర్ షెడ్యూల్‌లో బిజీగా ఉంటారు. తిరుపతినగరంలో పర్యాటకశాఖ అతిథిగృహాలు, హోటళ్ళతోబాటు టిటిడి వసతిసముదాయాలు, విశ్రాంతి గృహాలు, స్టార్‌హోటళ్ళు, ప్రైవేటు హోటళ్ళు దాదాపు పదివేలకుపైగా ఉంటాయి. అధికశాతంమంది యాత్రికులు ప్రైవేటు హోటళ్ళు, స్టార్ హోటళ్లలో గదులు తీసుకుని ఒకటిరెండురోజులుతో బాటు ఏకంగా వారం రోజులు కూడా తమ వ్యాపారలావాదేవీలపై బసచేస్తుంటారు. ఇలా వచ్చిన ప్రతి యాత్రికుడి నుండి వారివారి ఆధార్‌కార్డు, ఫోన్‌నంబర్ హోటళ్ల నిర్వాహకులు తీసుకుని గదులును అద్దెకు ఇస్తారు. ముఖ్యంగా దేశంలోని పలు రాష్ట్రాల నుండి తిరుమల యాత్రలో భాగంగా తిరుపతిలో బసచేస్తుంటారు. గత మూడునాలుగు దశాబ్దాలులో ఎప్పుడూ లేనంతగా తిరుపతిలోని ఏకంగా నాలుగైదు హోటళ్ళకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ రావడం ఇప్పుడు దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసింది. తమిళనాడులో ఓ కేసులో ఉగ్రవాది జాఫర్ సాధిక్‌కు జైలుశిక్షపడింది. ఈ నేపధ్యంలో సిఎం కుటుంబంతోబాటు రాష్ట్రంలోని పాఠశాలలకు బాంబు బెదిరింపులు, సమీపంలోని తిరుపతిలో హోటళ్ళను కూడా బాంబులతో పేల్చేస్తామంటూ మెయిల్స్‌ద్వారా హెచ్చరికలు వచ్చాయి. హోటళ్ల యజమానులు సమాచారం ఇవ్వడంతో రాత్రికిరాత్రే తిరుపతిజిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుపతి అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, తిరుపతి డిఎస్పీ జొన్నలగడ్డ వెంకటనారాయణ, సిఐలు రామ్‌కిశోర్, శ్రీనివాసులు తమతమ సిబ్బందితోబాటు బాంబుడిస్పోజల్ టీమ్‌లతో ఐదు హోటళ్ళను నిశితంగా తనిఖీ చేశారు. ఎక్కడా కూడా బాంబులు లేవని తేల్చారు. తిరుపతిలో భద్రత విభాగం మరింత అప్రమత్తమైంది. మరోవైపు తిరుపతి రేణిగుంట విమానాశ్రయం లోని స్టార్‌ఎయిర్‌లైన్స్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. భద్రత విభాగం అప్రమత్తమైంది. ఈ బెదిరింపులపై తిరుపతి అలిపిరి, ఈస్టు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఈ మెయిల్స్‌వచ్చిన ప్రాంతాన్ని కనుగొనే పనిలో తిరుపతి పోలీసులు నిమగ్నమయ్యారు. తిరుపతి ఆధ్యాత్మికనగరం సురక్షితంగా ఉన్నా, నిరంతరం పోలీసులు అప్రమత్తంగానే ఉంటున్నా మరింతగా వారి పనితీరుకు పదునుపెట్టారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 803242
2nd Prize Rs.7000/- 99930
3rd Prize Rs.3500/-
00589 00736 08501 38622 44476
45313 66000 79908 89625 97594
4th Prize Rs.200/-
0203 0562 1405 1553 5720
5906 6282 6593 7488 9566
5th Prize Rs.100/-
0200 0274 0804 1318 1403
1611 1715 3177 3315 4617
6th Prize Rs.50/-
0015 1030 2413 4645 6264 7663
0017 1038 2476 4904 6283 7675
0019 1224 2653 5005 6286 7934
0121 1271 2663 5087 6290 8086
0169 1313 3016 5114 6528 8172
0174 1599 3349 5162 6657 8187
0192 1697 3500 5186 6734 8922
0246 1704 3621 5393 6771 8963
0389 1861 3762 5585 6974 9056
0496 1935 3782 5622 6981 9153
0579 1956 3898 5757 7248 9194
0620 2034 3959 5943 7258 9467
0874 2242 4215 6045 7274 9629
0907 2271 4216 6061 7325 9893
0926 2335 4229 6081 7406 9976
0999 2359 4452 6103 7556
1028 2402 4638 6123 7575

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 065664
2nd Prize Rs.7000/- 65711
3rd Prize Rs.3500/-
07446 35032 43019 49057 52817
59477 69424 73728 96234 97562
4th Prize Rs.200/-
1266 2807 2841 2960 3293
3776 4784 5794 7836 8800
5th Prize Rs.100/-
0139 0273 1120 1858 2742
5296 5387 6238 6857 8417
6th Prize Rs.50/-
0154 1697 3160 5221 6212 7841
0187 1810 3421 5230 6248 7950
0195 1871 3589 5336 6284 8021
0482 1894 3612 5378 6423 8149
0671 1982 3613 5407 6425 8229
0784 2018 3766 5437 6547 8282
0813 2153 3849 5470 6566 8309
0882 2172 3881 5577 6646 8473
0906 2255 3989 5725 6657 8506
1099 2493 4355 5742 6763 9117
1443 2834 4370 5752 6955 9146
1547 2903 4442 5789 7052 9331
1554 2968 4553 5815 7140 9363
1589 3015 4793 5858 7263 9488
1598 3067 4834 5872 7337 9634
1604 3099 5059 5975 7345
1669 3132 5117 6092 7807

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 462192
2nd Prize Rs.7000/- 37744
3rd Prize Rs.3500/-
04451 21460 34377 36403 38240
59687 64633 78139 85086 95207
4th Prize Rs.200/-
0495 1213 2009 2297 5423
6085 6352 7317 9430 9773
5th Prize Rs.100/-
0448 1295 2038 2049 3047
3453 4250 5972 8165 8465
6th Prize Rs.50/-
0089 1514 3188 4663 6982 8592
0286 1606 3300 5231 7000 8825
0328 1786 3389 5389 7174 8831
0364 1987 3412 5445 7238 9022
0461 2025 3445 5496 7303 9161
0559 2065 3446 5615 7617 9206
0720 2136 3552 5871 7640 9270
0883 2211 3616 6041 7644 9435
0892 2309 3718 6087 7891 9476
0903 2471 3852 6100 8085 9500
0952 2477 3930 6112 8189 9528
1035 2587 3958 6383 8242 9717
1097 2802 3970 6589 8269 9877
1107 2814 3975 6635 8273 9879
1207 2896 4104 6640 8441 9949
1271 3085 4338 6862 8457
1322 3092 4401 6869 8535

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 637503
2nd Prize Rs.7000/- 69128
3rd Prize Rs.3500/-
02851 35594 43505 44858 68223
68261 68902 74900 87081 93263
4th Prize Rs.200/-
0467 0879 1171 1340 2874
4409 4756 8088 9517 9997
5th Prize Rs.100/-
0586 2164 2277 2926 4661
5149 5184 6820 8233 9809
6th Prize Rs.50/-
0091 1309 2563 4672 6133 8339
0172 1324 2720 4715 6428 8408
0174 1406 2846 4803 6589 8500
0236 1420 3074 4994 6689 8559
0253 1489 3128 5013 6693 8700
0402 1544 3236 5304 6786 8799
0500 1620 3532 5357 6833 8872
0565 1692 3595 5385 7062 8890
0595 1719 3647 5395 7134 8994
0621 1726 3712 5457 7208 9054
0626 2031 3764 5602 7256 9333
0782 2074 3793 5680 7348 9375
0836 2191 4078 5860 7617 9421
1042 2230 4210 5930 7750 9660
1061 2250 4585 5958 8201 9983
1127 2269 4654 5969 8245
1175 2384 4665 6036 8266

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 782412
2nd Prize Rs.7000/- 75898
3rd Prize Rs.3500/-
26517 28827 30370 33162 36923
55929 66387 88119 93359 96803
4th Prize Rs.200/-
0377 2857 5049 5289 6064
6188 7192 8132 8813 9273
5th Prize Rs.100/-
0576 1756 2551 2669 3257
3700 6628 6783 6996 8779
6th Prize Rs.50/-
0025 2037 4450 5708 7163 8789
0389 2223 4526 5803 7357 8887
0501 2286 4701 5822 7396 9176
0757 2290 4747 5972 7486 9211
0933 2312 4763 6039 7679 9289
1020 2347 4818 6158 7718 9328
1077 2996 4822 6220 7863 9456
1119 3154 4862 6308 7872 9488
1181 3248 4985 6454 7881 9589
1199 3269 5175 6630 8271 9601
1492 3388 5288 6804 8371 9799
1533 3463 5330 6823 8504 9823
1716 3509 5401 6838 8524 9863
1891 3684 5446 6909 8650 9880
2003 4121 5449 6958 8711 9978
2007 4164 5531 7013 8723
2036 4360 5635 7117 8771

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 427324
2nd Prize Rs.7000/- 11182
3rd Prize Rs.3500/-
03781 17939 31966 38371 46729
48685 53617 56982 62112 96758
4th Prize Rs.200/-
2268 3768 5148 6624 7183
7706 7839 8189 9123 9280
5th Prize Rs.100/-
0434 1136 4274 4647 5048
6866 7278 7712 9309 9996
6th Prize Rs.50/-
0030 1256 2368 4664 6627 7692
0039 1291 2647 4832 6630 7809
0118 1363 2666 5009 6646 8259
0157 1472 2769 5304 6736 8438
0332 1519 2920 5331 6782 8461
0461 1673 3053 5369 6804 8580
0474 1694 3056 5379 6838 8601
0528 1711 3440 5416 6980 8620
0690 1835 3498 5442 7190 8627
0700 1860 3550 5495 7193 8659
0750 1883 3705 5607 7246 8811
0777 2027 3773 5866 7309 9033
0966 2044 3784 6067 7336 9162
1082 2159 3992 6275 7438 9244
1164 2242 4275 6342 7530 9978
1187 2244 4322 6363 7533
1209 2267 4580 6430 7545

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 292718
2nd Prize Rs.7000/- 40789
3rd Prize Rs.3500/-
39892 51124 65296 66109 69492
87406 89720 91175 98039 98558
4th Prize Rs.200/-
0483 0957 1720 3170 4454
4547 4833 5671 6690 8947
5th Prize Rs.100/-
0215 2149 3017 3262 4088
4354 6490 6750 8082 8694
6th Prize Rs.50/-
0243 1600 3160 5401 6942 8306
0266 1624 3237 5558 7066 8425
0327 1790 3286 5667 7119 8479
0506 1803 3922 5762 7175 8499
0545 1933 3968 5851 7231 8647
0663 1941 3981 5903 7235 8773
0795 2069 4068 6087 7487 8811
0823 2320 4260 6148 7548 8846
0839 2379 4438 6196 7844 8887
0861 2397 4487 6257 7858 9254
0871 2481 4518 6409 7877 9287
1031 2792 4759 6596 7904 9504
1048 2809 4798 6598 7907 9662
1225 2821 5074 6691 8147 9699
1228 3045 5205 6782 8190 9900
1332 3059 5341 6808 8215
1447 3069 5377 6860 8220

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 379867
2nd Prize Rs.7000/- 07541
3rd Prize Rs.3500/-
00456 18390 18595 25487 38267
55593 58166 58620 59647 67122
4th Prize Rs.200/-
3595 4417 5861 6085 6457
6512 7002 7038 8915 9096
5th Prize Rs.100/-
1783 2861 3166 4478 5172
5408 5688 5893 6053 8737
6th Prize Rs.50/-
0123 1851 3122 4200 6340 8215
0132 1852 3154 4220 6357 8245
0381 1860 3165 4357 6385 8329
0400 1963 3219 4468 6422 8402
0448 2015 3230 4541 6510 8439
0730 2035 3271 4972 6589 8495
0768 2051 3329 4992 6606 8632
1081 2248 3343 5068 6632 8715
1091 2286 3369 5299 6842 8932
1170 2301 3381 5330 7112 9184
1175 2388 3418 5546 7252 9304
1352 2408 3627 5634 7324 9388
1389 2418 3727 5638 7691 9687
1491 2525 3895 5891 7725 9763
1570 2703 3954 5987 7730 9802
1676 2784 4106 6154 7872
1826 3040 4163 6156 8181

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 863964
2nd Prize Rs.7000/- 65706
3rd Prize Rs.3500/-
04850 07001 11182 26797 30491
32170 71735 88643 92600 96168
4th Prize Rs.200/-
1095 1677 3989 4194 6261
6301 6322 7389 8392 8668
5th Prize Rs.100/-
0250 1172 1619 2102 2427
4720 6506 8102 8215 8571
6th Prize Rs.50/-
0150 1574 3218 4683 7186 8641
0228 1658 3275 4735 7192 8710
0284 1959 3326 4756 7262 8741
0336 2118 3412 5009 7382 8913
0379 2154 3522 5086 7607 8931
0462 2329 3702 5313 8023 8933
0489 2350 3719 5354 8028 9013
0534 2357 3789 5362 8096 9024
0684 2390 3846 5458 8145 9037
0859 2463 3916 5780 8165 9133
0915 2524 4138 6222 8251 9363
1072 2610 4231 6330 8256 9393
1105 2679 4297 6625 8272 9537
1184 2748 4350 6674 8418 9620
1194 2929 4485 6927 8498 9716
1195 3079 4626 6993 8532
1265 3193 4662 7128 8542

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 536647
2nd Prize Rs.7000/- 36245
3rd Prize Rs.3500/-
00348 06473 10579 19356 43583
62522 64191 74826 75803 94023
4th Prize Rs.200/-
0122 0384 1930 3722 6447
7563 8468 8654 9889 9940
5th Prize Rs.100/-
0455 1775 1855 2535 2589
4073 4800 5487 6795 9550
6th Prize Rs.50/-
0141 1945 3557 5331 6777 8610
0239 1964 3699 5383 6905 8623
0368 1981 3766 5509 7002 8980
0624 2092 4112 5701 7044 9017
0652 2146 4122 5760 7162 9103
0655 2203 4144 5854 7330 9270
0711 2331 4189 6059 7384 9271
0779 2412 4213 6077 7530 9382
0857 2693 4238 6179 7562 9436
0858 2736 4418 6218 7709 9494
1040 2738 4470 6244 8070 9625
1208 3023 4581 6257 8135 9705
1582 3181 4685 6285 8191 9749
1687 3272 4793 6311 8204 9803
1698 3371 5152 6321 8227 9923
1752 3466 5261 6610 8383
1889 3511 5323 6752 8460

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 831292
2nd Prize Rs.7000/- 42964
3rd Prize Rs.3500/-
18242 29273 29822 31537 53716
64778 75693 86612 97182 97740
4th Prize Rs.200/-
2794 3920 5329 6118 6150
6755 7845 7862 7985 8900
5th Prize Rs.100/-
0053 0237 1186 1629 2141
4795 8313 9596 9617 9717
6th Prize Rs.50/-
0222 1960 3299 5517 6653 8110
0273 1966 3794 5541 6672 8273
0360 2028 3856 5657 6759 8301
0386 2062 3880 5835 6767 8372
0541 2206 4048 6040 6814 8769
0654 2268 4081 6065 7023 8830
0886 2273 4251 6215 7174 9016
1071 2434 4466 6273 7186 9184
1152 2551 4509 6287 7249 9332
1357 2815 4629 6298 7254 9511
1402 2889 4694 6365 7322 9546
1502 3011 4951 6371 7450 9606
1694 3067 4993 6377 7595 9669
1720 3077 5013 6419 7674 9871
1725 3088 5210 6527 7864 9879
1754 3113 5361 6557 7887
1808 3159 5488 6606 7995

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 241988
2nd Prize Rs.7000/- 96895
3rd Prize Rs.3500/-
17275 17977 28399 28910 39524
52678 63587 74330 85542 96135
4th Prize Rs.200/-
0592 0615 1636 2249 2905
3685 5648 6677 9268 9542
5th Prize Rs.100/-
1112 1552 3178 3298 3461
4442 7571 7905 8967 9880
6th Prize Rs.50/-
0007 1945 3469 5278 6610 8851
0237 2023 3676 5324 6612 8901
0416 2054 3883 5404 6702 8970
0446 2163 4252 5449 6751 9039
0570 2296 4260 5602 6887 9150
0582 2328 4349 5634 6891 9301
0710 2359 4382 5675 6939 9339
0738 2381 4460 5686 6979 9355
0768 2430 4487 5839 7389 9423
0775 2515 4507 6035 7545 9647
0951 2648 4522 6065 7589 9741
1142 2719 4542 6109 7754 9793
1187 2732 4584 6143 7777 9947
1526 3040 4662 6151 8172 9970
1564 3091 4937 6274 8352 9998
1751 3294 5022 6520 8577
1783 3363 5209 6562 8774

## వారం - వర్జ్యం

తేది : 26-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
దశమి తె.5.24
ఆశ్లేష ఉ.9.45
వర్జ్యం : రా.11.04-12.51
దు.ఉ.6.11-7.45
శుభసమయం:ఉ.7.50-8.30
(2) సా.6.00-6.40
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**వృషభం :**ఉద్యోగాలలో నూతన అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మిథునం:** ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు పొందుతారు.

**కర్కాటకం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండటం మంచిది.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా ఉంటుంది. ఇంటా బయటా ప్రోత్సాహ కరంగా ఉంటుంది.

**కన్య :** జీవిత భాగస్వామి నుండి ఆస్తి, వస్తులాభాలు పొందుతారు. అతిథుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**తుల :**ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కష్టానికి తగిన ఫలితం దక్కుతుంది.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు. ప్రయాణాలు.

**మకరం:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. షేర్లు, భూములు క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కుంభం:** రాజకీయ, పారిశ్రామిక, కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మీనం :** అనుకోని అవకాశాలు పొందుతారు. సంతానం నాకు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## వైఎస్సార్సీ అభిమానులకు షర్మిల మూడు పేజీల బహిరంగ లేఖ

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి మాజీ సీఎం జగన్‌పై ఆయన సోదరి ఏపీపీసీసీ అధ్యక్షురాలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు వైఎస్సార్ అభిమానులకు 3 పేజీల బహిరంగ లేఖరాశారు. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు. అమ్మ వైఎస్ విజయమ్మ, నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఒక పుస్తకం రాశారు. అందులోనాన్న గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. రాజశేఖర్‌రెడ్డి కి లోకం అంతా ఒకెత్తయితే తన బిడ్డ షర్మిల ఒకెత్తే అని రాశారు. నాన్నకునేనంటే ప్రాణం, నాన్న నన్ను ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో తక్కువ చేసో చూడలేదు. నాన్న బతికి ఉన్నన్ని రోజులూ ఒకే మాట అనేవారు. నా నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానం. వైఎస్సార్ బతికి ఉండగా స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా ఉండాలి. రాజశేఖర్ రెడ్డి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలే. అవి జగన్ మోహన్‌రెడ్డిసొంతం కాదు. ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ గార్డియన్ మాత్రమే . అన్ని వ్యాపారాలు నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచి పెట్టాల్సిన బాధ్యత ఆయనదే. ఇది రాజశేఖర్ రెడ్డి మ్యాండేట్. వైఎస్సార్ ఈ ఉద్దేశం ఆయన బిడ్డలమైన మాకు, ఆయన భార్యకు, కేవీపీ రామచంద్రరావు, వైవీ సుబ్బారెడ్డి విజయ సాయిరెడ్డి సహా సన్నిహితులందరికీ స్పష్టంగా తెలుసు. నాన్న బతికి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాల్లో సరస్వతి భారతి సిమెంట్స్ , సాక్షి మీడియా క్లాసిక్ రియాలిటీ యలహంక ప్రాపర్టీ ఇలాంటివి ఏమైనా నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కు సమాన వాటా ఉండాలన్నది వైఎస్ఆర్ మ్యాండేట్ అన్నారు.

## సిఐడి కోర్టుకు చేరనున్న కాదంబరి కేసు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** బాలీవుడ్ నాటి కాదంబరీ జెత్వానీ కేసు సీఐడీ కోర్టుకు బదిలీ కానుంది. ఈ కేసు విచారణ బాద్యతను సీఐడీకి ప్రభుత్వం అప్పగించింది. ఇటీవల విజయవాడ పోలీసుల నుంచి కేసు రికార్డులను సీఐడీ అదికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఐడీ అధికారులు ప్రస్తుతం ఈ కేసు విచారణ సాగుతున్న విజయవాడలోని నాలుగో ఏసీజేఎం కోర్టులో మెమో దాకలు చేశారు. కాదంబరీ జెత్వాని కేసు తమకు బదిలీ అయిందని అందులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని నాలుగో ఏసీజేఎం కోర్టు న్యాయాధికారి రామ్మోహన్ జిల్లా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతోకేసు దస్త్రాలను నాలుగో ఏసీజేఎం కోర్టు నుంచి సీఐడీ కేసులు విచారించే మూడో ఏసీజేఎం న్యాయస్థానాకి ఈ రోజు అవకాశం ఉంది.

## ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్

**అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో** జిల్లాఓ పత్తి సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. గత వారం రోజుల క్రితం క్వింటా పత్తి ఎనిమిదిన్నర వేలు ఉండగా ప్రస్తుతం ఆరు, ఆరున్నర వేలకు పడిపోయింది. ప్రభుత్వం రూ.7,250 మద్దతు ధర ప్రకటించినా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారుల మోసాలు పెరుగుతున్నాయి. పత్తి పంట గిట్టుబాటు కాకపోవడంతో ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. విత్తనాలు, పురుగు మందుల కల్తీ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి బదులు కంపెనీలకు ప్రబుత్వాలు అండగా నిలుస్తున్నాయన్నారు. పెరిగిన పెట్టుబడి ఖర్చులు పత్తి రైతులను అప్పుల్లో ముంచాయి. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు రాకపోవడంతో పంట దిగుబడి సగానికి పైగా తగ్గింది. అమలు చేయని ప్రభుత్వ మద్దతు ధర ప్రకటన రైతులను దగా చేయడానికేనన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సిఐఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు.

# కార్తీక మాసం దేదీప్యమానం

### దీపాలు వెలిగించుటకు ప్రత్యేక షెడ్డు



కార్తీక మాసం నదీ హారతుల దృశ్యం(ఫైల్ ఫోటో)

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో ప్రత్యేక కార్యక్రమాలతో పాటు ఆ నెలలో స్వామి అమ్మవార్ల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లతో పాటు మహిళల మనోభావాలకు అనుగుణంగా దీపాలు వెలిగించుకొనుటకు మొదటి గోపురం బిక్షాల గాలిగోపురం సమీపంలో ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నారు. కార్తీకమాసం అమావాస్య రోజు జీవనది స్వర్ణ ముఖి నదిలో 'స్వర్ణమ్మ హారతులు' నిర్వహించుటకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. కార్తీక మాసం అంటే శివాలయంలో దీపం వెలిగిస్తే శ్రేష్టం అనే నమ్మకం ముఖ్యంగా మహిళా భక్తుల్లో ఉంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం దక్షిణ కాశి శ్రీకాళహస్తీశ్వరాలయం. మిగిలిన నాలుగు లింగాలు తమిళనాడులో ఉండగా ఒకే ఒక లింగం ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాళహస్తిలో ఉంది.కాబట్టి ఇక్కడకు కార్తీక మాసం భక్తులు తండోపతండాలుగా హాజరై తమమొక్కులు తీర్చుకొని శివయ్యను దర్శించుకుంటారు. **ఆకాశదీపంతో ప్రారంభం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి వేద పండితులు, పౌరోహితులు,అర్చకులు కలసి ధార్మిక కార్యక్రమాలను రూపకల్పన చేసారు.ఈ కార్యక్రమాలకు ఆలయ ఇఓ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.నవంబర్ 1 కార్తీకమాసం ప్రారంభం రోజు కేదార గౌరీ వ్రతంతో పాటు సాయంత్రం ఆకాశ దీపం ఆవిష్కరణతో కార్యక్రమాలు శ్రీకారం చుడతారు. నవంబర్ 1 నుంచి30 వరకు కార్యక్రమాలను రూపకల్పన చేసారు.నవంబర్ 4న మొదటి సోమ వారం అంబారి ఉత్సవం నిర్వహిస్తారు.5న నాగుల చవితి,రుద్రపాదాల వద్ద ప్రత్యేక పూజలు ఏర్పాటు.7న స్కందషష్టి,రాత్రి చెంగల్వ రాయస్వామిని నెమలి వాహన సేవ 8న కార్తీక శుక్రవారం ఉదయం అంబారి ఉత్సవం,11న సోమవారం రాత్రి అంబారి ఉత్సవం 15న రాత్రి స్వామి అమ్మవార్ల ఊంజల్‌సేవ 18న రాత్రి అంబారి ఉత్సవాన్ని నిర్వహించుటకు తీర్మానించారు. 20నుంచి 29 వరకు స్వామి అమ్మవార్లకు లక్ష బిల్వార్చన,లక్ష కుంకుమార్చన 25న రాత్రి అం బారి ఉత్సవం, 30న అష్టోత్తర కలశాభిషేకం ఉచ్చికాలంలో స్వర్ణముఖినదిలో బిల్వం కుంకుమలు నిజమజ్జనం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 12న బాలదీపం(భరణిదీపం) 13న చొక్కాణి ఉత్సవం నిర్వహించుటకు తీర్మానించారు.

**దీపాల వెలిగింపుకు ప్రత్యేక ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా శివాలయంలో దీపాలు వెలిగించటం శ్రేష్టమనే నమ్మకం ఉంది.అయితే కొన్ని సంవత్సరాల క్రితం దీపాలను ఆలయం లోపల వెలిగించే వారు. కొంత కాలం కోటమండపం వద్ద పరిమితం చేసారు.

తరువాత నాలుగు గోపురాల మధ్య వెలిగించుటకు గాను బిక్షాల గాలిగోపురం, రంగుల గోపురం మధ్య ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసి ఇక్కడ అవకాశం కల్పించారు.ఈ మేరకు ఒక వేళ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేయాలని ఇఓ ఆజాద్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.ఈ మేరకు ఇంజనీరింగ్ శాఖ ఏర్పాట్లు చేస్తున్నారు.

# పంచాయతీల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు: డివిజన్‌ల వారీగా శిక్షణలు

### శ్రీకాళహస్తి ఇటిసి కేంద్రంలో శిక్షణలు: ప్రిన్సిపల్ నాగపద్మజ



ఇటిసి శిక్షణ కేంద్రంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నాగపద్మజ తదితరులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త** రాష్ట్రంలోని పంచాయతీల్లో సమగ్రాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించుకొని వచ్చిన నిధులతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి ఎలా చేపట్టాలనే అంశానికి సంబంధించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఆయా డివిజన్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలను శ్రీకాళహస్తి ఇటిసి కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలు ప్రారంభమయ్యాయి.నాలుగు జిల్లాలకు రెండేసి రోజుల చొప్పున శిక్షణ ఇవ్వటానికి ప్రభుత్వం ఆదేశించింది.ఈ మేరకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈటిసి కేంద్రం ప్రిన్సిపల్ నాగపద్మజ సారధ్యంలో శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఈటిసి కేంద్రంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఉన్నత స్థాయి అధికారులకు అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుటకు సంబంధించి ఇక్కడ శిక్షణ ఇవ్వబడుతుందని ప్రిన్సిపల్ నాగపద్మజ వివరించారు.మొదట డివిజన్ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వబడుతుందని తరువాత క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇచ్చి సమగ్ర ప్రణాళికలు రూపకల్పనే చేస్తామన్నారు. వచ్చిన ఆర్థిక వనరులు ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను ఏ ప్రాతిపదికన కేటాయించాలనే అంశంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.గ్రామస్థాయిలో చేపట్టాల్సిన పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టుటకు సంబంధించి తీసుకో వాల్సిన నిర్ణయాలను ఈ శిక్షణ లో చెప్ప బడుతుందన్నారు. ఇటీవల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 'గ్రామాల అభివృద్ధికి 'ప్రత్యేక పథకాలు, నిధులు అందిస్తున్నారని వాటిని వినియోగించి గ్రామాల రూపు రేఖలను మార్చాలని, గ్రామాల అభివృద్ధియే దేశాభివృద్ధి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయని ఈ నేపథ్యంలో ఈ శిక్షణలు అని ఆమె వివరించారు. ప్రస్తుతం తొలివిడతలో సత్య సాయి, కర్నూలు, అనంతపురం జిల్లాల ఉన్నతాధికారులకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.రెండో దశలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరుజిల్లా ఉన్నత స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయిలో జడ్పి సిఇఓ, డిపిఓ,డిఆర్డిఏ,పిడి, డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, జిల్లా స్థాయిలో నలుగురు ఎంపిడిఓలు, నలుగురుడిపిఎల్‌ఓలు నలుగురు గ్రామ కార్యదర్శులకు పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. రీజినల్ స్థాయి అధికారులు మలి దశలో జిల్లా, మండల, పంచాయతీస్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. కార్యక్రమంలో ఈటిసిప్రిన్సిపల్ నాగపద్మజ, వైస్ ప్రిన్సిపల్ విద్యారమ, ఎపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ రమేష్, కడప సిఈవో ఓబులమ్మ, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్‌లు సత్యసాయి, నంద్యాలజిల్లాలకు చెందిన సిబ్బందితో పాటు ఈటిసి సిబ్బంది సాయి తదితరులు హాజరయ్యారు.

## క్రీడల మంత్రి రాంప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఆర్టీసి నూతన ఇడిఇ




**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి బదిలీలలో భాగంగా బాద్యతలు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరింగ్ చెంగల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్స్ అప్పల రాజు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని విజయవాడలోని విడిది కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించారు.రాష్ట్రంలో మంచి బలీయమైన కార్మిక వ్యవస్థ ఆర్టీసీ ఉందని,సంస్థను ఆర్థికంగా పరిపుష్టం చేయాలని ఆదేశించారు. ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా నూతన సర్వీసులు ఏర్పాటు చేయాలన్నారు.బస్సుల సర్వీసు కండీషన్‌పై దృష్టి ఉంచాలన్నారు.వీటితో పాటు మనం ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రయాణీకుల అవసరతను గుర్తించి బస్సు సర్వీసులు పెంచడమే కాకుండా, కొత్త రూట్లుల్లో నడపాలన్నారు.గత ప్రభుత్వ విధానాలు కొన్ని ఆర్టీసీ దెబ్బదీసాయన్నారు. ఆర్టీసీని లాభాల బాటలో ముందుకు నడపాలన్నారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వే విద్యుత్ ప్రధానాధికారిగా బిఎం మీనా

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 25,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే జోనల్ విద్యుత్ ప్రధాన ఉన్నతాధికారిగా బ్రిజ్‌మోహన్ మీనాను నియమిస్తూ రైల్వే బోర్డ్ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం పిసిఇఇగా పనిచేస్తున్న పిడి మిశ్రా ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయనున్నారు. దీంతో రైళ్ల నిర్వహణలో ,విద్యుత్ రైలు మార్గాల నిర్మాణంలో, విద్యుదీకరణలో కీలకమైన ప్రధాన పాత్ర పోషించే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ సర్వీసెస్ ఇంజనీర్(సిఇఎస్ఇ)గా పనిచేస్తున్న 1989వ బ్యాచ్ ఐఆర్ఎస్ఇఇ అధికారి బ్రిజ్ మోహన్ మీనాను దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా నియమించారు.

# భవిష్యత్తు కాంగ్రెస్‌పార్టీదే

### - నవంబర్ 7న ఛలో విజయవాడ
### - పిసిసి ప్రధానకార్యదర్శి సుధాకర్‌రెడ్డి



**తిరుపతి,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకానుందని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని పిసిసి ప్రధాన కార్యదర్శి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఈద సుధాకర్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. నవంబర్ 7వతేదీ విజయవాడలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పార్టీనాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారన్నారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా నుండి ప్రతి ఒక్కరూ కదలిరావాలన్నారు.శుక్రవారం తిరుపతిలోని యూత్‌హాస్టల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,

కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, నెల్లూరుజిల్లా అధ్యక్షుడు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఏఐసిసి బిసి సెల్‌కో ఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, మాజీ అధ్యక్షుడు గోపీగౌడ్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, డిసిసి ప్రధాన కార్యదర్శి లోకేశ్,

జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు కలందర తదితరులు పాల్గొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనపై విమర్శలు చేశారు.

## సారా బట్టీలపై దాడులు! - 800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** మండలంలోని మెట్టు చింతలో సారా బట్టీలపై శుక్రవారం ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారీకి ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీకి ఉపయోగించిన సామాగ్రిని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు _న్నట్లుల ప్రత్తిపాడు ఎక్సైజ్ సిఐ పి.శివప్రసాద్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై పి.వంశీరామ్, మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడి ఉద్యోగుల బ్యాంకు ఎన్నికలు



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఉద్యోగుల బ్యాంకు ఎన్నికలకు ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని టిటిడి జెఇఒ గౌతమి ఆదేశించారు. ఉద్యోగులు తిరుపతిలోని ఎస్వీ హైస్కూల్, ఎస్‌జిఎస్ హైస్కూల్, ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. 28వతేదీ సోమవారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవచ్చని చెప్పారు.


## వెంకన్నకు మొక్కులు చెల్లించుకున్నా :నందమూరి రామకృష్ణ



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామికి మొక్కులు తీర్చు కున్నానని, నా మనసు ఆనందంగా ఉందని సినీనటుడు నందమూరి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం వేకువజామున శ్రీవారి అబిషేకసేవలో పాల్గొన్నారు. ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామి వారి అభిషేకసేవ దర్శనం చేయించారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాలని కోరుతూ మొక్కుకున్న మొక్కు తీర్చుకోవడం జరిగిందన్నారు.

## తిరుమలలో శారదాపీఠం మఠం భవనాలకు అనుమతులు రద్దు

### - నిర్మాణాలను కూల్చేసేందుకు టిటిడి చర్యలు




**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిగాంచిన తిరుమలపుణ్య క్షేత్రంలో తిరుమల తిరుపతిదేవస్థానంకు సంబంధించిన భూములు,స్థలాలు మాత్రమే ఉన్నాయి. ఈ స్థలాల్లో కొందరు ప్రజాప్రతినిధులు, అధికారంలో ఉండే ప్రభుత్వాలు తమతమ పబ్బంగడుపు కునేందుకు స్వామీజీలకు గౌరవం, భక్తిపేరుతో మఠాలు నిర్మించేందుకు అనుమతిలిచ్చారు. ఇలా తిరుమలలో గోగర్భమ్‌డ్యామ్ పరిసరాల్లో పలు రకాల మఠాలు తమతమ భవనాలను నిర్మించుకుని వ్యాపారాలు సాగిస్తున్నాయి. గత ఐదేళ్ళలో రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పెద్దలు, అప్పటి టిటిడి పాలకమండళ్ళు ఏకంగా విశాఖశారదాపీఠంకు చెందిన మఠానికి అదనంగా స్థలాలు కేటాయించింది. అంతేగాక బహుళఅంస్థుల భవనాలను నిర్మించుకునేందుకు కూడా టిటిడి అంగీకరించింది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో టిటిడి గత పాలకమండలి తీసుకున్న తప్పిదాల నిర్ణయాలను, మఠంకు స్థలం కేటాయింపులను తప్పుపట్టింది. ఈ భవనాలను నిర్మించిన స్థలాలను తిరిగి టిటిడి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఈ శారదామఠంకు కేటాయించిన స్థలాల ఉత్తర్వులు రద్దుచేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం తిరుపతికి చెందిన జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, అనుచరులు రాజారెడ్డి, హరి,మనోజ్,కిశోర్ తదితరులు మఠం వద్దకు చేరుకుని దేవుని స్థలాన్ని దారాదత్తం చేయడాన్ని నిరసించారు. దీంతో టిటిడి అధికారులు కూడా కదిలారు. ఏకంగా ఆ భవనాలను కూల్చివేసేందుకు సిద్ధమయ్యారు. మరీ తిరుమలలో ఉద్రిక్తతత పరిస్థితులు నెలకొన్నాయి. పూర్తిస్థాయిలో పోలీసు, టిటిడి రెవెన్యూ,విజిలెన్స్ అధికారుల భద్రత నడుమ ఈ భవనాలను కూల్చివేసేందుకు సిద్ధమయ్యారు.

## కాలినడకన వచ్చే వృద్ధులు, గుండెవ్యాధి భక్తులకు అత్యవసర వైద్యసేవలు

**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా వేంకటరమణా.... ఆపద మొక్కులవాడా అనాధరక్షకా గోవిందా... గోవింద అంటూ మొక్కుబడుల్లో భాగంగా నిత్యం తిరుమలకు కాలినడకన భక్తులు వస్తున్నారు. వీరిలో 60ఏళ్ళు పైబడిన వృద్ధులతోబాటు చిన్నపిల్లలు, యువకులు, మహిళలు ఉంటున్నారు. అంతేగాక ఊబకాయంతో బాధపడేవారు, గుండె వ్యాధులకు సంబంధించిన అనారోగ్యంతో ఉన్న వాళ్ళు కాలినడక మార్గాల్లో వస్తున్నారు. ఇలా వస్తున్న వారిలో కొంతమంది మెట్టమార్గాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. దీనిపై టిటిడి అధికారులు కూడా ఒకింత మానవతా దృక్పథంతో ఆలోచన చేశారు. ఇలాంటి వారికోసం ప్రత్యేకంగా అలిపిరి కాలిబాట మార్గంలోని 1,500 మెట్లు గాలిగోపురం, భాష్యకార్లసన్నిధి వద్ద వైద్యశాలలు ఏర్పాటు చేసి, వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఇక్కడ అత్యవసర సమయంలో వైద్యసేవలు పొందవచ్చు. తిరుమలలోని అశ్వనీ ఆస్పత్రి, ఇతర వైద్యశాలల్లో 24 గంటలూ అందుబాటులో వైద్యసదుపాయం ఉంటుంది. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కుని టిటిడికూడా కొన్ని సూచనలు చేసింది.

60ఏళ్ళు దాటిన వృద్ధులు, మధుమేహం, అధికరక్తపోటు, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ళ వ్యాధులు ఉన్న భక్తులు తిరుమలకు కాలినడకన రావడం మంచిదికాదు. ఊబకాయంతో బాధపడుతున్న భక్తులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవాళ్ళు తిరుమలకు నడకదారిన రావడం మంచిదికాదు.
కాలినడకన రావడం చాలా ఒత్తిడితో కూడుకున్న విషయం కావున భక్తులు తదనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

## సామాన్యభక్తులకు సకల సౌకర్యాలు:టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందా గోవింద అంటూ తిరుమలకు వచ్చిన భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా సామాన్యభక్తులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకకుండా ఏర్పాట్లు చేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులకు ఆదేశించారు. తిరుమలలోని ఔటర్‌రింగురోడ్డులో భక్తుల సౌకర్యార్థం నిర్మితమవుతున్న నూతన క్యూలైన్లు, మరుగుదొడ్లు,ఫుడ్‌కోర్టులను ఇద్దరూ తనిఖీ చేశారు. అలాగే కౌస్తుభం, సప్తగిరి, ఎస్‌ఎంసి, షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద హోటళ్ళను తనిఖీ చేశారు. శుభ్రత పాటించాలని, ధరల బోర్డులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అనంతర శిలాతోరణం వద్దకు వెళ్ళి యాత్రికులు సందర్శనకు అనువైన వాతావరణం కల్పించాలని తెలిపారు. ఈతనిఖీల్లో టిటిడి సిఇ సత్యనారాయణ, ఇఇలు వేణుగోపాల్, సుబ్రమణ్యం, డిప్యూటీ ఇఒ హెల్త్ ఆశాజ్యోతి, విఎస్‌ఒ సురేంద్ర, సిపిఆర్‌ఒ డాక్టర్‌తలారి రవి ఉన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.26/VMC/CDB/2024-25, Dt.25-10-2024

RCC Drain, Compound wall, Lighting and C.C Cameras, white Kerosene, BTI Powder, Engaging of tractors with truck, VAN (Total 18 works)-Est. Amount.374.74 Lakhs.

**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of**
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER

వార్త

విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు,
అందుకే విద్యావంతుడు అజేయుడు.

-మాక్సింగోర్కి

# ప్రాణాలు తీస్తున్న చదువులు!

ప్రవిత్రమైన విద్య వ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితులు వికటించి భావి భారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులజీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇవి రానురాను పెరిగిపోతుండడం అందరిలోనూ ఆందోళన కలిగిస్తున్నది.విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువుచాలిస్తున్న భావిభారత పౌరులను చూసి భారతావని నివ్వెరపోతున్నది. తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటివారు భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన దివ్వెలు అర్థాంతరంగా ఆకస్మికంగా వాడిపోతున్నాయి. కని, పెంచిన వారి ఆశలను చిధిమేస్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరుగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక ఎన్నోకారణాలు పైకి కన్పిస్తున్నా ఒత్తిడి తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. కొన్నిసందర్భాల్లో ఆ గర్భశోకాన్ని భరించలేక అనారోగ్యం పాలై తనువు చాలిస్తుంటే మరికొందరు తల్లిదండ్రులు బలవంతపు చావులకు కూడా వెనుకాడడం లేదు. దేశవ్యాప్తంగా విద్యార్థుల బలవంతపు మరణాలు పెరిగిపోతుండడం పట్ల మన ప్రధాని నరేంద్రమోడీ ఆవేదన వ్యక్తం చేయడమే కాదు, ఒత్తిడిని తట్టుకునేందుకు ఏకంగా 'ఎగ్జామ్స్ వారియర్స్' అనే పుస్తకాన్నేరాశారు.మార్కుల కన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై దృష్టి సారించాలని ఆ పుస్తకంలో విశ్లేషించారు. ఈ ఆత్మహత్యల్లో తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, వెస్ట్ బెంగాల్, తదితర రాష్ట్రాలు ముందున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా శిక్షణాసంస్థల కేంద్రంగా పేరుగాంచిన రాజస్థాన్‌లోని 'కోటా'లో యేటా దాదాపు లక్షాతొంభైవేల మందికిపైగా విద్యార్థులు చేరుతున్నారు. అక్కడ ప్రతియేడాది పదులసంఖ్యలో బలవన్మరణాలు జరుగుతున్నాయి. ఈయేడాది ఇప్పటికే దాదాపు ఇరవై మందివరకు మెరికల్లాంటి విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గత యేడేళ్లలో దాదాపు పన్నెండువేల మందికిపైగా విద్యార్థులు దేశవ్యాప్తంగా మరణాలకు పాల్పడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. పోని పది,ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతో పాసై ర్యాంకులు సంపాదించి ప్రతిష్టాకరమైన ఐఐటిల్లో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థులు కూడా ఆ తర్వాత అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. దేశంలో 2018 నుంచి 2023 వరకు ఐఐటిల్లో చదువుతున్న మెరికల్లాంటి ముప్ఫైమూడుమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ బలవంతపు చావులకు కారణాలెన్నో ఉన్నాయి. కారకులు ఎందరో ఉన్నారు. ప్రాచీనభారత విద్యావిధానంలో కళలకు చక్కటి స్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షా విధానాలు అవలంబించేవారు. నలంద, తక్షశిల, తదితర విశ్వవిద్యాలయాల్లో పరీక్షల్లో పాల్గొనేందుకు విదేశాల నుంచి విద్యార్థులు వచ్చేవారు. అప్పట్లో తరగతిగదుల్లో తక్కువగా బోధించేవారు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం పరిస్థితులు మారిపోయాయి. ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనికితోడు పిల్లల చదువులకై తల్లిదండ్రుల ఆరాటం, ఆసక్తి, ఆతృత అంతకంతకు పెరిగివారిని చదివించుకోవడం ఒక్కటే వారి జీవితలక్ష్యంగా మారింది. పిల్లల చదువుల కోసం కడుపుచేత పట్టుకొని పట్టణాలకు, నగరాలకు వలస వచ్చి చిన్నచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. మరోకపక్క ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ఉన్నతవిద్యను అభ్యసిస్తేనే పిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో, లేక విదేశాల్లో సౌకర్యవంతమైన జీవనోపాధి లభించడమో చూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలకు కూడా అలాంటి సుస్థిర జీవన సుఖాన్ని అందించాలనే ఆరాటంలో పడుతున్న వ్యయప్రయాసలు అన్నీఇన్నీ కావు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడానికి కొన్ని ప్రైవేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఇంటర్ విద్య ఐదు లక్షల నుండి పది లక్షల వరకు చేరుకున్నది. ఈయేడాది మరింత పెరిగిందని చెప్తున్నారు. ఫీజులపై నియంత్రణ చేస్తున్నట్లు అధికారగణం ప్రకటిస్తున్నదే తప్ప ఆచరణకు వచ్చేసరికి కాగితాల వరకే పరిమితమవుతున్నది. అటు తల్లిదండ్రులపై ఫీజులభారం ఇటు పిల్లలపై చదువుల ఒత్తిడి ఊహించని రీతిలో పెరుగుతుందని చెప్పొచ్చు. ఆట పాటలు లేవు. మరో ధ్యాస, వ్యాపకానికి అవకాశం లేకుండా చదువు ఒక్కటే ఏకైక లక్ష్యంగా రాత్రింబవళ్లు వారిపై ఒత్తిడిపెంచి చదివిస్తున్నారు. మానసిక ఒత్తిడితోపాటు అశాంతి భరించలేక అటు తల్లిదండ్రులను ఒప్పించలేక చదివే చదువులు అర్థంకాక, తమలోతాము నలిగి నలిగి విపరీతమైన టెన్షన్‌కు గురై మరో మార్గం కానరాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్నిసందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడాల్సి వచ్చిందో స్పష్టంగా లేఖలురాసి చనువు చాలిస్తున్నారు. ప్రధానంగా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్తు కోసం ఫీజుల రూపంలో చెల్లించడంతోపాటు వారు తీసుకుంటున్న శ్రద్ధాశక్తులన్నీ గమనిస్తూ వారు ఆశించిన మేరకు తాముచదవలేకపోవడం, చదివినా మనసుకెక్కకపోవడంతో మానసిక సంఘర్షణకు గురై అటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవపరిస్థితులు చెప్పి ఒప్పించలేక ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసువిప్పితమ బాధలు వివరించలేక,ఒత్తిడిని తట్టుకోలేక తనువు చాలిస్తున్నారు.ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానానికి రూపకల్పన దిశగా మేధావులు అడుగులు వేయాలి. ఏ కోణంలో చూసినా చదువుల పేరుతో లేత మనసులను బలిపీఠం ఎక్కించడం ఏమాత్రం సమంజసంకాదు.

చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.



-ఐ.జాన్సన్

చేయకూడని పనులు చేసినందు వల్ల మనిషి ఏ విధంగా చెడుతాడో, చేయవలసిన పనులు చేయకపోయినా అలాగే చెడుతాడు.



-జి.ముర్రే

# 'మత్తు'పై ఆరాటమే కాని పోరాటమేది?

**ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద పెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చు కున్నాయి. మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు కూడా చెప్తున్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పర్చుకున్నారు. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలకు విస్తరించడంతోపాటు రసాయనాలు తయారుచేసే యాంఫెటమైన్ టైప్ సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారత దేశంలో ఈతరహా మత్తుమందులు పెద్దఎత్తున ఉత్పత్తి అవుతున్నాయి.అందుబాటులోకి వస్తున్న ఆధునికసాంకేతిక పరిజ్ఞానాన్ని ఈమత్తుమందుల వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు.**

దామెర్ల సాయిబాబ

మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారి తీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు చెబుతున్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో ఈ మహమ్మారి యేడాది యేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల కాలంలో ఈ వ్యసనం పదిహేను, పదహారేళ్ల వయసున్న పిల్లలపై కూడా తీవ్రప్రభావం చూపుతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండా పోతున్నది. ఫలితంగా నేరాల సంఖ్య కూడా అదుపులేకుండా పెరిగిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా డార్క్‌నెట్ ద్వారా జరిగిన మత్తుమందుల కొనుగోళ్లలో ఆసియా ఖండం వాటా పద్నాలుగు శాతంపైగా పెరిగిపోయింది. అందులో చైనా తర్వాత అగ్రస్థానం భారతే ఉంది. భారతదేశంలో ఈ వినియోగం ఊహాకందని రీతిలో పెరిగిపోతున్నదని అధికార వర్గాలే ఆందోళన చెందుతున్నాయి. 2004లో భారతదేశంలో కోటి డెబ్బైలక్షల మందికిపైగా మత్తుమందు వాడకందార్లు ఉండగా ప్రస్తుతం పదికోట్లకు చేరుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రంలో యేటా పది నుంచి పదిహేనువేల కోట్ల రూపాయలకుపైగా మత్తుమందులకు ఖర్చుపెడుతున్నారని అంచనా. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. నిత్యం ఎక్కడో ఒక దగ్గర పట్టుబడుతూనే ఉన్నాయి. దీనికితోడు గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోయింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఏజెన్సీలోనూ, ఇటు తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ తదితర జిల్లాల అటవీ ప్రాంతంలో గంజాయి సాగు ఇటీవల కాలంలో బాగావిస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి. ఆ మధ్య ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ గంజా' తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పట్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి కూడా దారితీసింది. ఈ అక్రమదారులను ప్రోత్సహిస్తున్నది మీరంటే మీరని ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకున్నారు. ఎందుకో ఏమోకానీ ఆ తరువాత అలాంటి ఆపరేషన్ ఆగిపోయింది. ఇతర రాష్ట్రాల మాట ఎలా ఉన్నా కనీసం రెండుతెలుగురాష్ట్రాల సరిహద్దులు, అలాగే పొరుగునున్న కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుండి వచ్చేమార్గాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తే కొంతవరకు అయినా కనీసం గంజాయి రవాణా తగ్గే అవకాశాలున్నాయి. ఇకపోతే విదేశాల నుండి భారీఎత్తున డ్రగ్స్ తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో ఇరవైవేల కోట్ల రూపాయల విలువైన మూడువేల కిలోల హెరాయిన్ పట్టుబడినట్లు విజయవాడ లింకులు వెలుగులోకి వచ్చాయి. మత్తుమందు సరఫరాకు కోట్లడాలర్ల వ్యవహారంలో ఎక్కువ భాగం ఉగ్రవాద సంస్థలకే చేరుతున్నదని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, ఉజ్బికిస్థాన్‌తోపాటు మరికొన్ని ఆఫ్రికా దేశాలు ఇందులో విరివిగా పాల్గొంటున్నాయి. కాశ్మీరులోని ఉగ్రవాదులకు పంజాబ్‌లోని మత్తుమందుల సరఫరాదారులకు గట్టిసంబంధమే ఉన్నట్లు బయటపడింది. అయితే పట్టుబడుతున్నది వందో వంతు కూడా ఉండకపోవచ్చు. అన్నింటికంటే ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద పెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చుకున్నాయి. మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు కూడా చెప్తున్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను

## ఒక్క మాట

ఏర్పర్చుకున్నారు. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలకు విస్తరించడంతో పాటు రసాయనాలు తయారు చేసే యాంఫెటమైన్ టైప్ సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారత దేశంలో ఈ తరహా మత్తుమందులు పెద్దఎత్తున ఉత్పత్తి అవుతున్నాయి. అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ మత్తుమందుల వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకులు, ఇతర వ్యవస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతానుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయగలిగే క్రిప్టో కరెన్సీ వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపులేకుండాపోతున్నది. గతంలో మత్తుమందులు కొనేవారు తెలిసినా, వాడకందారు నమ్మకంఉన్న వ్యాపారినే సంప్రదించేవారు. మత్తుమందులు తీసుకొని డబ్బు చేతిలో పెట్టేవారు. ఆ వ్యాపారి కూడా అత్యంత రహస్యంగా మూడోకంటికి తెలియకుండా మత్తుమందు తెప్పించి అప్పగించేవాడు. అయితే అత్యంత పకడ్బందీగా జరుగుతున్న నిఘావిభాగం అధికారులు పటిష్టమైన వ్యూహంతో పట్టుకునేవారు.ఇప్పుడు ఆ పరిస్థితిలేదు. ఇండియాలో మారుమూల ప్రాంతంలో కూర్చొని ఎక్కడో విదేశాల్లో ఉన్న మత్తుమందుల వ్యాపారికి ఆర్డరు ఇవ్వొచ్చు. మత్తుమందు రవాణా చెల్లింపులు సులభం కావడంతో విక్రయాలు విపరీతంగా పెరిగిపోయాయి. చివరకు పోస్టల్ పార్సిల్ ద్వారా మత్తుమందులు రవాణాచేస్తున్న విషయం తరుచుగా బయటపడుతున్నది. ప్రస్తుతం హైదరాబాద్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పట్టుబడిన కేసుల్లో కూడా పటిష్టంగా వ్యవహరించలేకపోవడమో, లేక చట్టంలో ఉన్న లొసుగులు ఏమోకానీ జైళ్ల నుంచి బయటకు వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అసలు పట్టుబడుతున్న కేసులను సమర్థవంతంగా దర్యాప్తు జరిపి రుజువు చేయడంలో అధికారులు విఫలం కావడంతో అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. దీనికితోడు ఆరోపణలకు గురవుతున్నవారిలో ప్రముఖులు, వారి సుపుత్రులు ఉండడంతో వీగిపోవడానికి కారణాలవుతున్నాయనే కారణాలను తోసిపుచ్చలేం. గతంలో హైదరాబాద్‌లో ఇలాంటి వ్యాపారం బయటపడడంతో పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకొని పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అప్పట్లో కొందరు రాజకీయ నాయకులు పుత్రరత్నాల పేర్లు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత ఆ కేసు ఏమైందో తెలియదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఎక్సైజ్ అధికారుల దాడుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు ప్రముఖులను పిలిపించి విచారణ పేరుతో పెద్దఎత్తున హడావుడి చేశారు. ఆ కేసులో కూడా ఎవరిపై చర్యలు తీసుకున్నారో చివరికి ఏమైందో వెలుగుచూడలేదనే చెప్పొచ్చు. విచారణ చేసే సమయంలో చేసిన హడావుడి ఆ తర్వాత ఉండడం లేదు. ఇలాంటి సంఘటనలతో చట్టాలు, అధికారులన్నా మత్తు వ్యాపారులకు, వినియోగదారులకు భయభక్తులు లేకుండా పోయాయి. రానురాను ఈరక్కసి సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. చివరకు ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దాదాపు యుద్ధమే ప్రకటించారు. తెలంగాణ స్టేట్ నార్కోటిక్ డైరెక్టర్‌గా ఉన్నత స్థాయి పోలీసు అధికారిని నియమించి రాష్ట్రంలో మత్తుమందులకు స్థానం లేకుండా చూడాలని ఆదేశించారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉన్నాయి. ఈ మహమ్మారిని పారద్రోలేందుకు ఒక నార్కోటిక్ విభాగమే కాదు స్థానిక పోలీసుల సహకారం కూడా ఎంతో అవసరం. వారి సహాయ సహకారాలు తోడ్పాటు లేకుండా వీటిని నిరోధించడం సాధ్యంకాకపోవచ్చు. స్థానిక పోలీసులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలి. వారి పరిధిలో పెద్దఎత్తున మాదకద్రవ్యాలు పట్టుబడితే వారిని కూడా బాధ్యులను చేయాలి. మానవ జీవితాలతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. ఏదో ఒక రాష్ట్రం చర్యలు తీసుకుంటే ఆగే అవకాశాలు లేవు.అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలుచేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు.అన్నిటికంటే ముఖ్యంగా మాదకద్రవ్యాల ఉత్పత్తిలో, రవాణాలో, వినియోగంలో పట్టుబడితే జీవితకాలం జైళ్లలోమగ్గిపోవాల్సి వస్తుందనే భయం నేరస్తుల్లో ఏర్పడితే తప్ప ఆ మహమ్మారికి అడ్డుకట్టవేయలేం.అంతేకాదు దీనిని నిరోధించే విషయంలో బాధ్యత అంతాపాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు,ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన సమయమిది.ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. ●

# ప్రజావాక్కు



### అక్రమ నిర్మాణాల విషయంలో అలసత్వం తగదు!

వైకాపా నేత విజయసాయిరెడ్డి కుమార్తె సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని, కూల్చివేత ఖర్చులను నిర్మాణదారుని నుంచి రాబట్టాలని రాష్ట్ర హైకోర్టు నెలరోజులక్రితం జివిఎంసి అధికారులను ఆదేశించింది. తాజాగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారా, తదుపరి చర్యలు ఏమి తీసుకున్నారో చెప్పాలని కోర్టు కోరడం జరిగింది. కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని, రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగితే కూల్చివేయడమే కాకుండా, కూల్చివేత ఖర్చు, కోర్టు ఖర్చులు రాబ్టడం, ఆపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. అక్రమ నిర్మాణాలపై అలసత్వం వహించిన బాధ్యులైన అధికారుల మీద కూడా చర్యలు తీసుకోవాలి. కోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు పాలకులు ఉపేక్ష వహించడం కూడా తప్పిదమే అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెచ్చులూడుతున్న యం.జియం ఆస్పత్రి

ఉత్తర తెలంగాణ జిల్లాలోనే పెద్ద ఆస్పత్రిగా పేరు తెచ్చుకున్న వరంగల్‌లోని మహాత్మాగాంధీ మెమోరియల్ ఆస్పత్రిలోని వివిధ విభాగాల గదులు పెచ్చులు ఊడి స్లాబ్ల నుండి సలాకలు బయటకు రావడం వల్ల వివిధ ప్రాంతాల నుండి వచ్చే రోగులు, సహాయకులు, డాక్టర్లు, సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఉంటున్నారు. తాజాగా ఆంకాలజీ విభాగంలో ఒకేసారి పెచ్చులు ఊడి పెద్ద ప్రమాదం తప్పింది. ఉత్తర తెలంగాణకు తల మానికమైన యం.జి.యం ఆస్పత్రిలో శిధిలావస్థలో ఉన్న గదులను మరమ్మత్తు చేయాలని రోగుల భయం పోగొట్టాలి.

- కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మార్పులు

ఎపిలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రాచరికపు పోకడల రద్దుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజలకు చేరువగా పరిపాలన ఉండాలన్న సిఎం ఆకాంక్ష మేరకు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉన్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రార్, సబ్‌రిజిస్ట్రార్‌లకు ప్రత్యేకంగా ఉండేఎత్తైన పోడియం,చుట్టూఉండే ఎర్రనివస్త్రం తొలగిస్తున్నారు. ఇక వారి కుర్చీ సాధారణ అధికారి తరహాలోనే ఉంటుంది.

-సి. చంద్రశేఖర్, నల్గొండ

### అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మరల శంకుస్థాపనలు చేయడం మంచిదే. కానీ గతంలో లాగా ఆచరణ సాధ్యంకానీ, సుదీర్ఘ కాలంపట్టే నిర్మాణాలు చేపట్టి,తరువాత వచ్చే పాలకులు, వాటిని ఆపి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా కాకుండా,త్వరితిగతిన పూర్తిఅయ్యేటట్లు చూడవలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం మీద ఉన్నది. అలాగే రాజధానిప్రాంతంలో ఆ రాష్ట్ర ప్రజలకు సంబంధించిన ప్రధానమైన వనరులు ఉండాలి. ముఖ్యంగా వైద్యం కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లకుండా, ఆ రాష్ట్ర రాజధానిలోని ఎలాంటి వ్యాధులు వచ్చినప్పటికీ, చికిత్సలు చేసే వైద్యశాలలు ఉండాలి. అలాగే ఆ రాష్ట్ర ప్రజలు చదువుకునే ఉపాధి,ఉద్యోగ కల్పనకు లభ్యమయ్యే చదువులకు సంబంధించిన కళాశాలలు ఉండాలి.ఏ ప్రాంతం నుంచి వెళ్లినా సురక్షితమైనరహదారులుండేలా ప్రభుత్వాలుఏర్పాటు చేయాలి.

-తరిగోపుల నారాయణస్వామి, రామాపురం, అనంతపురం

### పత్రికలపై అక్కసు తగదు!

కుటుంబంలో ఆస్తుల పంపకంలో వచ్చిన తగవులతో కోర్టుకెక్కిన పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్, అదే వార్తను పత్రికలు ప్రచురిస్తే మీఇంట్లో గొడవలు లేవాఅంటూ ఆక్రోశం వెళ్లగక్కడం హాస్యాస్పదంగా ఉంది. జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా నుంచి ప్రతివిషయానికి కోర్టుకి పోతారు. తాజాగా తల్లీ, చెల్లిని కోర్టుకిఈడ్చారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమంగా ఆస్తులు కూడబెట్టినట్లు సిబిఐ అభియోగాలు నమోదు చేసి దశాబ్దకాలందాటిపోయింది. అదే ఆస్తుల పంపకాలపై కుటుంబ సభ్యుల మధ్య వచ్చిన తగవువివరాలు పత్రికలు ప్రచురించకుండా ఎలా ఉంటాయి. ఇతర పత్రికలు వాస్తవాలు కూడా ప్రచురించకూడదా? అధికారం పోయినా ఆలోచనలు మారలేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రమాణాలు పాటించని షాపులు

మధుమేహ రోగులకు వాడే ఇన్సులిన్, ఇతర రోగాలకు వాడే ప్రాణాధార ఇంజక్షన్లను మందుల దుకాణాల నిర్దిష్ట శీతల వాతావరణంలో భద్రపరచాల్సి ఉంటుంది. అప్పుడే వాటి పని తీరు సమర్థవంతంగా ఉంటుంది. కానీ ప్రముఖ మందుల దుకాణాలు సైతం ఈ ప్రమాణాలను సరిగ్గా పాటించడం లేదు. సంబంధిత అధికారులు విరివిగా తనిఖీలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్దిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అమరావతికి నిధుల కొరత లేదు!



శిరందాసు నాగార్జున

రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాజధాని అమరావతికి మళ్లీ కొత్త కళ వచ్చింది. అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరిగిపోతున్నాయి. గత ప్రభుత్వం అయిదేళ్లపాటు మూలనపడేసిన అమరావతి నిర్మాణ పనులను ఈ ప్రభుత్వం కసితో అత్యంత వేగంగా పూర్తి చేయడానికి పూనుకుంది. అమరావతికి సంబంధించి ఈ నాలుగు నెలల్లో తీసుకున్న చర్యలే అందుకు నిదర్శనం. ఎపికి ఏకైక రాజధానిగా అమరావతి ఖాయమైపోయింది. ఇక్కడే రాజధాని నిర్మించాలని భూములిచ్చిన రైతుల ఆశలు కూడా నెరవేరినట్లయింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అదే లక్ష్యంతో చంద్రబాబు, ఆయన మంత్రివర్గం, అధికారులు చకచకా చర్యలు చేపట్టారు. పనులు ప్రారంభించారు. ముళ్ల కంపలు పెరిగి ఓ చిన్నపాటి అడివిలా తయారైన అమరావతి ప్రాంతాన్ని రాత్రిపగలు జెసిబిలతో పనులు చేయించి నెల రోజుల్లో శుభ్రం చేశారు.అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు రూ.15వేల కోట్లు రుణం ఇవ్వడానికి అంగీకరించింది. ఆ రుణాన్ని కేంద్రప్రభుత్వమే తిరిగి చెల్లిస్తుంది. అంతేకాకుండా హౌసింగ్, అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రూ.11 వేలకోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. రాజధాని నిర్మాణానికి ఇంకా అనేక సంస్థలు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా కృష్ణానది ఒడ్డున గుంటూరు, విజయవాడ మధ్య ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నట్లు 2014సెప్టెంబరు 4న నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాసనసభలో ప్రకటించారు. అమరావతి నిర్మాణానికి 2015 జూన్ 6న తాళాయపాలెం వద్ద చంద్రబాబు భూమి పూజచేశారు. 2015 అక్టోబరు 22న ఉద్దండరాయునిపాలెం వద్ద ప్రధాన మంత్రి




నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. అమరావతి నగరానికి ఫైనల్ మాస్టర్ ప్లాన్‌ను సింగపూర్‌కు చెందిన సర్బనాజురాంగ్ సింగపూర్ సంస్థ 2016 ఫిబ్రవరిలో సిద్ధం చేసింది. ఇందులో 9 నగరాలు, 27 టౌన్‌షిప్‌లు ఉంటాయి. ప్రభుత్వానికి ఒక్క పైసా కూడా ఖర్చుకాకుండా, రైతులు కూడా లాభపడే విధంగా రాజధాని నిర్మాణం కోసం 28,538 మంది రైతుల నుంచి 34,395.50 ఎకరాలు సమీకరించడం ఓ ప్రపంచ రికార్డు. ఆ క్రెడిట్ ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కుతుంది. 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ప్రపంచస్థాయి మహానగరం నిర్మించాలన్నది చంద్రబాబు లక్ష్యం. సిఆర్‌డిఏ అప్పట్లో విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం రాజధాని మొదటి దశ నిర్మాణ వ్యయం రూ.52,837 కోట్లు. రూ.41,678 కోట్ల విలువైన పనులు గ్రౌండ్అయ్యాయి. రూ.5,674 కోట్లవరకు ప్రభుత్వం చెల్లించింది. అయితే అంచనా వ్యయం ప్రస్తుతం రూ.60వేల కోట్లకుచేరింది. అప్పటి టిడిపి ప్రభుత్వంలోనే శాసనసభ, శాసనమండలి భవనం, సచివాలయం భవనాలు, హైకోర్టు భవనం నిర్మించారు. అలాగే రాజధానిలోని 29 గ్రామాలలో ఇళ్లు లేని పేదలందరికీ దాదాపు ఐదువేల ప్లాట్లతో అపార్ట్‌మెంట్లు, కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తిచేశారు. రోడ్లు, విద్యుత్, టెలికం వంటి మౌలిక సదుపాయాలు కల్పించారు. ఏడు నెలల వ్యవధిలోనే ఆరులక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తాత్కాలిక సచివాలయం, శాసనసభ భవనాల నిర్మాణం పూర్తిచేసి పరిపాలన, శాసనసభ సమావేశాలు ప్రారంభించడం ద్వారా అప్పటి టిడిపి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది. 2019లో వైసీపీ ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి నిర్మాణ పనులన్నిటిని నిలిపివేసింది. మూడు రాజధానుల అంశాన్ని తెరమీదకు తెచ్చింది. దాంతో ఎపికి రాజధాని ఏదో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. దాంతో రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ఉద్యమించారు. అమరావతి ఏకైక రాజధానిగా కొనసాగాలని ఆందోళనకు దిగారు. వారికి రాష్ట్ర ప్రజానీకం కూడా మద్దతుపలికారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడటంతో అర్థాంతరంగా ఆగిపోయిన నిర్మాణాలన్నిటినీ జెట్‌స్పీడ్‌తో పునఃప్రారంభిస్తున్నారు. వివిధ దశల్లో ఉన్న పనులకు డిసెంబరులో టెండర్లు పిలుస్తారు. జనవరిలో పనులు మొదలు పెడతారు. ●

# గృహ హింస నిరోధక చట్టంపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

భారతదేశంలో స్త్రీలపైన హింస రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎన్నిచట్టాలు చేసినా, న్యాయవ్యవస్థ బాధితులకు అండగా నిలబడుతున్నా హింసకు గురయ్యే వారిసంఖ్య మాత్రం ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. గృహ హింస చట్టం చాలావరకు బాధితులకు న్యాయం చేకూరుస్తుంది. ఇది ఒక సివిల్ చట్టం. నేరం చేసినా వాళ్లను దండించడం కాకుండా బాధితులకు ఉపశమనం కల్పించే చట్టం. వేధింపులకు గురవుతున్న మహిళలకు రక్షణ కవచంగా ప్రభుత్వం మహిళలకు రక్షణ చట్టానికి 2005లో పార్లమెంట్ ఆమోదం తెలిపింది. గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 26 అక్టోబర్ 2006 నుండి అమల్లోకి వచ్చింది.భార్యను వేధించే భర్తపైనే గృహ హింస కేసు పెట్టడంకాదు, భర్తను వేధించే భార్యపై కూడా కేసు పెట్టవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చింది. ఒక వ్యక్తి శారీరక, మానసిక ఆరోగ్యానికి హాని కలిగించే లేదా గాయపరిచే ప్రమాదానికి గురి చేసే ఎలాంటి చర్య అయినా గృహ హింస కిందకే వస్తుంది. అవతలి వ్యక్తి శారీరక, మానసిక, ఆర్థిక లైంగిక దాడుల్లో దేనికి గురి చేసినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఇలాంటి హింసకు గురవుతున్న వారు ముఖ్యంగా మహిళలకు చట్టం చాలా రక్షణ కల్పిస్తుంది. పురుషులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని చాలా మందికి తెలియనే తెలియదు. గృహ హింసకి గురైన మహిళ స్థానిక మహిళా కోర్టు, మహిళా పోలీస్ స్టేషన్ లేదా ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వద్ద తనపై జరిగిన హింస గురించి వివరిస్తూ కేసు ఫైల్ చేయవచ్చు. నిందితులపై కేవలం క్రిమినల్ కేసులు మాత్రమేకాదు. సివిల్ కేసు పెట్టే అవకాశం కూడా ఉంటుంది. గృహ హింస బాధితులు కేసుఫైల్ చేయగానే ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎంక్వైరీ ప్రారంభిస్తారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి దగ్గర సమాచారం సేకరించి, ఆ తర్వాత జరిగిన సంఘటనల గురించి సాక్షులను ప్రశ్నించి రిపోర్టు తయారు చేస్తారు. ఈ రిపోర్టుని ఇన్సిడెంట్ రిపోర్టు అంటారు. గృహ హింస బారినపడిన మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం 2005లో గృహ హింస నిరోధక చట్టం



తీసుకొచ్చింది. అంతేకాదు సెక్షన్ 498ఎ, 406, 323, 354ల ప్రకారం గృహ హింస కేసులో నిందితులకు శిక్ష పడుతుంది. ఈ నిందితుల్లో ఆడవాళ్లు ఉంటే వారిపై కూడా ఈ చట్టం ద్వారా శిక్ష అమలు చేసే వీలుంటుంది. కేవలం వివాహం అయిన మహిళలకే కాకుండా లివ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉండేవారికి కూడా గృహ హింస చట్టం రక్షణ కల్పిస్తోంది. పెళ్లయిన లేదా లివ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉన్న స్త్రీని ఇల్లు వదిలి వెళ్లిపోవాలని హింసించడం కూడా గృహ హింస కిందకే వస్తుంది. ఈ చట్టం కింద ఎల్ జిబిటిలకు కూడా రక్షణ ఉంటుంది. గృహ హింస జరిగిందని నిర్ధారించేందుకు దాన్ని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి వాంగ్మూలం, డాక్యుమెంటరీ ప్రూఫ్, ఆడియో, వీడియో ప్రూఫ్ వంటివి సాక్ష్యాలుగా పనికొస్తాయి. గృహ హింస చట్టం అనేది కేవలం వరకట్నం కోసమే కాకుండా ఎలాంటి సందర్భాల్లో అయినా, ఎందుకోసమైనా ఒక వ్యక్తి తన కుటుంబంలోని మరోవ్యక్తి ముఖ్యంగా స్త్రీలనుహింసిస్తే వారికి వర్తించేచట్టం. మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎలా హింసించినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఒక స్త్రీ వరకట్నం తీసుకురావాలని డిమాండ్‌చేస్తూ అది తీసుకురానప్పుడు హింసిస్తే దానికి 498ఎ కింద కేసు నమోదు చేస్తారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికంటే ముందు మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ కార్యాలయంలో గృహ హింస చట్టం కింద దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అక్కడ దరఖాస్తు చేసుకున్న కేసులు న్యాయస్థానం వరకు వెళ్లకుండా కౌన్సిలింగ్‌లోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. మహిళలకు కొన్ని ప్రత్యేక హక్కులున్నాయి. 18 యేళ్లు నిండని బాలికను ప్రేమ పేరుతో తీసుకుని వెళ్లి వివాహం చేసుకుంటే సెక్షన్ 366 ప్రకారం యువకునికి 10యేళ్ల జైలుశిక్ష విధించవచ్చు. ఏ స్త్రీ అయినా భర్త బతికి ఉండగా మరో వ్యక్తినివివాహం చేసుకోవడానికి వీల్లేదు.అలా వివాహం చేసుకుంటే నేరం. ముస్లిం మహిళల విషయంలో ఈ నిబంధన చెల్లదు. వివాహమైన ఏ మతానికి చెందిన మహిళ అయినా భర్తతో కాక మరోవ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోరాదు. మగవారిపై కూడా గృహ హింస జరగొచ్చు. అలాంటప్పుడు వారు వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ తీసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం మెడికల్ డాక్యుమెంట్స్ వంటి ఆధారాలు కూడా సమర్పించాల్సి ఉంటుంది. ●

## టిడిపి సభ్యత్వ నమోదు ఉంటే..కుటుంబానికే భరోసా

- పార్టీ నుంచి గుర్తింపే కాదు..వ్యక్తిగతంగా కూడా ఉపయోగం
- నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



టిడిపి సభ్యత్వ నమోదు అంటే అది కేవలం గుర్తింపు మాత్రమే కాదని..అది ఒక కుటుంబానికే భరోసా లాందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. ఒంగోలు పార్టీ కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదుపై నియోజకవర్గవిస్తృతస్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు యొక్క ప్రాధాన్యత ఏంటన్నది వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు సభ్యత్వ నమోదుపై దిశా నిర్దేశం చేశారు. టిడిపిలో వంద రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే..రెండేళ్లపాటు 2 లక్షలు వరకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే.. వారి పిల్లల చదువులు, ఉద్యోగాలు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అందిస్తుందన్నారు. లక్ష రూపాయలు చెల్లిస్తే..శాశ్వత సభ్యత్వం ఉంటుందన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తలకు, పార్టీని నమ్మిన వారికి అండగా ఉండే విధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. పార్టీలో ఏ పదవులు కావాలన్నా..లేదా ఇతర అంశాల్లో ప్రాధాన్యత ఉండాలన్నా.. సభ్యత్వ నమోదు తప్పనిసరి అన్నారు. కావున ప్రతిఒక్కరు బాధ్యతగా తీసుకుని సభ్యత్వ నమోదు చేపించాలని దామచర్ల తెలిపారు.

## ఒంగోలు ఒడా ఛైర్మన్ కాపులకే కేటాయించాలి

- జనసేన ప్రచారకమిటీ కన్వీనర్ జడ బాలనాగేంద్రయాదవ్

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



జిల్లాస్థాయి నామినేటెడ్ ఒడా ఛైర్మన్ పదవిని ఎన్డీఏ కూటమి తరుపున గెలిచిన మంత్రులు, ఎమ్మెల్యేలు, యంపిలు సమావేశంలో జనసేనపార్టీకి కేటాయించాలని నిర్ణయం తీసుకోవడం పట్ల జనసేన ప్రచారకమిటీ కన్వీనర్ జడ బాలనాగేంద్ర యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. గత సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో ఎన్డీఏ కూటమి తరుపున కాపులకు ఎమ్మెల్యేలు, యంపిలుగా పోటీచేసే అవకాశం రాలేదన్నారు. అయినా జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు ఎన్డీఏ కూటమి అభ్యర్థులందరిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కాపులు కృషిచేశారన్నారు. తదనంతరం రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల్లోకూడా కాపులకు అవకాశం రాలేదన్నారు. జిల్లాలో ఎక్కువగా ఉన్న కాపులు నిరాశలో ఉన్నారని అందుకు ఒడా ఛైర్మన్ పదవిని కాపులకు ఇచ్చి సంతృప్తిపరచాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ విషయాన్ని డిప్యూటి సియం, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళతామని, ఒంగోలు ఒడా ఛైర్మన్ కాపులకు వచ్చేలా కృషిచేస్తామని జడ తెలిపారు.

## 100 రోజులు పూర్తిచేసిన డొక్కాసీతమ్మ అన్నదానకేంద్రం..



ఒంగోలు నగరంలో డిప్యూటి సియం పవన్‌కళ్యాణ్ స్ఫూర్తి తో ఆంధ్రుల అన్నపూర్ణగా పిలిచే డొక్కా సీతమ్మ అన్నదాన క్యాంటీన్‌ను జనసేన ప్రచారకమిటీ కన్వీనర్ జడ బాలనాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో 100 రోజులు పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా శుక్రవారం జనసేన నాయకులు గోరెపాటి శ్రీనివాసరావు, జనసేన నగర అధ్యక్షులు మలగా రమేష్, గోలి తిరుపతిరావులు లాయర్‌పేటలోని డొక్కా సీతమ్మ అన్నదాన క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన కేంద్రాన్ని ఎమ్మెల్యే దామచర్ల, ఎంపి మాగుంట, కనిగి శ్రీనివాసరెడ్డి ఉర్జ చేతుల మీదుగా ప్రారంభించారన్నారు. జనసేనలో చేరిన మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సహాయసహకారాలతో నిరంతరాయం కొనసాగిస్తున్నారన్నారు. ఈ అన్నదాన కేంద్రానికి అన్న సంతర్పణ చేస్తున్న వారికి, విరాళాలు ఇచ్చినవారికి జడ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్వకోటయ్య, కోటా సుధాకర్‌బాబు, కోటి కిరణ్‌బాబు, నందకిషోర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం - జడ్జి భరత్‌చంద్ర

**కనిగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**




ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని, రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని కనిగిరి జడ్జి కే.భరత్ చంద్ర అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కనిగిరి పోలీసు స్టేషన్ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్జి కే.భరత్ చంద్ర హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు చేసే రక్తదానం ప్రమాదాలు జరిగి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు నిలబెడుతుందన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులను, ప్రజలను ఆయన అభినందించారు. దేశ వ్యాప్తంగా ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారంటే పోలీసు శాఖ ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు.



వారు విధుల నిర్వహణలో తమ కుటుంబాలకు సైతం దూరంగా ఉండి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ పోలీసు విధులకు సహకరించే మనస్తత్వం కలిగి ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసేందుకు విద్యార్థులు, యువకులు, వివిధ స్వచ్ఛంద సంస్థలకు చెందిన సభ్యులు విరివిగా పాల్గొని 104 యూనిట్స్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ చిట్టెల వెంకటేశ్వరరెడ్డి, కనిగిరి కోర్టు ఏపీపీ రఘు, కనిగిరి సీఐ ఖాజావలి, కనిగిరి ఎస్సై తుళ్లూరు శ్రీరామ్, హెచ్ఎంపాడు ఎస్సై మాధవరావు, పీసీపల్లి ఎస్సై కోటయ్య, పామూరు ఎస్సై కిషోర్ కుమార్, సిబ్బంది, కనిగిరి గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య, డాక్టర్ అబ్దుల్ కలాం, కనిగిరి మున్సిపల్ చైర్మన్ గఫూర్, రెడ్ క్రాస్ జిల్లా ట్రెజరర్ మన్నం ప్రసన్న రాజు, ఎంసీ మెంబర్ బీవీ రెడ్డి, రెడ్ క్రాస్ డాక్టర్స్ డాక్టర్ జీవీ సుబ్బారావు, డాక్టర్ కృష్ణ, రెడ్ క్రాస్ టెక్నికల్ స్టాఫ్, కనిగిరి సీహెచ్‌సీ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొద్దికూరపాడు పాఠశాల వార్షిక తనిఖీ

**తాళ్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మండలంలోని బొద్దికూరపాడు మండల పరిషత్ ప్రాథమిక(ఎస్సీ వీఆర్) పాఠశాలను మండల విద్యాధికారులు జి.సుబ్బయ్య, ఎల్.సుధాకరరావు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి వార్షిక తనిఖీ చేశారు. అందులో భాగంగా ఉపాధ్యాయులచే విద్యార్థులకు మోడల్ పాటలను బోధింపచేసి విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలోని అన్ని రకాల రిజిస్టర్లను, మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి మండల విద్యాశాఖాధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. సీఆర్పీ పి.మారుతి, ప్రధానోపాధ్యాయులు పి.శ్రీమన్నారాయణ, అబ్జర్వర్ పోలంరెడ్డి సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పి.శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## మ్యాట్‌బాల్ స్టేట్ క్రికెట్ టోర్నమెంట్‌కి ఎన్నికైన పెరీరాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు

**చీరాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ఈనెల 26,27,28,29వ తేదీల్లో కడప పోలీసుగ్రౌండ్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కి ఎన్నికైన చీరాల పెరీరా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు తేళ్ల పృద్విరాజ్, దుడ్డు బంగారిబాబు, పేర్లి సంతోష్, గంట అఖిల్ సన్నీ, దుడ్డు జాన్సన్. వీరు రేపు జరగబోయే స్టేట్ లెవల్ క్రికెట్ టోర్నమెంట్‌లో మంచి ప్రదర్శన ఇవ్వాలని స్కూల్ పీఈటీ శాంతి వరప్రసాద్, స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రసన్న, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సీనియర్ స్టాఫ్ అరుణకుమారి ఆశాభావం వ్యక్తం చేశారు. స్కూల్ యాజమాన్యం అభినందించారు.

# నీటి సంరక్షణ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టాలి: కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**





జిల్లాలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములు చేసి నీటి సంరక్షణ కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో జిల్లా నీటి యాజమాన్యం సంస్థ ఆధ్వర్యంలో భూగర్భ జలాల పెంపుకు చేపట్టాల్సిన నీటి సంరక్షణ చర్యలపై ఎంపీడీఓలు, ఈవో పీఆర్ అండ్‌ఆర్‌డీ, ఏపీఓలు, ఏపీఎంలు, ఆర్‌డబ్ల్యూఎస్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అంటే నీటి సమస్య జిల్లాగా గుర్తుకు వస్తుందని, ఆ అభిప్రాయాన్ని మార్చేలా జిల్లాలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములు చేసి భూగర్భ జలాలు పెరిగేలా నీటి సంరక్షణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లాలో మొత్తం 57 గ్రామాల్లో పరిమితికి మించి భూగర్భజలాలను వినియోగించినట్లు గుర్తించడం జరిగిందని, వీటిలోని కొన్ని గ్రామాల్లో రిలయన్స్ ఫౌండేషన్, సార్డ్స్, ఎఫర్డ్ సంస్థలు ఇప్పటికే అధ్యయనం చేసి వాటర్ బడ్జెట్ ప్రణాళికను రూపొందించాయని కలెక్టర్ తెలిపారు. ఇదే విధంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఎంత నీరు అందుబాటులో ఉంది, ఎంత నీటిని వినియోగించడం జరుగుతుంది, ఇంకా ఎంత నీటి అవసరం ఉంది తదితర విషయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విలేజ్ వాటర్ బడ్జెట్ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆ ప్రణాళికలో భాగంగా గ్రామస్తులను భాగస్వాములను చేసి భూగర్భ జలాలు పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ఏ విధమైన కట్టడాలు అవసరం తదితర విషయాలను గ్రామస్తులు నుండి సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తప్పనిసరిగా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి విలేజ్ వాటర్ బడ్జెట్ ప్రణాళిక రూపకల్పన చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతల నిర్మాణాలు, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఫారంఫండ్ నిర్మాణాలు వంటి అనేక కార్యక్రమాలను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తుందన్నారు. ఈ నిర్మాణాలపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి, నీటి సంరక్షణ కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలను, ప్రజలను భాగస్వాములు చేసినప్పుడే నీటి సంరక్షణ కార్యక్రమాలు విజయవంతంగా అమలు జరుగుతాయని, సంబంధిత అధికారులు తమ బాధ్యతగా భావించి నీటి సంరక్షణ కార్యక్రమాలు వంద శాతం అమలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 33 వేల ఇంకుడు గుంతల నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం జరిగిందని, మండలానికి 1000 ఇంకుడు గుంతలు నిర్మించేలా లక్ష్యాన్ని నిర్ధేశించడంతో పాటు ఒకే రోజున జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో నమూనా ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టి ఆ గ్రామ ప్రజలకు నీటి సంరక్షణ ఆవశ్యకత, ఇంకుడు గుంత యొక్క ప్రయోజనాలను తెలియజేసేలా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలోని ప్రతి ప్రభుత్వ భవనంపై రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణం చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫారంపాండ్ నిర్మాణాల ఆవశ్యకతను, ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించి వారిని చైతన్యపరిచి ఫారంఫాండ్ నిర్మాణాలను జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. గతంలో భూగర్భ జలాలు పెరిగేలా కేంద్ర ప్రభుత్వం జలశక్తి అభియాన్ కార్యక్రమం ద్వారా అనేక నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులను కూడా భాగస్వాములను చేయడం జరిగిందని, అదే విధంగా నేడు జిల్లాలో చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాల్లో కూడా స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు సూచించారు. జిల్లాలో భూగర్భ జలాలు పెంపొందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాలు వంద శాతం అమలు జరిగే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రూపొందించిన జిల్లా, విలేజ్ వాటర్ బడ్జెట్ ప్రణాళిక గురించి రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి వెంకట బాబురావు, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించగా, ఇంకుడు గుంతల నిర్మాణాలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఫారంఎపాండ్ నిర్మాణాలు, క్యాటిల్ షేడ్స్ నిర్మాణాల గురించి డ్వామా ఇంజనీరింగ్ అధికారులు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తొలుత డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, జిల్లాలో భూగర్భ జలాలు పెరిగేలా నీటి యాజమాన్య సంస్థ ద్వారా చేపట్టనున్నట్లు ఇంకుడు గుంతల నిర్మాణాలు, రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఫారంపాండ్ నిర్మాణాలు వంటి కార్యక్రమాలపై వివరించగా, భూగర్భ జలాల శాఖ డీడీ విద్యాసాగర్ జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితులు, వాటిని పెంపొందించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సూపర్ కాప్.. తమ్ముళ్ళ కాపు

- పచ్చనేతల చేతుల్లో ఎక్సైజ్ కీలుబొమ్మ
- ఆ శాఖ నిబంధనలకు తూట్లు
- ఎమ్మార్పీకి మంగళం - సిట్టింగ్ రూమ్‌లు ఏర్పాటు
- చోద్యంచూస్తున్న ఎక్సైజ్ అధికారులు

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఎక్సైజ్ శాఖ నిన్నటి వరకు సూపర్ కాప్ ఇప్పుడు తమ్ముళ్లకు కాపు కాస్తుంది. కూటమి ప్రభుత్వం ప్రైవేటు మద్యం షాపులు తీసుకువచ్చింది. అక్రమ మార్గాలు సామదాన దండోపాయాలతో దుకాణాలను చేజిక్కించుకున్న తమ్ముళ్లు వాటి నిర్వహణలో ఎక్సైజ్ శాఖ నిబంధనలు గాలికి వదిలేశారు. అనుమతులతో తమకు పనిలేదన్నట్లుగా ప్రతి దుకాణానికి అనుబంధంగా సిట్టింగ్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీ ధరలతో మద్యం అమ్మకాలకు మంగళం పలికారు. పచ్చనేతల వికారపు చేష్టలను ఎక్సైజ్ అధికారుల చేష్టలుడిగి చూస్తున్నారు. జిల్లాలో ఎక్సైజ్ శాఖ డమ్మీగా మారింది. టీడీపీ నేతలు, అక్రమాలకు, దోపిడికి, చట్టవిరుద్ధ చర్యలకు మాత్రం కాపుకాస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పచ్చనేతలు చెప్పిందే చేసేది నిబంధనలు అన్నట్లుగా మారిపోయాయి. కూటమి ప్రభుత్వం తెచ్చిన ప్రైవేటు మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ నిబంధనలకు తూట్లు పొడిచారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు. ఎమ్మార్పీకి మంగళం పాడటంతో పాటుగా దుకాణాలకు అనుబంధంగా సిట్టింగ్ రూమ్‌లు ఏర్పాటు ఫూటుగా మద్యం తాగిస్తున్నారు. కొన్ని చోట్ల దుకాణాల వద్ద బహిర్గంతంగా మద్యం సేవిస్తున్నారు. అక్రమాలను కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ శాఖ కనీస చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. జిల్లాలో 171 ప్రైవేటు మద్యం దుకాణాల ఏర్పాటుకు అనుమతులు మంజూరయ్యాయి. దుకాణాలు ఏర్పాటు చేసిననాటి నుంచే అధిక శాతం మంది వ్యాపారులు నిబంధనలకు తూట్లు పొడిగి ఎమ్మార్పీ ధరల నుంచి రూ.10 నుంచి రూ.15లు వరకు వసూళ్లు చేస్తున్నారు. గతంలో ప్రతి దుకాణం వద్ద ఎక్సైజ్ అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉండేవి. దీంతో నిబంధనల అతిక్రమణలకు ఫిర్యాదులు దారులు ఫోన్ చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. నూతన మద్యం పాలసీ నిబంధనల మేరకు సిట్టింగ్ రూమ్‌లు అనుమతులు లేవు. దుకాణాల్లో మద్యం కొనుగోలు చేసి తమ వెంట తీసుకెళ్లాలే తప్ప అక్కడ తాగడానికి వీలులేదు. ఇలా అయితే వ్యాపారం సాగదని భావించిన వ్యాపారులు నిబంధనలు తోసి రాలేసి సిట్టింగ్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి 10.30 గంటల వరకు మద్యం యధేచ్చగా కొనసాగడంతో బార్లకు పోయే వాళ్లు కనిపించడం లేదు. బార్లలో వాళ్లు కూడా ఇక మీదనే మద్యాన్ని వైన్ షాపు ధరలకు అమ్మితే మాకు లాభసాటిగా రాదని వారు వాపోతున్నారు. బార్ల వారు చేసేదేమి లేక ఫుడ్ ఐటమ్స్‌ను పెంచుకుంటున్నారు. వాటిల్లో అయినా ఎలాగోలా వచ్చే ఏడాది ఆగష్టు వరకు బార్ల లైసెన్సు ఫీజు ఉంది కాబట్టి అప్పటి దాక నెట్టుకుంటామని బార్ల వారు వాపోతున్నారు. మద్యం షాపుల యజమానులు ఇప్పటికే గ్రామాల్లో బెల్టు షాపులకు తెర లేపారు. ఒంగోలుకు కూతవేటు దూరంలో పెళ్లూరులో బెల్టుషాపు పెట్టుకోవడానికి రూ.2లక్షలు ఒక వైన్‌షాపు అతను డిమాండ్ చేసినట్లు సమాచారం. పల్లెల్లో కూడా బెల్టు షాపులు విచ్చలవిడిగా ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో బెల్టు షాపుకు రూ.10వేలు డిపాజిట్ చేయాలని వైన్ షాపుల వారు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. నిబంధనలను వ్యాపారులు యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడం వెనుక అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు, వ్యాపారులతో కుదుర్చున్న లోపకారి ఒప్పందాలే కారణమని ఆరోపణలు వినిస్తున్నాయి. దీంతో అక్రమ వ్యాపారం మూడు బీరు, ఆరు క్వాటర్ల చందంగా జోరుగా సాగుతుంది. ఈ విషయంపై ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా నిబంధనలను పక్కాగా అమలు చేస్తున్నామని అంటున్నారు.ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామంటున్నారు.



# టిడిపి సభ్యత్వం ఉందంటే ఒక ధైర్యం, ఒక భరోసా

- టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉందంటే ఒక ధైర్యం, ఒక భరోసా ఉంటుందని, పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆ భరోసా ఉంటుందని దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. గురువారం దర్శిలోని ఎల్‌పీ రోడ్డులోని గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద ఏర్పాటు చేసిన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ ఈనెల 26న తిరిగి సభ్యత్వానికి శ్రీకారం చుట్టడం ఒక శుభపరిణామమని, ఆంధ్ర రాష్ట్రంలో మన తెలుగుదేశం పార్టీ మిత్ర పక్షాలకు కలిపి ప్రజలు అధికారాన్ని ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో మన కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ముందుకు వెళ్తున్న ఈ తరుణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవడం శుభపరిణామం. అయితే ప్రతి కార్యకర్త చెల్లించిన రుసుము మొత్తం తిరిగి కార్యకర్తలకు లబ్ధి చేకూరే విధంగా మన యువ నేత నారా లోకేష్ సరికొత్తగా ఆలోచించి ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. చనిపోయిన ప్రతి ఒక్కరికి గతంలో రెండు లక్షల ఇన్సూరెన్స్ చెల్లించేవారని, అయితే దానిని రూ.5లక్షలకు పెంచడం ఒక భరోసాగా చెప్పవచ్చని, అంతే కాక మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు తక్షణ సహాయం కూడా అందిస్తున్నారు. టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఈనెల 26న ప్రారంభమవుతుందని, దీనిని విజయవంతం చేయాలన్నారు. ప్రతి రెండేళ్లకు ఒక సారి సభ్యత్వ నమోదు, పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా ప్రతి క్రియాశీలక సభ్యుడికి ప్రమాద భీమాను వర్తింపచేయనున్నారు.






### సీఎంరిలీఫ్ చెక్కులు పంపిణీ :

దర్శి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చవలం సీతారామయ్య రూ.2లక్షలు, పోకూరి నాగపావని రూ.35,538, బేతంశెట్టి శివ రూ.30,786, మొత్తం రూ.2,66,324 చెక్కులను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, నారపుశెట్టి పాపారావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్స్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వైసీపీలో నెంబరు -2 ఆయనే

- గేమ్ మారింది - పార్టీలో చెవిరెడ్డికి పెరుగుతున్న ప్రధాన్యం
- 2029 నాటికి కీ రోల్

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైసీపీలో రాజకీయాలు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. ఓడలు బండ్లు అవుతున్నాయి.. బండ్లు ఓడలవుతున్నాయి. కాలం కలిసివస్తే అందరూ ఎక్కుతుంటారు. కాలం కలిసిరాకపోతే కిందకు పడిపోతుంటారు. కొందరు రాజకీయ నాయకులు పైకే సాధించాలన్న పట్టుదల ఉంటే ఏ స్థాయికైనా ఎదగవచ్చిని నిరూపించుకుంటుంటారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, ఒంగోలు వైసీపీ పార్లమెంటు పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నిరూపించుకుంటున్నారు. వైసీపీలో రోజురోజుకు చెవిరెడ్డి అత్యంత కీలకమైన నాయకుడిగా ఎదుగుతున్నాడు. మామూలుగా వైసీపీలో ఎవరికైనా జగన్‌తో మాత్రమే అనుబంధం ఉంటుంది. కాని చెవిరెడ్డికి మాత్రం వైఎస్ కుటుంబ సభ్యుల అభిమానం కూడా ఉంది. పార్టీలో చెవిరెడ్డి ఎదుగుదల చాలా మందికి అసూయకలిగిందని అంటున్నారు. చెవిరెడ్డి ఒక్కో మెట్టు ఎక్కుతూ వైసీపీలో నెంబరు- 2 పొజిషన్‌కు చేరుకున్నారని ఇప్పుడు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. చెవిరెడ్డి రాజకీయ ప్రస్థానంపై వైసీపీ వాళ్లే అసూయ పడుతున్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నెంబరు -2 ఎవరంటే వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి పేర్లు ఎక్కువగా వినిపించేవి. అయితే పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చాకా ఇంకా చెప్పాలంటే ఈ ఏడాది జరిగిన ఎన్నికల ముందు నుంచి పార్టీలో చెవిరెడ్డి ప్రయార్టీ భాగా పెరుగుతూ వస్తుంది. అందుకు చెవిరెడ్డి తన కుమారుడికి చంద్రగిరి వైసీపీ అసెంబ్లీ సీటుతో పాటు తనకు ఒంగోలు ఎంపీ సీటు కూడా దక్కించుకున్నారు. ఇప్పుడు పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చాక వైసీపీలో అత్యంత కీలకమైన నేతగా ఎదగడంతో పాటు జగన్‌కు మరింత కావాల్సిన నేతగా ఎదగాలని అనుకుంటున్నారు. ఏదీ ఏమైనా వచ్చే ఎన్నికల నాటికి వైసీపీలో చెవిరెడ్డి అత్యంత బలమైన నేతగా నెంబరు -2 పొజిషన్‌లో ఉంటారని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తుంది.

## వివాదంలో ఉన్న దళిత భూములను పరిశీలించిన తహశీల్దార్



**మార్కాపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
పట్టణ పరిధిలో వివాదంలో ఉన్న దళిత భూములను మార్కాపురం తహశీల్దార్ చిరంజీవిశుక్రవారం సందర్శించి పరిశీలించారు . డిప్రెషన్ క్లాస్ షరతులు గల భూముల్లో సాగు రైతుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే నెంబరు 1475 ఉన్న 41.50 ఎకరాల భూమిని ఈ సందర్భంగా ఆయన సర్వే చేయించి వేముల సరిహద్దు రైతులకు నోటీసులు అందజేసి వారి నుండి స్టేట్మెంట్లను రికార్డు చేసుకుని తీసుకున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వద్ద జరిగే విచారణకు ఇరు వర్గాల వారు హాజరు కావాలని తహశీల్దార్ చిరంజీవి ఆదేశించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి

### - అతిగా ఆశపడి మోసపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దు

### - ఎస్సై సుదర్శన్‌యాదవ్



**అర్ధవీడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
అర్ధవీడు మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎస్సై సుదర్శన్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల సైబర్ నేరాలు అధికమయ్యాయని, ప్రజలు మోసపోతున్నారని అన్నారు. ఓటీపీ మోసాలతో పాటు మీరు బంపర్ డ్రా గెలుచుకున్నారని, బహుమతులు గెలుచుకున్నారని వాట్సాప్‌లో వస్తున్న మెసేజ్‌లను చూసి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవల పెట్టుబడుల పేరుతో ప్రముఖ కంపెనీల పేర్లను అడ్డం పెట్టుకుని మోసం చేస్తున్నారని టెలిగ్రామ్ ఛానెల్స్ లో పెట్టుబడి పెడితే పెట్టిన పెట్టుబడి కన్నా అధిక మొత్తంలో లాభాలు పొందవచ్చని ఆశ చూపిస్తూ వారిని మోసం చేస్తున్నారని హెచ్చరించారు. అలానే అపరిచిత యాప్ లింక్‌లు, ఆధార్ అప్‌డేట్ వంటి మోసాలు జరుగుతున్నాయన్నారు. కాబట్టి ప్రజలు సైబర్ నేరాల భారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. అలానే ఉద్యోగాలు ఇప్పిస్తామని జరుగుతున్న మోసాలను దృష్టిలో ఉంచుకుని ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలు సమయస్ఫూర్తిగా వ్యవహరించాలని ఎస్సై సుదర్శన్ యాదవ్ ప్రజలకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల భారిన పడితే 1930 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాల్సిందిగా చెప్పారు.

## నిరసన ధ్వనులు మీ చెవులకు సోకవా

### - అధికారుల తీరుపై మండిపడ్డ ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు రజాక్



**మార్కాపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
అకారణంగా విధుల నుండి తొలగించిన 21మంది మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే దీక్షలు శుక్రవారం 11వ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమానికి సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ నాయకత్వం వహించగా ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రాజక్ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయం కోసం కార్మికులు చేస్తున్న దీక్షలు అధికారులు పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం అని అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద టెంటు వేసుకొని రిలేదీక్షలు చేస్తూ న్యాయం కోసం నినదిస్తుంటే వారి నిరసన ధన్వులు అధికారుల చెవులకు సోకడం లేదా అని ప్రశ్నించారు. 25 సంవత్సరాలుగా కార్మికులు పని చేస్తుంటే కూటమి నాయకులు అధికారులు కుమ్మక్కై వారి బతుకులను రోడ్ల పాలు చేశారని, కార్మిక చట్టాల నియమ నిబంధనలను ఏ మాత్రం పాటించకుండా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సొంత వ్యవహారంతో విధులు నుండి తొలగించి తమాషా చూస్తున్నారని కార్మిక లోకం సహించదని అన్నారు. తక్షణమే కార్మికులను విధులలోనికి తీసుకోకపోతే సమస్యను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, ఎంపీజే జిల్లా ఉపాధ్యక్షులు షేక్ కాశీం, పట్టణ అధ్యక్షుడు నాగూర్ మీరావలి, మున్సిపాల్ నాయకులు కే.సుబ్బరాయుడు, హరిఇమాం, షబ్బీర్, అబ్దుల్ సలాం, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో సైబర్ క్రైమ్‌పై వ్యాసరచన పోటీలు



**మార్కాపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా హాజరై పోలీసు అమర వీరుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం రోల్ ఆఫ్ యూత్ ఇన్ ప్రివెన్షన్ ఆఫ్ సైబర్ క్రైమ్ అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 50 మంది ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి షటిల్ పోటీలకు ఎంపికైన వాసవి విద్యార్థులు



**మార్కాపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
చీరాలలో జరిగినటువంటి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాట్మింటన్ అండర్-14 విభాగంలో స్థానిక శ్రీ వాసవి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సీహెచ్ హేమలత, హరితసాయి, వర్షిత, దివ్యలను పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ కే.రంగయ్య, ఏవో కే.రంజిత్ కుమార్‌లు అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించి వారిలోని ప్రతిభను వెలికి తీసి రాష్ట్రస్థాయికి తీసుకెళ్లిన పీఈటీలు ఆంజనేయులు లాజర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జార్జి కళాశాలలో ఘనంగా ఆగమన వేడుకలు



**మార్కాపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థుల ఆగమన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రెటరీ అడ్వకేట్, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు అంటే పుస్తకాలు మాత్రమే కాదని, సంస్కారం గౌరవ మర్యాదలు నేర్చుకోవడం అని అన్నారు. సమాజం పట్ల బాధ్యతను అలవర్చుకుని కష్టపడే నైజాన్ని పెంపొందించుకుని తల్లిదండ్రుల గురువుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజబాబు, అకాడమిక్ డీన్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



**రాచర్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన రాచర్ల బస్టాండ్‌లో రాచర్ల వెంకట రమణ అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండటంతో అతనిపై కేసు నమోదు చేశామని రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు తెలిపారు. గురువారం రాత్రి బస్టాండ్‌లోని అతని దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు తమకు సమాచారమందడంతో తమ సిబ్బందితోకలిసి దాడులు నిర్వహించి తమ దాడుల్లో మద్యం బాటిళ్లు లభించాయని దీంతో బాటిళ్లు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మినా, తయారు చేసినా అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని కేసు కూడా నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## బెల్ట్‌షాపుపై ఎక్సైజ్ ఎస్సై దాడులు

### - 20 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం.. ఒకరు అరెస్ట్



**కంభం, అక్టోబర్ 25 ప్రభాతవార్త**
మండలంలోని చిన్నకంభం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపుపై ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎస్సై కొండారెడ్డి దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో పి తిరుపతయ్య అను వ్యక్తి నుండి 20 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని అతనిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా అక్రమంగా మద్యం తరలించినా వెంటనే ప్రొహిబిషన్, ఎక్సైజ్ వారికి సమాచారమందించాలని కోరారు. సమాచారమందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రాచర్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త**
సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆకవీడు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డా॥ జి కరుణ అన్నారు. మండలంలోని చోళ్ళవీడు గ్రామంలో శుక్రవారం వైద్యసిబ్బంది ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించగా ఆమె పాల్గొన్నారు. గ్రామాల్లో పర్యటించి గ్రామంలో ఎవరైనా వ్యాధులకు వ్యాధులకు గురైన వారు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మెడికల్ క్యాంపు నిర్వహించి ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా జ్వరం తదితర వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడు వ్యాధులను దూరం చేసుకోవచ్చని అన్నారు. మనం శుభ్రంగా ఉంటూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గృహాల్లో కానీ గృహ పరిసరాలలో కానీ మురుగునీరు లేకుండా చూసుకోవాలని తెలిపారు. మురుగు ఉన్న ప్రదేశాల్లో లార్వాను గుర్తించి ఎబెట్‌తో పిచికారి చేయించారు. రెండు వారాలు దగ్గు వస్తే కళ్ళే పరీక్ష చేయించుకోవాలని ప్రలకు సూచించారు. వైద్యసిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తుంటారని ఎలాంటి చిన్న వ్యాధులు సోకినా వెంటనే పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కె విజయ్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ కెవిటివి అంజనాదేవీ, ఎంఎల్ఎఫ్ కె కోటేశ్వరరావు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగభూషణం, ఏఎన్ఎం కె మహాలక్ష్మీ, ఆశా వర్కర్లు విశ్రాంతమ్మ, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి : ఎస్సై కోటేశ్వరరావు



**రాచర్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త**
రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గిద్దలూరు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రాచర్ల యువకులచేతఆయన రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. మీరు ఇచ్చిన రక్తం వల్ల ఎందరికో ప్రాణదానం చేసినవారవుతారని అన్నారు. రక్తదానం చేయడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని సమాజానికి కూడా మేలు చేసినవారవుతారని అన్నారు. భవిష్యత్తులో యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్టీ తాహెర్ బాష, సొంటం కళ్యాణ్ రెడ్డి, పంక మాధవ్, ఎంవి సాయిపవన్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

### - 25 శాతం రాయితీతో రైతులకు శనగ విత్తనాలు పంపిణీ



**గిద్దలూరు రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త**
రైతుల సంక్షేమమే ఎన్డీయే కూటమి లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో గిద్దలూరు నియోజకవర్గంలో రైతులు అత్యధికంగా శనగపంటలు సాగుచేస్తుంటారని అన్నారు. వారి అవసరతను గుర్తించి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులకు ఎటువంటి కొరత లేకుండా నియోజకవర్గంలో 6800క్వింటాల శనగ విత్తనాలు రైతులకు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశారని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వం 25 శాతం రాయితీతో అందించే శనగవిత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడి బాలాజీ నాయక్, మండల ఏపిఓలు గిద్దలూరు జెడ్‌పిటిసి బుడతా మధుసూధన్ రావు, మున్సిపల్ ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంచేసి సమాజంపట్ల బాధ్యతగా ఉండాలి




**గిద్దలూరు రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త**
ప్రతిఒక్కరు రక్తదానం చేసి సమాజంపట్ల బాధ్యతగా ఉండాలని గిద్దలూరు శాసనసభ్యులు సోదరుడు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం గిద్దలూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో గిద్దలూరు అర్బన్ సిఐ కె సురేష్, గిద్దలూరు రూరల్ సిఐ జె రామకోటయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన అత్యవసర సమయాల్లో ఇతరులకు రక్తం ఉపయోగపడుతుందని తద్వారా వారి ప్రాణాలు కాపాడే గొప్ప అవకాశం ఉంటుందని తెలిపారు. గిద్దలూరు ఏఎస్సై షేక్ జిలాని, ఆయన కుమారుడు జావెద్‌లు ఇరువురితోపాటు సుమారు 100మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగరపంచాయితీ ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జెడ్‌పిటిసి మధుసూధన్ రావు, గిద్దలూరు మండల టిడిపి అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, నాయకులు చిన్నశ్రీను, చేరెడ్డి జయరాంరెడ్డి, అరిగెల వీరనారాయణ, బిజెపి నాయకులు అపిశెట్టి శేఖర్, గిద్దలూరు అర్బన్, రూరల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన గిద్దలూరు పాత్రికేయులు



**గిద్దలూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త**
పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరంలో గిద్దలూరు ప్రెస్‌క్లబ్ తరపున పాత్రికేయులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్, రూరల్ సిఐ రామకోటయ్యలు మాట్లాడుతూ పాత్రికేయులు రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనయమని సేవా దృక్పథంతో స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ఆదర్శప్రాయులుగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పాత్రికేయులు జగన్నాధ్ రెడ్డి, మోహన్ బాబు, ఆచారి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడు మృతి



**గిద్దలూరు రూరల్, అక్టోబరు 25 ప్రభాతవార్త**
ఈనెల 23వ తేదీ సాయంత్రం ఆడుకోవాడానికి వెళ్ళి తప్పిపోయిన బాలుడు మృతిచెందాడు. పట్టణంలోని నల్లబండ బజారుకు ప్రాంతానికి చెందిన మహబూబ్ బాష కుమారుడు పఠాన్ హుస్సేన్ ఖాన్ 9వ తరగతి చదువుతున్నాడు. బాలుడి మృతదేహం శుక్రవారం ఉదయం సెయింట్ పాల్స్ బిఈడి కళాశాల వెనుక కొండపై గుంతలో లభ్యమైంది. సంఘటనపై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సత్సంగ శిక్షణ కార్యక్రమం



**మద్దిపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
మండల పరిధిలోని మల్లవరం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆవరణంలో విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత వారి ఆధ్వర్యంలో సత్సంగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు సోమా సుబ్బారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులు పాటు మద్దిపాడు మండలం మల్లవరం వెంకటేశ్వరస్వామి దేవాలయం కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు దేశభక్త గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులు ఈనెల 26,27వ తేదీన నిర్వహించినట్లు తెలిపారు. శిక్షణ తరగతులను మహిళలకు బ్రాహ్మణ అన్నదాన కళ్యాణ మండపం నందు, పురుషులకు ఆర్యవైశ్య అన్నదాన కళ్యాణ మండపం నందు వేర్వేరుగా నిర్వహించినట్లు కేవలం ఈ కార్యక్రమం హిందూ ధర్మబలోపేతం కొరకు కాగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పత్రికా పూర్వకంగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సత్సంగ ప్రముఖులు సోమ సుబ్బారావు, కార్యదర్శి ఇనమనమెల్లూరి సీతారామయ్య, సహకార దర్శిఈమని బలరాము, వేమూరి పెరుమాళ్, బోయపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి టీడీపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

**గిద్దలూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గంలో నేటి నుండి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలుగుదేశం పార్టీ కార్యాలయ వర్గం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వాట్సాప్‌లో 9134100009 లేదా 9053419999 నంబర్ ద్వారా లేదా టెలిగ్రామ్‌లో మై టిడిపి బాట్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కావునా నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల నాయకులు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్చార్జ్‌లు అందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని తమతమ పరిధిలో అత్యధిక సభ్యత్వాలను నమోదు చేయించాలని కోరారు.

## రీ సర్వే సమస్యలుపై 60 అర్జీలు



**సింగరాయకొండ,అక్టోబర్ 25,ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే పూర్తయిన గ్రామాలలో భూ సమస్యలు పరిష్కరించడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం శానంపూడి గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ టి.రవి ముఖ్యఅతిధిగా విచ్చేసి ఈ కార యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీ సర్వేలో జరిగిన తప్పులను సవరించేందుకు 60 అర్జీలను ప్రజలు సమర్పించినట్లు తెలిపారు. వీటిలో జాయింట్ ఎస్పీఎంలు 8,విస్తీర్ణ సమస్యలు 6,ఆధార్ మరియు మొబైల్ నెంబర్ సవరణ కోసం 1,మ్యూటేషన్ కోసం 42,క్యాస్ట్ సవరణ 1,డబల్ ఖాతా 1,వర్గీకరణ సమస్య 1 ఈ సమస్యలపై అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. వీటిని పూర్తిస్థాయిలో పరిశీలించి 15 రోజుల్లోపు వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్,గ్రామ రెవెన్యూ అధికారులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణ మండపం నిర్మాణం శంకుస్థాపన

**సింగరాయకొండ,అక్టోబర్ 25,ప్రభాతవార్త**
దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలో శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి శనివారం ఉదయం 8 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఛైర్మన్ పి.మాధవరావు ,ఈఓ కృష్ణవేణి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## పోలీసు అమరవీరుల వారోత్సవాలు



**పెద్దారవీడు,అక్టోబర్ 25,ప్రభాతవార్త**
పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శనివారం పెద్దారవీడు ఎస్సై పి.అనీల్‌కుమార్ దేవరాజు గట్టు వద్ద గల కిట్స్ కాలేజీ నందు విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణలో యువత యొక్క పాత్ర నివారణ చర్యల గురించి ఎస్సే రైటింగ్ మరియు ఎలాక్యూషన్ పోటీలు నిర్వహించడమైనది. అంతేకాకుండా ఓపెన్ హౌస్‌లో భాగంగా కిట్స్ కాలేజీ విద్యార్థిని ,విద్యార్థులకు పోలీస్‌స్టేషన్ మరియు పోలీసు విధులు గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది.

## అధిక కట్నం ఇవ్వాలంటూ బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

**రాచర్ల, అక్టోబరు 25 ప్రభాతవార్త**
అధిక కట్నం ఇవ్వాలంటూ బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి కోటేశ్వరరావు తెలిపారు. కంభం మండలం మదారుపల్లి గ్రామానికి చెందిన కాకర్ల ఈశ్వరయ్య రాచర్ల మండలం గౌతవరం గ్రామానికి చెందిన దూదేకుల నాగూర్ బీతో వివాహం కొరకు 2024మే12వ తేదీన మంతనాలు జరుపుకున్నారు. ఆ సమయంలో నాగూర్ బీ వారు 8లక్షల కట్నం 10తులాల బంగారు ఇచ్చేందుకు ఒప్పుకోవడంతో పెళ్ళి కుదిరింది. ఇది జరిగిన వెంటనే నాగూర్ బీ ఈశ్వరయ్య ఇద్దరూ తరచూ ఫోన్‌లో మాట్లాడుకోవడం ప్రారంభించారు. పెళ్ళికూడా త్వరలో జరగవలసి ఉంది ఇంతలో ఈశ్వరయ్యకు అతని కుటుంబ సభ్యులకు ఎవరో సమాచారమందించి అధిక కట్నం ఇస్తారు, అధిక బంగారు ఇస్తారని ఆశ చూడపంతో వారి మాటలు విన్న ఈశ్వరయ్య వారి కుటుంబ సభ్యులు మస్తానయ్య కాసులు అందరూ ఈ విషయంలో తలదూర్చారు. ఇదే అదునుగా భావించిన ఈశ్వరయ్య ఫోన్‌లోనాగూర్‌బీని అధికకట్నం,బంగారు కావాలంటూ ఒత్తిడిచేయడం బయటి వాళ్ళు ఇస్తామంటున్నారు మీరు ఎందుకు ఇవ్వరూ అంటూ బెదిరించడం బూతులు తిట్టడం చేయడం మొదలుపెట్టాడు దీంతో నాగూర్ బీ వారి కుటుంబీకులు రాచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వారి ఫిర్యాదు మేరకు ఈశ్వరయ్య, మస్తానయ్య కాసులులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

### కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు ఈశ్వరయ్యపై కేసు నమోదు

అదనపు కట్నం కావాలంటూ బెదిరించిన విషయంలో విచారణ నిమిత్తం పిలిపించిన ఈశ్వరయ్యపై మరో కేసు నమోదు చేసినట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. కట్నం విషయంలో వేధించాడని నాగూర్ బీ కుటుంబీకులు ఫిర్యాదు చేయగా ఆ విషయంపై విచారించేందుకు ఈశ్వరయ్యను స్టేషన్‌కు పిలిపించడం జరిగిందని అయితే ఈశ్వరయ్య స్టేషన్‌కు వచ్చిన తర్వాత బాత్‌రూం వెళ్ళి వస్తానని లోనకు వెళ్ళి క్లీనింగ్ ఆయిల్ సేవించి బయటకు వచ్చి వాంతికి చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఏం జరిగిందని ప్రశ్నిస్తే ఆత్మహత్య చేసుకునేందుకు క్లీనింగ్ ఆయిల్ తాగానని చెప్పడం జరిగిందని ఈ సంఘటనకు సంబంధించి ఈశ్వరయ్య కుటుంబీకులకు సమాచారమందించి వారి ద్వారా గిద్దలూరు వైద్యశాలకు చికిత్సల నిమిత్తం పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కేసుకు సంబంధించి కానిస్టేబుల్ భూదేవి ఫిర్యాదు మేరకు ఈశ్వరయ్యపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## పేద విద్యార్థులకు సేఫ్టి డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి వితరణ



**పెద్దదోర్నాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
సూదిని మూటగట్టి సూరులో పెట్టిన దూసుకు వస్తూనే ఉంటుందని అలానే సహాయం చేసే చేతులు ముడుచుకొని ఉండవని నిరూపించాడు ఓ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి. తన సొంత నిధులు రూ.40వేల రూపాయలు వెచ్చించి 100 మంది పేద విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు, బ్రష్‌లు, వాటర్ బాటిల్ పంపిణీ చేశాడు. మండలంలోని కొత్తూరు, తిమ్మాపురం గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉండే పేద విద్యార్థులకు ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ అధ్యక్షతన డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి పంపిణీ చేయడం పలువురు ప్రశంసిస్తున్నారు. డ్రైవింగ్ చేసి కష్టార్జితంగా సంపాదించుకున్న సొంత నిధులు పేద విద్యార్థులను ఆదుకున్న డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలిని అందించారు. అనంతరం విద్యార్థులకు భోజనం సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు కోటి నతానియల్, రెహనా బేగం, రాము నాయక్, సేఫ్టి డ్రైవర్స్ యూనియన్ సభ్యులు భాష, దాసు, సర్దార్, విజయ్ ఇబ్రహీం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి



**వెలిగండ్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
బాల్య వివాహాలు అరికట్టాలని శుక్రవారం మోటుపల్లి అంగన్‌వాడీ ఒకటో సెంటర్‌లో సూపర్‌వైజర్ కృష్ణకుమారి అధ్యక్షతన పి.ఎన్‌వరం సెక్టార్ సమావేశంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎంఈఓ రామిరెడ్డి, ఎస్సై కే.మధుసూదన్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో తక్కువ వయసులో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని ఒక వేళ జరిగిన అధికారుల దృష్టికి తీసుకురావాలని వారన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా గ్రామాల్లో పిల్లలకు, పెద్దలకి సూచనలు, సలహాలు ఇవ్వాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధులు వచ్చిన ప్రభుత్వం ఆసుపత్రికి అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్స్, ఏఎన్ఎంల ద్వారా వెంటనే తెలియపరిచి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## నేడు టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**యర్రగొండపాలెం,అక్టోబర్25,ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరగుతుందని యర్రగొండపాలెం తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు ఒక ప్రకటణలో తెలిపారు.ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొంటారని కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## ఫిజియోథెరపి సెంటర్‌కు కుర్చీలు బహుకరణ



**కొరిశపాడు , అక్టోబరు 25 , ప్రభాతవార్త**
మేదరమెట్ల యానాదికాలనీలోగల ఎంపిపి స్కూల్‌లోని భవిత ఫిజియోథెరపి సెంటర్‌కు చిలకలూరిపేటకు చెందిన కె. అనిల్‌కుమార్ 15 కుర్చీలు శుక్రవారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బి.వీరరాఘవయ్య, హెచ్‌ఎం అజయ్ కుమార్,ఫిజియోథెరపిస్ట్ ఇందిరా ప్రియదర్శిని, పివి కొండయ్య, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**అద్దంకి , అక్టోబరు 25 , ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ, ఉమ్మడి ప్రకాశం జిల్లా అంధత్వనివారణ సంస్థ, శంకర నేత్రాలయం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనలో ఉచిత నేత్ర వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి వచ్చిన కంటి సమస్యలున్న 40 మందిని పరీక్షించి, శుక్లము ఆపరేషన్ అవసరమైన 20మందిని పెదకాకాని శంకర నేత్రాలయమునకు తరలించారు. గత నెలలో శుక్లము ఆపరేషన్ చేయించుకొన్నవారికి కొత్త కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకర్, సహాయ కార్యదర్శి అళహరి హరి ప్రసాద్, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సహాయ గవర్నర్ షేక్ మహ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, కాకర్ల వెంకటేశ్వర్లు, చామర్తి గురుశేఖర్, ఆప్తమాలజిస్ట్ ఉమాదేవి, శంకర నేత్రాలయ ప్రతినిధి సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అద్దంకి పట్టణ విద్యుత్ సరఫరా నిలిపివేత

**అద్దంకి , అక్టోబరు 25 , ప్రభాతవార్త**
అద్దంకి సౌత్ సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం 26.10.2024 శనివారం ఉదయం 8గంటల నుండి 12 గంటల వరకు దక్షిణ అద్దంకి, నాగులపాడు, వెలమూరిపాడు, మరియు జార్లపాలెంకి విద్యుత్ సరఫరా అంతరాయము కలుగునని అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజావేదికకు హాజరైన మంత్రి గొట్టిపాటి



**బల్లికురవ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ప్రజల నుండి వెల్లువెత్తిన వినతులు ఆయన స్వీకరించారు. గత ప్రభుత్వంలో పింఛన్ల తొలగింపుపై మంత్రికి ఫిర్యాదులు అందాయి. అర్జీదారుల సమస్యలను వెంటనే మంత్ర వెంటనే పరిష్కరించారు. పరిష్కారం దిశగా సంబంధిత అధికారులకు ఫోన్‌లోనే ఆదేశాలు అందజేశారు. వైసీపీ నేతల అరాచకాలపైనే అధిక భాగం ఫిర్యాదులు అందాయి. ప్రజా వేదికలో ఫిర్యాదుదారులందరికి రక్షణ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజా వేదికలోనే ఎక్కువ సమస్యలు పరిష్కారం కావడంతో అర్జీదారులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆధార్ నమోదు కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీఓ



**బల్లికురవ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు గ్రామంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీఓ కుసుమకుమారి పరిశీలించారు. సిబ్బందిని అడిగి నమోదు ప్రక్రియ కొనసాగుతున్న తీరును తెలుసుకున్నారు. కేంద్రానికి వచ్చే ప్రజలకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా నమోదు ప్రక్రియ కొనసాగాలని సిబ్బందికి సూచించారు.

## ఎమ్మెల్యే ఏలూరి ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

- పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు
- అధికారుల సమక్షంలో ప్రజాదర్బార్
- కిక్కిరిసిన ఏలూరి క్యాంపు కార్యాలయం
- ప్రజల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం : ఏలూరి



**మార్టూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పర్చూరు ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. ఉదయం 9గంటలకే ప్రజలు పెద్ద ఎత్తున క్యాంపు కార్యాలయం చేరుకున్నారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో మమేకమై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్వయంగా అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో ఆయా సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే కొన్ని సమస్యలను ఏలూరి పరిష్కరించారు. పలు సమస్యలను యుద్ధప్రాతిపదిక పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా రెవెన్యూ, రహదారులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, మంచినీటి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. గత ఐదేళ్ల పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలు ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి వచ్చాయి. పెండింగ్ సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేసేలా అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్‌కో, హార్టికల్చర్, అగ్రికల్చర్, లోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో గత ఐదేళ్ల అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కూటమి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రజలు ఎదుర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించి వంద రోజుల్లోనే ప్రజాభిమానాన్ని చూరగొన్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి కోసం పాటుపడతామన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గాన్ని పారిశ్రామిక ప్రాంతంగా మారుస్తామన్నారు. పరిశ్రమలకు నియోజకవర్గ అనుకూలంగా ఉందని వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామిక రంగంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు. చిన్నగంజాం మండలం మోటుపల్లి సముద్రమార్గ రవాణాకు అనుకూలమని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని మోటుపల్లి సముద్ర తీరాన్ని త్వరలో అధికారులు వచ్చి పరిశీలిస్తారన్నారు. సముద్రం రవాణా ద్వారా మోటుపల్లి ప్రాంతం అన్ని రకాల అభివృద్ధి చెందుతుందన్నారు. పెట్టుబడి తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని, నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం నిరంతరం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు భాగస్వామ్యంతో పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామన్నారు. ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండేందుకు ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను అమలు దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గ్లోరియా, ఆరు మండలాల తహశీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పీఆర్,ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్‌కో, డీఈలు, ఏఈలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామసభతో భూ సమస్యలు పరిష్కారం




**చిన్నగంజాం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
మండలంలోని చింతగుంపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో భూ సంబంధిత సమస్యలపై 36 వినతులు వచ్చాయని రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో సర్వే పూర్తయిన గ్రామాల్లో వివిధ భూ సమస్యలపై రైతులతో గ్రామ సభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ భూ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీతో పాటు ఇన్‌ఛార్జీ ఆర్ఐ నాగేశ్వరరావు, వీఆర్వోలు పి.నాగరాజురెడ్డి, ఆమంచి సత్యం, వీఆర్ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**– ఎంపీడీఓ కుసుమకుమారి**



**బల్లికురవ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రజలంతా తమ వంతు బాధ్యతను గుర్తించి, వ్యవహరించిన రోజున, ప్రభుత్వ ఆశయం పూర్తి స్థాయిలో విజయవంతం అవుతుందని, అదే విధంగా బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసిన వారు అవుతారని ఎంపీడీఓ కుసుమకుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిరోధక చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. చిన్న వయసులోనే వివాహాలు చేయటం వల్ల బాలికల భవిష్యత్తు తల్లిదండ్రులే చితిమి వేసిన వారు అవుతారన్నారు. సీడీపీఓ సుధా మాట్లాడుతూ బాలికల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొత్త చట్టాలను రూపొందిస్తూ వారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారికి బాసటగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం ఆశయం సిద్ధించాలంటే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలంతా బాలికల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడాలన్నారు. అక్షరంతోనే బాలికల అభివృద్ధి సాధ్యమని శాస్త్ర సాంకేతిక రంగాల్లో బాలికలు అగ్రగామిగా నిలుస్తున్నారని , వీరిని ప్రోత్సహించడం తమ వంతు బాధ్యతగా గుర్తెరిగి వారి అభివృద్ధికి తల్లిదండ్రులే బాసటగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షత వహించగా, అంగన్‌వాడీ కార్యకర్తలు, పొదుపు సంఘాల మహిళలు, వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రసంగించారు.

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో హడ్కో చైర్మన్ భేటీ



**బల్లికురవ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో శుక్రవారం సచివాలయంలో హడ్కో చైర్మన్ సంజయ్ కుల్ శ్రేష్ట భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విద్యుత్ రంగానికి సంబంధించిన పలు అంశాలపై మంత్రితో చర్చించిన సంజయ్ కుల్ శ్రేష్ట. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న విద్యుత్ రంగ ప్రాజెక్టులపై ఇరువురు ప్రముఖంగా చర్చించారు. చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏపీ విద్యుత్ రంగం కొత్తపుంతలు తొక్కుతుందని ప్రశంసించారు. డిస్కంలకు కావాల్సిన ఆర్థిక సాయాన్ని అందించేందుకు సంజయ్ సుముఖం వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యుత్ అందించేందుకు క్షేత్ర స్థాయిలో సబ్ స్టేషన్ల నిర్మాణానికి హడ్కో ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న విద్యుత్ రంగం ప్రాజెక్టులకు ఫండింగ్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని సంజయ్ తెలియజేశారు. ఇప్పటికే అమరావతి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించేందుకు హడ్కో ముందుకు వచ్చిందన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

**– డాక్టర్ విజయభాస్కర్**



**చిన్నగంజాం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
ప్రస్తుతం వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, వాటిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని చిన్నగంజాం వైద్యాధికారి ఎస్.విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాజుబంగారుపాలెం, కొత్తపాలెం గ్రామాల్లో చిన్నగంజాం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్.విజయభాస్కర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులైన అతిసార, టైఫాయిడ్, పసికర్లు, విషజ్వరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బందితో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ వర్షాకాలంలో జరుగు నీటి కాలుష్యం వల్ల అతిసార, టైఫాయిడ్, పసికర్లు, విషజ్వరాలు ప్రబలవచ్చునని, నివారణకు నీటిని కాచి చల్లార్చిన తరువాత తాగాలని తెలిపారు. గ్రామంలో ఎవరికైనా డయేరియా లక్షణాలు కనబడిన వెంటనే స్థానిక ఏఎన్ఎం లేదా ఆశాలను సంప్రదించాలని వారి నుండి ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్లు ఉపయోగించినచో వ్యాధి తీవ్రత తగ్గునని తెలిపారు. వ్యాధి తగ్గకుంటే దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాల నందు చికిత్స తీసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలోని నీరు లభ్యత ప్రాంతాలు, ఆర్వో ప్లాంట్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు పరిశీలించి సబ్ సెంటర్ సీహెచ్ఓస్ చేత బ్యాక్టీరియా వాటర్ శాంపిల్ టెస్టులు, క్లోరినేషన్ టెస్టులు చేయించి నీటి నాణ్యత పరీక్షించారు. గ్రామంలో ప్రతి ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒక సారి క్లీన్ చేసి, క్లోరినేషన్ చేసి, ఓవర్ హెడ్ ట్యాంకులు కీన్ చేసిన తేదీలను బోర్డుపై వ్రాసి ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చిరంజీవి, హెచ్‌వి ఉల్లరాణి, హెల్త్ అసిస్టెంట్ మురళి, ఏఎన్ఎంస్ సువర్ణలత, సుమలత, సీహెచ్ఓస్ షకీన, వసుధ, ఆశాలు పాల్గొన్నారు.

## సయ్యద్ రసూల్‌ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల



**హనుమంతునిపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ పంచాయతీకి చెందిన వైసీపీ కార్యకర్త సయ్యద్ రసూల్‌కు ఇటీవల వివాహం అయిన సందర్భంగా శుక్రవారం కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ ఆయనను కలిసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, మండల ఎస్సీ నాయకులు గురు ప్రసాద్, కస్తాల బాలాజీ, నియోజకవర్గ ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సీతారామపురం వైస్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ భాషా, కందుల రమణారెడ్డి, షేక్ జిలాని, కూటగుండ్ల సర్పంచ్ గాలం రామకృష్ణ, వాలిచర్ల సర్పంచ్ కత్తి, మరియబాబు, కొండారెడ్డిపల్లి ఎంపీటీసీ రాజు, సానికొమ్ము వెంకటరెడ్డి, తానిగుండాల తిరుపతిరెడ్డి, గాయం వెంకటరెడ్డి, బైనబోయిన కాటంరాజు, దేవిరెడ్డి వెంకటరెడ్డి, కలికాయ్ నారాయణ, కత్తి లాజర్, గుడిపాటిపల్లి ఎంపీటీసీ పాపబత్తిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**– టీడీపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వా రంగ సాయి యాదవ్**



**హనుమంతునిపాడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
నేటి నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గ టీడీపీ శ్రేణులు సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలనుసారం టీడీపీ రాష్ట్ర తెలుగు యువతక ఆర్యదర్శి ముప్వా రంగసాయి యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నవంబర్ 26వ తేదీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ సభ్యత్వం పార్టీ శ్రేణులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి ప్రమాద భీమా రూ.5లక్షలు, సహజ మరణానికి రూ.10వేలు వర్తిస్తుందన్నారు. కావున నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.


## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
పర్చూరు నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 28 మందికిరూ.21లక్షల 51వేల 309 రూపాయల సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపుకార్యాలయంలో పంపిణీ చేశారు.

## కాకర్స్ దుకాణదారులు నిబంధనలు పాటించాలి

**– అగ్నిమాపక కేంద్రం అధికారి రామకృష్ణ**



**మార్కాపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
దీపావళి సందర్భంగా కాకర్స్ దుకాణాలు ఏర్పాటు చేసుకునే దుకాణదారులు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని మార్కాపురం అగ్నిమాపక కేంద్ర అధికారి ఆర్.రామకృష్ణ సూచించారు. మార్కాపురం పట్టణంలో మొత్తం 24 షాపులు నిర్వహణకు తాత్కాలిక అనుమతులు ఇవ్వడం జరిగిందని, రెండు హోల్సేల్ దుకాణాలకు శాశ్వత అనుమతులు ఉన్నట్లు తెలిపారు. ఈనెల 29,30,31వ తేదీల్లో మాత్రమే దీపావళి కాకర్స్ మందులను విక్రయించుకోవాలని అన్నారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా అన్ని దుకాణాలు దోర్నాల రోడ్‌లోని ఎస్వీకేపీ కళాశాల క్రీఆ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏర్పాటు చేసిన దుకాణాలకు మధ్య మూడు మీటర్ల దూరం ఉండాలని, ప్రతి విక్రయ కేంద్రం వద్ద రెండు డ్రమ్ముల నీరు, ఇసుక ఉంచుకోవాలని అన్నారు. షార్ట్‌జ్ రాకుండా విద్యుత్ పరికరాలను అమర్చుకోవాలని, మైనర్ పిల్లలను విక్రయ కేంద్రాల్లో ఉంచరాదని, నో స్మోకింగ్ జోన్‌గా విక్రయ కేంద్రాల సముదాయం ఉండాలని అగ్నిమాపక అధికారి రామకృష్ణ వివరించారు.

## నేడు టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభించనున్న మంత్రి గొట్టిపాటి

**బల్లికురవ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నేడు పుట్టావారిపాలెం కూడలిలోని క్యాంపు కార్యాలయంలో ఉదయం 11గంటలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ, మహిళా కమిటీ, అనుబంధ విభాగాల కార్యకర్తలు, అందరూ విధిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 28న విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో జిల్లా సమీక్ష సమావేశం

**– హాజరు కానున్న ఏపీసీసీ చీఫ్ షర్మిల**

**– జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సైదా**

**కొనకనమిట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలతో ఏపీ సీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ఈనెల 28న విజయవాడ ఆంధ్ర భవనంలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సమీక్ష నిర్వహిస్తారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తెలిపారు. నియోజకవర్గాల ముఖ్య నాయకులందరూ ఈ సమావేశానికి హాజరు కావానలి, ఈ సమావేశానికి జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన నియోజకవర్గ పార్టీ బాధ్యుతలు, జిల్లా, రాష్ట్ర స్థాయి వివిధ పార్టీ కమిటీల్లో ఉన్న వారు మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు హాజరు కావాలని సైదా కోరారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, జిల్లాలో నెలకొన్న వివిధ సమస్యలు, వాటి పరిష్కారానికి పార్టీ తరుపున చేయబోయే ఉద్యమాలు తదితర అంశాలు మీద పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి, ఏఐసీసీ సహాయ కార్యదర్శి ఏపీ ఇన్‌ఛార్జీ పాలక్‌వర్మ దిశా నిర్దేశం చేయనున్నట్లు షేక్ సైదా పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఒంగోలు, కొండపి, సంతనూతలపాడు, దర్శి, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ బాధ్యులు బాధ్యత తీసుకుని సకాలంలో ఈ సమావేశానికి నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు అందరూ హాజరయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కోరారు.

## విద్యార్థులకు పోలీసు ఓపెన్ హౌస్ కార్యక్రమం



**కొనకనమిట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసు స్టేషన్‌పై ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఎస్సై రాజ్ కుమార్ నిర్వహించారు. అమరవీరుల సంస్మరణ దిన వారోత్సవాల్లో భాగంగా పోలీసుల విధులు, లాకప్, ఎఫ్ఐఆర్ తదితర విషయాలపై ఎస్సై రాజ్ కుమార్ అవగాహన కల్పించారు. గ్రామాల్లో అనుకోని సంఘటన జరిగినప్పుడు సమాచారం అందించాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనపరిచిన వారికి అందజేసినట్లు ఎస్సై చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి – ఎస్సై రాజకుమార్



**కొనకనమిట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఎస్సై రాజకుమార్ అన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన 27 మందికి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాల్లో మీ ప్రమేయంతో అలజడులు జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండల మేజిస్ట్రేట్ అయిన తహశీల్దార్ సురేష్ ఎదుట హాజరుపరిచి లక్ష రూపాయలు పూచికత్తుతో చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## బెల్టు షాపుపై దాడులు నిర్వహించిన ఎస్సై రవీంద్రారెడ్డి




**బేస్తవారిపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
మండలంలోని చిన్న ఓబినేనిపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్టు షాపుపై ఎస్సై రవీంద్రారెడ్డి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 35 క్వార్టర్ 180 ఎంఎల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్టు షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు, విద్యాసామాగ్రి పంపిణీ




**వెలిగండ్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త**
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ప్రత్యేక అవసరాలు గల 30 మంది విద్యార్థినీ, విద్యార్థులకు దుప్పట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ బాక్సులను ఎస్సై మధుసూదన్‌రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విధి నిర్వహణలో ధైర్య సాహసాలు చూపించి శాంతి భద్రత రక్షణకై ప్రాణాలు వదిలిన పోలీసులకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వాటితో పాటు విద్యా సామాగ్రిని పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు స్టేషన్ రైటర్ అచ్చిరెడ్డి, ఎంఈఓలు దాస్ ప్రసాద్, దేవిరెడ్డి రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాఘవాచారి, రవణమ్మ, ఉపాధ్యాయిని కాశింబి, ఐఈఆర్టీ తిరుపతిరెడ్డి, ఎంఆర్‌పీలు ఏడుకొండలు, రవికుమార్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రవిచంద్ర వివాహానికి హాజరై మాజీ మంత్రి సురేష్



**మర్రిపూడి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
మండలంలోని చిలంకూరు గ్రామ వైసీపీ నాయకులు వీరెళ్ళ బాలచంద్రరరావు కుమారుడు రవిచంద్ర వివాహానికి వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో మర్రిపూడి మండల జడ్పీటీసీ మాకినేని సుధారాణి వెంకటరావు, నాయకులు వీరెళ్ళ చెన్నపనాయుడు, మాకినేని రమణయ్య, కిష్టపాటి సుబ్బారెడ్డి, తానికొండ రమేష్, సర్పంచ్ మేళం బ్రహ్మయ్య, ఉప సర్పంచ్ వీరెళ్ల బ్రహ్మయ్య, రావిపాటి లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సమీక్షలో పాల్గొన్న మంత్రి రవికుమార్



**బల్లికురవ, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్‌లో ఎనర్జీ ఎఫిసియన్సీ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఉన్నతాధికారులు, ఈఈఎస్ఎల్ ప్రతినిధులు హాజరయ్యారు.

## దరిశి నగర పంచాయతీ

**డ్రాఫ్ట్ ( ముసాయిదా ) నోటిఫికేషన్**

**ఆర్.ఓ.సి.నెం.109/2024/ఇ1** **తేది : 17-10-2024**

**(ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం 1965 యాక్ట్ - 6 సెక్షన్-330(5)(ఎ)(బి)(సి) సెక్షన్ ప్రకారం)**
ఇందుమూలంగా యావన్మంది దరిశి నగరపంచాయతీ ప్రజలకు తెలియజేయునది ఏమనగా దరిశి నగరపంచాయతి నందు నివాసం మరియు నివాసేతర భవనములకు నూతన కొళాయి కనక్షన్లు మంజూరుకు సంబంధించి నగరపంచాయతీ వారికి చెల్లించవలసిన నాన్ రిఫండబుల్ డిపాజిట్ మరియు నెలవారి వాటర్ చార్జీలకు సంబంధించి కౌన్సిల్ తీర్మానం నెం.356 తేది.14.03.2024 మేరకు ఆమోదించిన రేట్ల ప్రకారం తయారుచేయబడిన మంచినీటి బైలాల విధి విధానాలను శ్రీయుత కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్,ఒంగోలు,ప్రకాశంజిల్లా నందు పబ్లిష్ చేయబడిన గజిట్ నోటిఫికేషన్ నెం.129 తేది.17.10.2024కు సంబంధించి బైలాలను దరిశి నగరపంచాయతి నందు అమలు పరుచుటకు గాను అన్ని ప్రభుత్వ కార్యాలయముల నందు మరియు నగరపంచాయతీ నోటీసు బోర్డు నందు ప్రచురించడమైనది.సదరు బైలాలకు సంబంధించి సలహాలు,సూచనలు మరియు అభ్యంతరములు ఏవైనా ఉన్న యెడల శ్రీయుత కమీషనర్ దర్శి నగర పంచాయతి వారికి గాని వారు నియమించబడిన వారికి గాని ఏడు(7) దినములలోపు ది.30.102024 తేది లోపు లిఖితపూర్వకంగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

// సం// వై.మహేశ్వరరావు,
కమీషనర్(FAC),
దరిశి నగర పంచాయతి.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకోండి

**- చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య**

**చీరాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం చీరాల నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 2024 అక్టోబర్ 26 నుండి ప్రారంభమయ్యే మన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి సభ్యత్వం వల్ల కలుగు ప్రయోజనాలు గురించి వివరించారు. వంద రూపాయలు రుసుము చెల్లించి సభ్యత్వం తీసుకోవడం వలన రూ.5లక్షలు ప్రమాద భీమా, విద్యా వైద్య ఉపాధి కోసం సాయమందించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నాసిక వీర భద్రయ్య, చంద్రమౌళి, సజ్జ హేమ లత, చీరాల మండల పార్టీ అధ్యక్షులు గంజి పురుషోత్తం, బాపట్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు జనార్ధన్, చీరాల మహిళా అధ్యక్షురాలు రజనీ, తెలుగు దేశం పార్టీ క్లష్టర్, బూత్, యూనిట్ ఇన్‌ఛార్జీలు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కళలకు పుట్టినిల్లు- పురస్కారం- కళాకారుల విగ్రహాలు పున:ప్రతిష్ఠకు డిమాండ్

**వేటపాలెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



వేటపాలెం మండలం అంటేనే కళలకు పుట్టినిల్లు అటువంటి ప్రాంతంలో ఉన్నటువంటి కళాకారులకు గుర్తింపు నిస్తూ వారు ఎంచుకొన్న కళలో ముందుకు వెళ్ళటానికి ప్రోత్సహించినటువంటి ప్రజలు ఈ ప్రాంత వాస్తవ్యులు. అంతర్జాతీయ కళాకారులు దినోత్సవాన్ని పురష్కరించుకుని ప్రముఖ గజల్ గాయకుడు, పౌరాణిక నాటక సామ్రాట్, దర్జీ కళా మహోపాధ్యాయ అయినటువంటి ఎస్ఎం షరీఫ్‌ని, చిన్న వయసు నుండే చిత్రకారుడుగా పరిణిత చెంది, నేడు చీరాల నియోజకవర్గంలోనే అత్యంత నైపుణ్యత కలిగిన చిత్రకారుడుగా పేరుపొందిన గుడిమూటి శేఖర్‌ని ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ కళలను ప్రోత్సహించడమనేది ఒక ఎత్తు అయితే, వారు కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు, ప్రేక్షకులకు కనువిందు చేయుటకు కూడా 19వ శతాబ్దంలోనే వేటపాలెంలో రంగస్థలం ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా కళాకారులను ప్రోత్సహిస్తూ వారిని దేశంలోని నలుమూలల పర్యటించేదానికి లలిత కళా సమితి ఏర్పాటు చేసి ప్రోత్సహం అందజేసినటువంటి గ్రామం. ముచ్చుకు పృద్వి సుబ్రహ్మణ్యం, డీవీ సుబ్బారావు, శ్రీరాములు లాంటి పౌరాణిక వేత్తలు ఉన్నత స్థితికి ఎదగడానికి ప్రోత్సహించినటువంటి ప్రాంతం. అదే విధంగా గ్రామ నడిబొడ్డులో కళాకారులు విగ్రహాలను నిలిపి భావితరాలకు తెలియజేసే దానికి వేటపాలెం గ్రామ ముఖ్య కూడలిలో వారి విగ్రహాలు ప్రతిష్టించారు. ఆ నాటి యువత, పెద్దలు ఎస్ఎం షరీఫ్‌ని, చిత్రకారుడుగా ఎదగమే కాకుండా పట్టభద్రుల సంఘం ఫౌండర్ మెంబరు కూడా అయినటువంటి శేఖర్‌బాబు సేవ చేయుటకు సహాయ సహకారాలు అందిస్తూ కళాకారులకు పెన్షన్లు అందజేయుటకు కృషి చేసినటువంటి వ్యక్తి శేఖర్ బాబు అని అన్నారు. వేటపాలెంలో పలువురు దేశ భక్తుల చిత్రాలను చిత్రించి పలువురి ప్రశంసలు అందుకున్న వ్యక్తి మన శేఖర్ అని అన్నారు. వేటపాలెంలో పలువురు దేశ భక్తుల చిత్రాలను చిత్రించి పలువురి ప్రశంసలు అందుకున్న వ్యక్తి మన శేఖర్ అని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు బుర్ర సాంబశివరావు మాట్లాడుతూ వేటపాలెం పట్టణ నవీకరణలో భాగంగా తొలగించిన కళాకారుల విగ్రహాలను తిరిగి వేటపాలెం నడిబొడ్డులో ప్రతిష్టించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి సుంకర వెంకటలక్ష్మీ ప్రసాద్, సహాయ కార్యదర్శి నాగాంజనేయులు, ఉపాధ్యక్షులు బుర్ర సాంబశివరావు, సభ్యులు మురళీకృష్ణ, శరత్‌బాబు, రావి మస్తాన్‌రెడ్డి, పూల శ్రీనివాసరావు, నాయుడు ప్రతాపరెడ్డి, మునీర్, వసంతరావు, అయినాల నరసింహారావు, నున్నా శివప్రసాదరావు, గోడవర్తి రామకృష్ణ, శ్రీమన్నారాయణ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**చీరాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



చీరాలలో ఎన్‌వీఆర్‌జేసీ కళ్యాణ మండపంలో బాపట్ల జిల్లా విద్యుత్ ఉద్యోగుల ఆంధ్రప్రదేశ్ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఇందులో సర్కిల్ సెక్రటరీగా పెరుగు శ్రీనివాసరావు, సర్కిల్ ప్రెసిడెంట్‌గా బట్ట హరిప్రసాదరావు, సర్కిల్ ట్రెజరర్‌గా టి.సహదేవుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.శ్రీనివాసులు, లేడీ రిప్రెసెంటేటివ్‌గా అరుణని ఎన్నుకున్నారు.

## వైసీపీ కార్యకర్తలను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన ఇన్‌ఛార్జీ దద్దాల

**కనిగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ఇటీవల వేర్వేరు ప్రమాదాలలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న కనిగిరి మండల యడవల్లి పంచాయతీకి చెందిన వైసీపీ కార్యకర్తలను పరామర్శించి గోపిశెట్టి చెన్నారావుకు రూ.10వేలు, బరిగా బాల నరసింహులకు రూ.30వేలు ఆర్థిక సహాయం చేసి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్. ఈ సందర్భంగా ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆ దుర్ఘటనలకు గల కారణాలు ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, దిరిశవంచ సర్పంచ్ గుంటూరి వెంకటేశ్వర్లు(బుల్లిబ్బాయి), మాజీ సర్పంచ్ అల్లాటిపల్లి ప్రసాద్‌రెడ్డి, సిద్రారెడ్డి, బత్తుల మాలి, పొంకం యోగయ్య, కాసుల బాలయ్య, ఓంకారం, కూరేసు, గురవయ్య, అంబటి మోసే, గురుగులూరి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను లబ్దిదారులకు అందించిన ఎస్సై నాగరాజు

**ముండ్లమూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలో వివిధ కారణాలతో పోగొట్టుకున్న మొబైల్స్‌ని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మొబైల్ ఫోన్‌లోని ట్రేస్ అవుట్ చేసి సెల్‌ఫోన్ యజమానులకు అందించిన ఎస్సై వై.నాగరాజు. సెల్‌ఫోన్లు ఇచ్చిన వారిలో సింగన్నపాలెంకి చెందిన జి.అశోక్‌బాబు, ఉల్లగల్లు గ్రామానికి చెందిన దార్ల రమేష్, చింతలపూడి గ్రామానికి చెందిన దాసరి జోసఫ్‌లకి వారు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను వారికి అందజేశారు.

## పోలీసు స్టేషన్‌ని సందర్శించిన సీఐ రామారావు




ముండ్లమూరు పోలీసు స్టేషన్‌ని శుక్రవారం సీఐ రామారావు సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీసు స్టేషన్‌ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వై.నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్సై నాగరాజు



ముండ్లమూరు మండలంలోని విద్యార్థులకి శుక్రవారం పోలీసు స్టేషన్‌లో చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్సై వై.నాగరాజు. ఈ సందర్భంగా సమాజంలో ఏ విధంగా మెగాలి ఏఏ చట్టాలు అనే పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కైపుకు రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి

*- నమ్మకానికి, విశ్వాసానికి దక్కిన పదవి*

*- గత అసెంబ్లీ ఎన్నికల్లో దర్శి టిక్కెట్ ఆశించిన కైపు*

*- టిక్కెట్ దక్కకపోయినా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేసిన కైపు*

**దర్శి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గ పరిధిలోని తాళ్లూరు మండలం విఠలాపురం గ్రామానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డికి రాష్ట్ర అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల సంఘం విభాగానికి చైర్మన్‌గా నియమిస్తూ ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. నిన్న విజయవాడ ఆంధ్రరత్న భవన్లో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని కైపు వెంకటకృష్ణారెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ తనకు రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవి కట్టబెట్టిన షర్మిలారెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని, రాష్ట్రంలో అలాగే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అలాగే ఈ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**దర్శి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

దర్శిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వి రమణ తెలిపారు. ఐసన్ ఎక్స్‌పీరియన్స్, అరోరా ఫార్మా కంపెనీలు ఈ జాబ్ మేళాలలో పాల్గొంటాయి. ఈ కంపెనీలో ఐసన్ ఎక్స్‌పీరియన్స్ సేల్స్ ప్రాసెసస్(లీడ్ జనరేషన్) తెలుగు బీపీఓ, లొకేషన్ చెన్నై, 50 ఖాళీలు, అరోరా ఫార్మా కంపెనీల ప్రైవేటు లిమిటెడ్ ట్రైనీ కెమినిస్ట్ లొకేషన్ హైదరాబాద్ 50 ఖాళీలు ఉన్నాయి. ప్రకాశం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు ఇంటర్మీడియట్ నుంచి పీజీ వరకు 19 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సు గల వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, విజయవాడ, ప్రకాశం జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల దర్శి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. మరిన్ని వివరాలకు కళాశాల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.నగేష్, స్కిల్ హబ్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఎస్.రమేష్ ఈ నెంబర్లలో సంప్రదించవచ్చు. 9247433273, 9949914337.

## వెలుగొండ ప్రాజెక్టు పూర్తికి నిధులు కేటాయించాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ**

**దర్శి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**




వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయుటకు నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ కోరారు. శుక్రవారం స్థానిక గుజ్జుల సరళాదేవి భవన్ సీపీఐ కార్యాలయంలో దర్శి నియోజకవర్గ సమితి సమావేశం కురేటి బాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా హాజరైన ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు వరప్రదాయిని లాంటిది వెలుగొండ ప్రాజెక్టు అన్నారు. ఆఖరి దవలో ఉందని ప్రాజెక్టు పూర్తి చేయుటకు నిధులు కేటాయించాలని కోరుతూ ఈనెల 28వ తేదీన అన్ని తహశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు వీరాంజనేయులు, సుంకర అంజిరెడ్డి, కే.హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరావు, ఆర్.కరుణానిధి, అరుణమ్మ, రామాంజి, స్టాలిన్, సీపీఐ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## తుది రైతుల జాబితా ప్రదర్శన

**ముండ్లమూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని వేంపాడు గ్రామ పరిధిలో మండల వ్యవసాయాధికారి ఎండీ ఫరూక్ అధ్యక్షతన ఈ పంట ఖరీఫ్ 2024కు సంబంధించిన తుది రైతుల జాబితా ప్రదర్శన, రైతుల పంట నమోదు రసీదుల పంపిణీ కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, డీఓఏ కార్యాలయం వ్యవసాయాధికారి శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు గురించి వివరించారు. తదుపరి జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఖరీఫ్ పంట నమోదు రసీదులను, పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు పొంది వివరాలు సరి చూసుకోవాలన్నారు. అదే విధంగా రబీలో రైతులు ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకంలో నోటిఫైడ్(వరి, శనగ, మినుములు, ఎండు మిరప, మొక్కజొన్న, జొన్న) పంటలకు ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపల ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. వరి పంటకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించే గడువుడిసెంబర్ 31వ తేదీ లోపు అన్నారు. శనగ, మినుము, ఎండుమిరప, మొక్కజొన్న, జొన్న పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించే గడువు డిసెంబర్ 15వ తేదీ లోపు అన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ శోభారాణి, బాల వెంకయ్య, ఎంపీఈఓ దయాసాగర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆదినారాయణ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

**టంగుటూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**





టంగుటూరు మండలం జయవరం గ్రామానికి చెందిన ఆదినారాయణ సంస్మరణ సభకు శుక్రవారం నాడు సంతాప సభ నిర్వహించారు. ఆదినారాయణ టీడీపీ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని మండల పార్టీ అధ్యక్షులు కామని విజయ్‌కుమార్ కొని యాడుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీలో సరిగ్గా పని చేసి అదే విధంగా కుమారులు కూడా పార్టీలో భాగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ జయవరం గ్రామంలో పార్టీకి సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లం జయంతిబాబు, చిడిపోతు వెంకటేశ్వర్లు, బెజవాడ వెంకటేశ్వర్లు సంతాప సభలో పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**తాళ్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఏబీసీ స్కూల్ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీసు స్టేషన్ ప్రాముఖ్యత, పోలీసుల విధులు, ఆయుధ పరికరాల గురించి విద్యార్థులకు ఎస్సై ఎస్.మల్లిఖార్జునరావు అవగాహణ కల్పించారు. సమాజంలో పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలగాలని, అందుకు పోలీసులు సమర్థంగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలీసులకు, ప్రజలకు స్నేహ పూర్వక వాతావరణం ఉండాలన్నారు. ఏదైనా ప్రమాదం, ఆపద జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, గుర్తులు, పోలీసు స్టేషన్‌లో అన్ని విభాగాలకు చెందిన వాటి గురించి విద్యార్థులకు పూర్తిగా అవగాహన కల్పించారు. వైర్‌లెస్ సెట్ గురించి, పోలీసులు వినియోగించే ఆయుధాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మాలధారులకు సద్ది ఏర్పాటు

**తాళ్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

మండలంలోని తూర్పు గంగవరంలో ఉన్న శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం నుంచి డిసెంబర్ 11వ తేదీ వరకు మాలధారులకు సద్ది ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ గురుస్వామి(స్వామి డాక్టర్) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాతల ఆర్థిక సహాయంతో ప్రతి రోజు 12 గంటలకు ప్రారంభించనున్న సద్ది కార్యక్రమానికి మండలంలోని అయ్యప్ప, భవాని, శివ, వెంకటేశ్వరస్వామి మాలధారులతో పాటు వివిధ రకాల మాలలు ధరించిన భక్తులు వినియోగించుకోవాలని ఆయన ప్రకటనలో కోరారు.

## సమయానికి రాని బస్సులు.. ఆటోలకే పరిమితమవుతున్న ప్రయాణికులు

**కనిగిరి రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



కనిగిరి నుండి సీఎస్‌పురం వెళ్ళడానికి కనిగిరి నుండి వెలిగండ్ల వైపు వెళ్ళడారికి ఆర్టీసీ వారు నామమాత్రంగా బస్సులను నడుపుతున్నారే తప్ప వాటి వలన కనిగిరి ఆర్టీసీ డిపోకు తగినంత లాభం చేకూరలేదనేది గమనార్హం. ఈ విషయమై కనిగిరి ప్రాంత ప్రజల్లో విభిన్న వర్గాల ద్వారా చర్చనీయాంశంగా మారింది. కాని ఆటోల ద్వారా ప్రయాణం మాత్రం ప్రయాణికులకు పరిపాటిగా మారింది. ఆటో ప్రయాణాల ద్వారా ప్రయాణికులకు ప్రమాదాలు జరుగుతున్నాయేది కేవలం అనుకోవడానికి మాత్రమే పరిమితమైనట్లు తెలియుచున్నది. కాని ఆచరణలోమాత్రం పరిగణలోకి తీసుకోకపోవడమనేది ఆర్టీసీ వారి నిర్లక్ష్యవైఖరి అని తెలియుచున్నది. ఉదయం పూట కనిగిరి నుండి సీఎస్‌పురం వెళ్ళడానికి ఉదయం 7.30 గంటలకు బస్సు బయలుదేరుతుంది. వెలిగండ్ల వెళ్లే బస్సు ఉదయం 8గంటలకు బయలుదేరుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు సీఎస్‌పురం వెళ్ళడానికి వెలిగండ్ల వెళ్ళడానికి 8.30 నుండి పామూరు బస్టాండ్‌లో ప్రయాణికులు పడిగాపులు కాయుచున్నారు. ఇదే అదునుగా భావించిన ఆటోలకు మంచి గిరాకి లభించినట్లయింది. ఎంతో మంది డిపో మేనేజర్లు వస్తున్నారు, బదిలీ అవుతున్నారు కాని కనిగిరి టు పామూరు బస్సు మాదిరి వెలిగండ్ల టు సీఎస్‌పురం వెళ్ళడానికి సరియైన సమయంలో బస్సులు పంపించడంలో యాజమాన్యం అలసత్వం వహించుచున్నారు. డిపో మేనేజర్ ఏది ఏమైతే మాకేంటి అన్నట్లు కావాలని చేయుచున్నారా, లేక తెలిసి తెలియక అగమ్యగోచరంలో పడ్డారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

## డీఎస్సీలో టీచర్ పోస్టుల సంఖ్యను పెంచాలి

**- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య**

**కనిగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



జిల్లాలో డీఎస్సీలో ఎస్టీటీ టీచర్ పోస్టుల సంఖ్యను పెంచాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) ప్రకాశం జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య అన్నారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు తక్కువ ఖాళీలు ఉన్నాయని, అధికారులు పూర్తి స్థాయిలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రకటించకుండా విద్యాశాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో టీచర్ పోస్టులకి సన్నద్ధం అయ్యే నిరుద్యోగులు చాలా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. నవంబర్ నెలలో వచ్చే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో ప్రకాశం జిల్లాలో పోస్టుల సంఖ్యను పెంచాలని లేకుంటే డీఎస్సీ అభ్యర్థులతో జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు పి.నరేంద్ర, డి.శ్రీను, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతివిద్యార్థి ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలి: చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ప్రతి విద్యార్థి తమ ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని నాల్గో సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు తమ ఆధార్ కార్డును అప్‌డేట్ చేయించుకుని, కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్, వన్ స్టూడెంట్ నినాదంతో ప్రవేశపెట్టిన అపార్ కార్డ్ ఐడీని పొందాలని సూచించారు. అపార్ కార్డు పొందడం ద్వారా విద్యార్థి యొక్క విద్యా సమాచారం మొత్తం అందులో నిక్షిప్తం అయి ఉంటుందన్నారు. విద్యార్థులు పొందే ఏ సర్టిఫికేట్ అయినా కార్యాలయాల చుట్టూ తిరగకుండా విద్యార్థుల సమగ్ర సమాచారం ఈ కార్డులో పొందుపరిచి ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అపార్ కార్డు పొందడం విద్యార్థి జీవితంలో ముఖ్యమైన అంశమన్నారు. ఎల్‌కేజీ నుండి పీజీ వరకు చదివే విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ కార్డును అప్‌డేట్ చేయించుకుని, అపార్ పొందాలని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎస్సై కిషోర్‌బాబు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**పామూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**




పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం కనిగిరిలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి పామూరు భజరంగ్ దళ్ సభ్యులు ఎస్సై కిషోర్‌బాబు ఆధ్వర్యంలో 50మంది యువత పాల్గొన్నారు. మార్కాపురం జిల్లా భజరంగ్ దళ్ అధ్యక్షులు జమకాల నరేష్, పట్టణ టీడీపీ ఫోర్‌మెన్ కమిటీ మెంబరు పందిటి హరీష్, సోమిరెడ్డి శ్రీనివాసులు తదితరులు స్వచ్ఛంద రక్తదానం గావించేందుకు తమ సభ్యులతో పాటు యువతను ప్రోత్సహించి రక్తదానం గావించారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎస్సై కిషోర్‌బాబుతో కలిసి భజరంగ్ దళ్ సభ్యులు పలువురికి సలహాలు, సూచనలు కల్పించారు. రక్తదానం చేయడం వలన ప్రజలు ఆరోగ్యవంతంగా జీవిస్తారని అన్నారు.

## టీడీపీ కార్యకర్తను పరామర్శించిన నాయకులు

**పామూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మండలంలోని ఇనిమెర్ల తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లబోతు వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంత తీసుకుంటున్న విషయం తెలుసుకుని పామూరు మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, ఇర్రి శ్రీనివాసులురెడ్డి, మల్లా మల్లిఖార్జునలు ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అన్ని విధాల అండదండలుగా ఉంటుందని, వెంకటేశ్వర్లు త్వరితగతిన కోలుకొని పార్టీ క్రియాశీలక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలని వారు కోరారు.

## చిల్లచెట్లను తొలగించిన టీడీపీ వార్డుమెంబర్లు, నాయకులు

**పామూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



పంచాయతీ పరిధిలోని హిందూ స్మశాన వాటికిలో అడవిని తలపిస్తున్నటువంటి చిల్లచెట్లను టీడీపీ వార్డుమెంబర్లు, నాయ కులు కలిసి గురువారం నాడు జేసీబీ సాయంతో జంగిల్ క్లియరెన్స్ చేపట్టి ప్రజలకు సౌకర్యవంతం కల్పించారు. పంచా యతీ కార్యదర్శి అరవిందారెడ్డి సూచనలు మేరకు. వార్డుమెంబర్లు షేక్ మస్తాన్, గుత్తి మహేష్, బూత్ ఇన్‌ఛార్జీలు నర్సింగ సాంబయ్య, బండ్లా నారాయణ, మెంటా నరసింహారావు, కటకం శివ, గద్దిరాల నరసింహ, తదితరులు స్మశాన వాటికి క్లీనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గద్దే శీనయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన టీడీపీ నాయకులు

**పామూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



టీడీపీ కుటుంబ సభ్యులు రిటైర్డ్ కండెక్టర్ గద్దె శ్రీనివాసులు అనారోగ్యంతో బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లో మృతి చెందడం జరిగింది. స్వగ్రామం అయిన పామూరుకు గురువారం నాడు తీసుకుని రావడంతో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లుతో పాటు కాపు సంఘం నాయకులు, వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, బంధువర్గం, శ్రేయోభిలాషులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన అంతిమయాత్రలో పాల్గొని గద్దె శ్రీనివాసులు పార్థివ దేహాన్ని కడసారి చూసివారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

26-10Pg5.qxd:26-10Pg5.qxd 01/01/01 9:07 AM Page 1



# మహారాష్ట్రలో బాలీవుడ్ పోరాటం

## శివసేన వర్సెస్ శివసేన

### షిండే వర్గం నుంచి మిలింద్ దేవ్‌రా, థాకరే గ్రూప్ నుంచి ఆదిత్యథాకరే





**ముంబయి, అక్టోబరు 25:** అవిభక్త శివసేనకు మంచి పట్టుగా ఉన్న ముంబయిలోని వొర్లిస్థానం ఇపుడు బాలివుడ్ సినిమాల పోటీని తలపిస్తోంది. థాకరే శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరే కుమారుడు ఈస్థానంనుంచి పోటీచేస్తుంటే షిండే శివసేన ఈసారి ఎలాగైనా గెలుపు సాధించాలని కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి పార్టీలో చేరిన పారిశ్రామికవేత్త మిలింద్ దేవరాను పోటీకి దించుతోంది. గత జనవరిలోనే కాంగ్రెస్ ఎంపిగా కూడా పనిచేసిన మిలింగ్ దేవ్‌రారాజీనామాచేసి షిండే శివసేనలో చేరారు. అలాగే మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన నుంచి కూడా సందీప్‌దేశ్‌పాండే ఈసారి పోటీచేస్తున్నారు. 2019 ఎన్నికల్లో అయితే రాజ్‌థాకరే ఆదిత్యథాకరేకు మద్దతుగా తన అభ్యర్థిని పోటీకి దించలేదు. అయితే ఈసారి ఎన్నికలు పోటీ పెరుగుతుండటంతో ఆయన తన అభ్యర్థిని కూడా దించారు. దీనితో వొర్లిస్థానంలో ఇపుడు త్రిముఖపోటీ అనివార్యం అయింది. ఈస్థానానికి పోలింగ్ వచ్చేనెల 20వ తేదీనే జరుగుతుంది. ఇపుడు ముంబయి దక్షిణ లోక్‌సభ స్థానం అయితే దేవ్‌రా కుటుంబానికి పట్టున్న ప్రాంతం. మురళీ దేవ్‌రా ఈ స్థానం నుంచి నాలుగు పర్యాయాలు ఎన్నికయ్యారు. 1984నుంచి 1991వరకూ కూడా హ్యాట్రిక్ విజయం సాధించారు. ఆయన కుమారుడు మిలింద్ దేవరా కూడా రెండుపర్యాయాలు విజయం సాధించారు. 2004,2009 ఎన్నికల్లో ఆయనే పోటీచేసి గెలిచారు. ఈసారి ఆయన షిండే శివసేన అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. అప్పటినుంచి కూడా సేనకు కూడా పట్టుపెరిగింది. అరవింద్ సావంత్ ఏప్రిల్, జూన్ సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించాడు. మూడో పార్టీగా థాకరే సేన నిలిచింది. కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్సీపీ కూడా లోక్‌సభ ఎన్నికల్లో ఆధిపత్యం చూపించింది. ఆదిత్య థాకరేకు మద్దతుగా నిలిచారు. గత మార్చిలో షిండేశివసేన మిలింద్ దేవ్‌రాను పోటీకిదించింది. అరవింద్ సావంత్ మార్జిన్ కూడా 2019 ఎన్నికల్లో తగ్గింది1.28 లక్షల నుంచి లక్షకు పడిపోయింది. అయితే ఆదిత్య థాకరే మార్జిన్ గత ఎన్కిల్లో 65శాతం పెరిగింది. షిండేసేన, మిలింద్ దేవరా రాక ఇపుడు ఎంతమేర పనిచేస్తుందన్నది థాకరే శివసేన అధ్యయనంచేస్తోంది. ఇదిలా ఉంటే జూనియర్ థాకరే నామినేషన్ దాఖలు సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. బిజెపి కల్లబొల్లి హామీలు ఇస్తోందని,ఏక్‌నాథ్‌షిండే ఈసారి ఎన్నికల్లో కనిపించకుండాపోతారంటూ సవాళ్లు విసిరారు. వొర్లిస్థానం పోటీపై ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు మీకు కనిపిస్తున్నాయికదా నేనేం చెప్పనవసరం లేదని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికలు ఈసారి దేశంలోనే కీలక ఎన్నికలుగా తెలుస్తోంది. నవంబరు 20వ తేదీ జార్ఖండ్ ఎన్నికలు ఒకే విడతలో జరుగుతుంటే మహారాష్ట్రలో కూడా అదే తేదీల్లో జరుగుతున్నాయి. 2019 ఎన్నికల్లో బిజెపి శివసేన కూటమిలో విజయం సాధించినా ఉద్ధవ్‌థాకరే తిరుగుబాటుతో కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిసి ఎంవిఎ ప్రభుత్వం ఏర్పాటయింది. రెండేళ్ల తర్వాత ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటుతో ఎంవిఎ కూటమిని గద్దెదించి ముఖ్యమంత్రి అయ్యారు. గత ఏడాది జులైలో అజిత్‌పవార్ కూడా ఎన్సీపీపై తిరుగుబాటుచేసి శరద్‌పవార్ వర్గాన్ని చీల్చి బిజెపి మద్దతుపలకడంతో ఉప ముఖ్యమంత్రి పదవిని పొందారు.



# హర్యానా స్పీకర్‌గా హర్విందర్ కల్యాణ్ ఏకగ్రీవం

**చండీఘర్, అక్టోబరు 25:** చండీఘర్ అసెంబ్లీ స్పీకర్‌గా బిజెపి ఎమ్మెల్యే హర్విందర్ కల్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ఇందుకు సంబంధించి చట్టసభలో తీర్మానం ప్రతిపాదించారు. కల్యాన్‌పేరునే ఆయన సూచించారు. బిజెపి ఎమ్మెల్యే రన్‌బీర్ గాంగ్వా ఈ ప్రతిపాదనను సమర్థించారు. మూడుసార్లు ఎమ్మెల్యే అయిన కల్యాన్ కర్నాల్ జిల్లాలోని ఘరౌందాస్థానంనుంచి గెలుస్తూ వస్తున్నారు.స్పీకర్‌గా ఆశీనులైన వెంటనే ముఖ్యమంత్రి సైనీ ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భూపీందర్ సింగ్ హుడా, ఐఎన్‌ఎల్‌డి ఎమ్మెల్యేలు ఆదిత్యదేవిలాల్, అర్జున్ చౌతాలా మరికొందరు ఎమ్మెల్యేలు స్పీకర్‌ను అభినందించారు. అంతకుముందు ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ఇతర కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారంచేసారు. ప్రొటెమ్ స్పీకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రఘువీర్‌సింగ్ కడియాన్ ఎమ్మెల్యేలతోప్రమాణంచేయించారు. ఈనెల 17వ తేదీనే పంచ్‌కులలో నాయ్‌బ్‌సింగ్ సైనీ సీఎంగా ప్రమాణంచేసారు. సైనీతోపాటే ఆయన కేబినెట్‌సహచరులు ఏడుసార్లుఎమ్మెల్యేల అయిన అంబాలా కంటోన్మెంట్ ఎమ్మెల్యే అనిల్‌విజ్, ఇస్రానా ఎమ్మెల్యే కృషన్‌లాల్‌పన్వర్, బాద్‌షాపూర్‌ఎమ్మెల్యే రావ్ నర్‌బీర్‌సింగ్; పానిపట్ రూరల్ ఎమ్మెల్యే మహీపాల్ దండా, ఫరీదాబాద్ ఎమ్మెల్యే విపుల్‌గోయల్, గోహానా ఎమ్మెల్యే అరవింద్ శర్మ, రాదౌర్ ఎమ్మెల్యే శ్యాంసింగ్ రానాలతో ప్రొటెమ్‌స్పీకర్ ప్రమాణాలు చేయించారు. మంత్రులపరంగా బర్వాలా ఎమ్మెల్యే రణ్‌బీర్ గాంగ్వా, నర్వానా ఎమ్మెల్యేయ కృషన్‌కుమార్ బేడీ, తోషామ్ ఎమ్మెల్యే శృతిచౌదరి, ఆటేలి ఎమ్మెల్యే ఆర్తిసింగ్‌రావు, టిగోంవ్ ఎమ్మెల్యే రాజేష్‌నగర్, పల్వాల్ ఎమ్మెల్యే గౌరవ్‌గౌతమ్‌లు ప్రమాణస్వీకారం చేసారు. బేడీ తన ప్రమాణం సంస్కృతంలోచేస్తే చౌదరి తన ప్రమాణం ఆంగ్లంలో చేసారు. మంత్రుల తర్వాత మహిళా ఎమ్మెల్యేలు ప్రమాణాలు చేసారు. బిజెపి ఎమ్మెల్యే బిమ్లా చౌదరి, కాంగ్రెస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గీతా భుక్కల్, బిజెపి ఎమ్మెల్యేయ కృష్ణగహ్లోవత్, కాంగ్రెస్ ఎమ్మెల్యే మంజు చౌదరి, కాంగ్రెస్ నుంచే పూజా, స్వతంత్ర ఎమ్మెల్యేసావిత్రి జిందాల్, బిజెపి ఎమ్మెల్యే శక్తిరాణి శర్మ, కాంగ్రెస్ ఎమ్మెల్యే శకుంతల ఖటక్, అదేపార్టీకి చెందిన ఒలింపియన్ రెజ్లర్ వినేష్ ఫోగట్‌లు గెలిచారు. ప్రమాణస్వీకారం తర్వాత వినేష్ ఫోగట్ ఒక క్రీడా జెర్సీని ధరించి మాట్లాడుతూ జైజవాన్, జైకిసాన్; జైఖిలాడీ, జై నౌజవాన్, జైహర్యానా అని నినాదాలు చేసారు.

# ఇంకెంతకాలం ఉగ్రదాడులు, తక్షణమే ఆపండి



## జమ్ముకాశ్మీర్ పాక్‌లో అంతర్భాగమన్నది కేవలం అపోహలే

### నేషనల్ కాన్ఫరెన్స్ బాస్ ఫరూక్ అబ్దుల్లా

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** జమ్ముకాశ్మీర్‌లో పాకిస్థాన్ వైపునుంచి వస్తున్న ఉగ్రదాడులు నిలిపివేయాలని, ఆదేశం కట్టడిచేయాలని తరచూ జరుగుతున్న ఈ దాడులకుముగింపు చెప్పాలని నేషనల్ కాన్ఫరెన్స్ బాస్ ఫరూక్ అబ్దుల్లా హెచ్చరించారు. లేనిపక్షంలో సమస్యలు తప్పవని కూడా ఆయన అల్టిమేటమ్ ఇచ్చారు. స్నేహపూర్వకంగానే సమస్యలకు పరిష్కారం మంచిదని ఆయన సూచించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఉగ్రదాడులు జరుగుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. ముందురోజు రాత్రి కూడా బారాముల్లాలో ఆర్మీ వాహనంపై దాడులుజరిపారు. నలుగురు చనిపోయారు. ఇద్దరు సైనికులు, ఇద్దరు పౌరులు మృతుల్లో ఉన్నట్లు ఆర్మీ ప్రకటించింది. మూడురోజుల క్రితం ఆరుగురు నిర్మాణరంగ కార్మికులు, ఒక వైద్యుడిని కూడా ఈ ఉగ్రమూకలు పొట్టనపెట్టుకున్నాయి. ఒక సముచిత పరిష్కారం అమలుకు వచ్చేంతవరకూ ఈ దాడులు కొనసాగుతూనే ఉంటాయని భావిస్తున్నట్లు ఆయన అన్నారు. 30 ఏళ్లుగా ఈ ప్రాంతంలో అమాయక పౌరులు చనిపోవడం కూడా చూసానని, పాకిస్థాన్ ఇలా ఎందుకు చేస్తోంది. వారి భవిష్యత్తుకు వారే ద్రోహంచేసుకుంటున్నారని అన్నారు. మా సహచరులు అనేకమంది చనిపోయారని, ప్రతి ఏటా కూడా ఇదే జరుగుతోందని, ఎవరు బాధ్యులో మీకు కూడా తెలుసని, ఇలాంటి దాడులు కాశ్మీర్‌ను పాకిస్థాన్‌తో కలుపుతాయని వారు అపోహపడుతున్నారని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. వారిదేశానికి ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఫోకస్ పెట్టాలని,ఈ హింసాత్మక వాతావరణానికి ముగింపు చెప్పాలని, ఇరుగుపొరుగున స్నేహపూర్వక వాతావరణం ఉండాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో సమస్యలు మళ్లీ పెరుగుతాయని అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. అంతకుముందే పాకిస్థాన్‌లోని అబొట్టాబాద్‌లో ఉగ్రవాదశిక్షణ స్థావరం కొనసాగుతోందని పాక్ ఆర్మీ బేస్‌కు సమీపంలోనే ఈ స్థావరం ఉందని భారత్ నిఘా సంస్థలు వెల్లడించాయి.



# లుకౌట్ నోటీసులపై సిబిఐకి సుప్రీం వార్నింగ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ మృతికేసులో సిబిఐకి సుప్రీంకోర్టు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. కేసులో నిందితురాలిగా ఉన్న రియాచక్రవర్తి ఆమె కుటుంబంపై సిబిఐ జారీచేసిన లుక్‌ఔట్ నోటీసును ఢిల్లీ హైకోర్టు స్తంభింపచేసింది. ఈ ఉత్తర్వును సవాల్‌చేస్తూ సిబిఐ సుప్రీంకోర్టులో అప్పీలుచేయడంతో పిటిషన్ విచారించిన సుప్రీంబెంచ్ సిబిఐని హెచ్చరించింది. జస్టిస్ బిఆర్ గవాయి, కెవివిశ్వనాథన్‌లతో ఉన్న బెంచ్‌పైకిఈ పిటిషన్ విచారణకు వచ్చింది. ఇదొక పనికిమాలిన పిటిషన్ అని మేం మిమ్మల్ని హెచ్చరిస్తున్నామని తీవ్రస్వరంతో ప్రశ్నించారు. ఇలాంటి నిష్ప్రయోజన పిటిషన్లు ఇకపై వేయవద్దని సూచించింది. నిందితులు హైప్రొఫైల్ కుటుంబానికి చెందిన వారేనని, అయినా కూడా వారికి సమాజంలో లోతైన సంబంధాలున్నాయని అలాగే లుకౌట్ నోటీసులు జారీచేయడం సముచితం కాదని చురకలువేసింది. రియాచక్రవర్తి ఆమె కుటుంబం సమాజంలో లోతైన సంబంధాలున్నావారని, అంతేకాకుడా విచారణలో దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరించారని కోర్టు గుర్తుచేసింది. సుశాంత్‌కేసులో సిబిఐ 2020లోనే రియా చక్రవర్తి, ఆమెఓ సోదరుడు షొవిక్ చక్రవర్తి, తండ్రి లెఫ్టినెంట్ కల్నల్ ఇంద్రజిత్ చక్రవర్తి ఆమె తల్లి సంధ్యా చక్రవర్తిలపై లుకౌట్ నోటీసులు జారీచేసింది. సుశాంత్ కుటుంబం పాట్నాలో చేసిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదయింది., సిబిఐ ఈకేసు దర్యాప్తుచేపట్టి ముందు లుకౌట్ నోటీసులు జారీచేసింది. అయితే బాంబే హైకోర్టు లుకౌట్ నోటీసులు కొట్టివేసింది. ఇందుకు సంబంధించి సరైన సమాచారం ఇవ్వలేదని హైకోర్టు వెల్లడించింది. అదే సంవత్సరంలో రియా చక్రవర్తి, ఆమె కుటుంబంకూడా సుశాంత్‌రాజ్‌పుత్‌కేసుకు సంబంధించి మనీలాండరింగ్‌కేసు నమోదు చేయడాన్ని అభ్యంతరం పెట్టింది. ఈడీ దర్యాప్తులో ఆమె ఆదాయవనరులు, పెట్టుబడులు, వృత్తిపరమైనడీల్స్‌పై దృష్టిసారించింది. రాజ్‌పుత్ కుటుంబం తమ ఫిర్యాదులో రియా 15 కోట్ల రూపాయలు విడతలవారీగా సుశాంత్ ఖాతా నుంచి తన ఖాతాకు బదిలీ చేసుకుందని ఆరోపించారు.

# పిక్నిక్ స్పాట్‌లో దారుణం: భర్తను కట్టేసి భార్యపై సామూహిక లైంగిక దాడి



**భోపాల్, అక్టోబరు 25:** స్వచ్ఛనగరంగా రికార్డు సాధించిన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన రెండు అత్యాచారఘటనలు సభ్యసమాజాన్ని ఉలికిపాటుకు గురిచేసాయి. ఒకటి రేవాలో జరిగితే మరోటి ఇండోర్‌లో జరిగింది. కోల్‌కత్తాలోని ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీడాక్టర్ హత్యాచార సంఘటన తర్వాత కూడా కేంద్రం చెపుతున్న కఠిన చర్యలు ఎక్కడా కనిపించడంలేదు. ఘోరాలు యథావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో కూడా ఇద్దరు మైనర్లపై అత్యాచారానికి ఒడిగట్టారు. రేవా కేసులో అయితే మరింతదారుణంగా ఉంది. ఒక జంట దేవాలయం సమీపంలోని ఒక పిక్నిక్ స్పాట్‌కువెళ్లింది. దుండగులు వారిపై దాడి చేసారు. భర్తను చెట్టుకు కట్టేశారు. ఆతని భార్యపై సామూహిక అత్యాచారంచేసారు. అంతేకాకుండా ఈరేపిస్టులు పైశాచికంగా దాడిని చిత్రీకరించి విడియోను ఆన్‌లైన్‌లో పెడతామని, పోలీసులకు ఫిర్యాదులు చేస్తే కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. ఈనెల 21వ తేదీ ఈసంఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఆ తర్వాతరోజునే పోలీసులు కేసు నమోదుచేసి కొందరు అనుమానితులను అరెస్టు చేసారు.ఇక ఇండోర్‌లో అయితే మానసికంగా సతమతం అవుతున్న మహిళపై ఒక దినసరి కూలీ లైంగిక దాడికి పాల్పడ్డాడు. సిసిటివిఫుటేజీలో ఈమహిళ అర్థనగ్నంగా అక్కడ రక్తస్రావంతో తిరుగుతున్నట్లు కనిపించింది. నగరంలోని సదర్‌బజార్ ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. సోను అనే వ్యక్తి ఈమెపై ఈ దాడి చేసాడు. ఈ మహిళను మురుగుశుద్ధి కేంద్రం సమీపంలోకి తీసుకెళ్లాడని కనిపించింది. ఆతడిని అదుపులోకి తీసుకోగా నేరం అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలపై కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ జీతుపట్వారి అధికార బిజెపిపై మండిపడ్డారు. ఎంపి బిడ్డ నగ్నంగా రోడ్డుపై తిరుగుతుంటే సీఎం వేడుకల్లో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేసారు. లాడ్లీబెహనా యోజనా అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఇదే తరహాలో 2023లో ఉజ్జయినలో కూడా ఒక అత్యాచారం కేసునమోదయింది. ఒక మైనర్ బాలికను లైంగికంగా హింసించి రక్తస్రావం జరుగుతుండగా వీధుల్లో వదిలేసారు. సాయంచేయాలని ఇంటింటికీ వెళ్లి తలుపు తట్టినా ఎవ్వరూ కనికరించకపోవడం దారుణంగా మారింది. రెండు గంటలవద్ద ఆమె అలాగే ఇంటింటికీ వెళ్లి అభ్యర్థించడం కనిపించింది. సుమారు 500 ఇళ్లు, రెస్టారెంట్లు కూడా ఆమెను విస్మరించాయి. ఒక దేవాలయ పూజారి ఆమెను ఆసుపత్రిలో చేర్పించి పోలీసులకు ఫిర్యాదు చేసేంతవరకూ ఆబాలికకు న్యాయం జరగలేదు.

# డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి ఎలన్‌మస్క్ ఆర్థిక అండదండలు

## రూ. 470 కోట్లు అందజేత : అంతర్జాతీయ మీడియా



**వాషింగ్టన్, అక్టోబరు 25:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతివ్వడమే కాకుండా పెద్ద మొత్తంలో విరాళాలు అందజేస్తున్నారు. ట్రంప్ తరఫున ప్రచార కార్యక్రమాల నిర్వహణ కోసం తాజాగా మస్క్ మరో రూ.470 కోట్లు అందజేసినట్లుగా ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అధ్యక్ష ఎన్నికల ప్రచారాల్లో ట్రంప్‌నకు గానీ, బైడెన్‌కు గానా తనవైపు నుంచి ఆర్థిక సహకారం అందబోదంటూ గతంలో ప్రకటించిన మస్క్ తాజాగా ట్రంప్ తరఫున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న పొలిటికల్ యాక్షన్ కమిటీ (పిఎసి)కి పెద్ద మొత్తంలో విరాళాలు కుమ్మరిస్తుండటం గమనార్హం.

విరాళాలు ఇవ్వడమే కాకుండా మస్క్ ట్రంప్ కోసం ముమ్మర ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఫిలడెల్ఫియాలో ట్రంప్‌నకు మద్దతుగా సోలో క్యాంపెయిన్ నిర్వహించారు. ట్రంప్ ప్రచార కార్యక్రమాల కోసం పొలిటికల్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసి 75 మిలియన్ డాలర్ల విరాళాన్ని ఇచ్చారు. ముఖ్యంగా అధ్యక్ష ఎన్నికలను ప్రభావితం చేసే స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్‌నకు మద్దతుగా భారీగా ఖర్చు పెడుతున్నారు. ఓటర్లను ట్రంప్‌నకు అనుకూలంగా మార్చేందుకు మస్క్ తాయిలాలు ఇస్తున్నట్లుగా, వాక్ స్వాతంత్ర్యం, తుపాకీ హక్కులపై తాము రూపొందించిన పిటిషన్‌పై సంతకాలు చేసిన ఓటర్లకు ఆయన డబ్బులు పంచుతున్నట్లు సమాచారం.

ఇదిలా ఉంటే తాను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌కు కేబినెట్‌లో చోటిస్తానని అలా కానిపక్షంలో సలహాదారుడిగానైనా నియమించుకుంటానని ట్రంప్ ఇటీవల జరిగిన ఓ ర్యాలీలో ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై మస్క్ సానుకూలంగా స్పందిస్తూ 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ'కి నేతృత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. మరోవైపు మస్క్ తానే సృష్టించినట్లుగా చెబుతున్న పొలిటికల్ యాక్షన్ కమిటీపై మిషిగన్, నార్త్ కరోలినా ఎన్నికల బోర్డు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కమిటీ ఓటర్ల సమాచారాన్ని దుర్వినియోగం చేస్తోందని అనేక మందిపై నిఘా వేస్తోందనే ఆరోపణలు ఉన్నాయి.

# ఎన్సీపీలో చేరిన బాబా సిద్దిఖీ తనయుడు జిశాన్



**ముంబయి, అక్టోబరు 25:** మహారాష్ట్ర ఎన్సీపి పవార్ వర్గం నేత బాబా సిద్దిఖీ కుమారుడు జిశాన్ సిద్దిఖీ కూడా ఎన్సీపి కండువా కప్పు కున్నారు. కాంగ్రెస్‌లో టికెట్ దక్కకపోవడంతో అతడు అజిత్ పవార్ వర్గంలో చేరినట్లుగా సమా చారం. ఎన్సీపి తరఫున బాంద్రా ఈస్ట్ నుంచి జిశాన్‌ను బరిలో దింపుతున్నట్లుగా పార్టీ వెల్లడించింది. గతంలో జిశాన్ కాంగ్రెస్ టికెట్‌పై వంద్రే ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలతో పార్టీ ఆయన్ను బహిష్కరించింది. దీంతో ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి అతడికి టికెట్ దక్కలేదు. ఎన్సీపి పవార్ వర్గం నేత, జిశాన్ తండ్రి బాబా సిద్దిఖీ కొద్దిరోజుల క్రితమే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ చేతిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఎన్సీపీలో చేరడంతో ప్రాధన్యం సంతరించుకుంది. పార్టీలో చేరిన అనంతరం జిశాన్ మాట్లాడుతూ నాకు, నా కుటుంబానికి ఇది ఎంతో ముఖ్యమైన రోజు. మేము కష్టంలో ఉన్నప్పుడు మా వెంట ఉండి ధైర్యం చెప్పిన అజిత్ పవార్, ప్రఫుల్‌పటేల్, సునీల్ తట్కరేలకు కృతజ్ఞతలు. బాంద్రా నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్నాను. ఇక్కడి ప్రజల ప్రేమ, మద్దతుతో మళ్లీ గెలుస్తానని నమ్ముతున్నాను అని అన్నారు. బాబా సిద్దిఖీ 1999, 2004, 2009లో బాంద్రా వెస్ట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004, 2009లో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. దాదాపు అయిదు దశాబ్దాలపాటు కాంగ్రెస్‌పార్టీలో ఉన్న సిద్దిఖీ కొన్ని నెలల కిందట ఎన్సీపిలో చేరారు. ప్రజాసేవ చేయడంతోపాటు గ్రాండ్‌గా పార్టీలు నిర్వహిస్తుంటారని ఆయనకు పేరుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్సీపి పవార్ వర్గం అభ్యర్థుల రెండో జాబితాను ప్రకటించింది. ఇందులోను బాబా సిద్దిఖీ కుమారుడు జిశాన్‌కు బాంద్రా స్థానం నుంచి టికెట్ కేటాయించనట్లుగా ప్రకటించింది. ఇటీవల ఈ పార్టీ మొదటి జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధినేత అజిత్ పవార్ అతడి కుటుంబానికి కంచుకోట అయిన బారామతి స్థానం నుంచి పోటీ చేయనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న ఒకే దశలో పోలింగ్ జరగనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది. అయితే శివసేన, ఎన్సీపి చీలిక తర్వాత జరుగుతున్న తొలిఅసెంబ్లీ ఎన్నికలు కావడంతో మహారాష్ట్ర ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

# సైనికదళాల ఉపసంహరణ నెలాఖరుకు పూర్తి

## తాత్కాలిక స్థావరాలు కూడా తొలగింపు



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** భారత్ చైనా సరిహద్దుల్లో రెండుదేశాల భద్రతా బలగాల ఉపసంహరణ ఈనెలాఖరుకు పూర్తికావచ్చని ఆర్మీ వర్గాలు పేర్కొంటున్నాయి. మంగళవారం నాటికి 2020 ఏప్రిల్ 20వ తేదీనాటికి ముందున్న స్థితికి వస్తుందని ఆర్మీవర్గాల సమాచారం. కొంతమేర తాత్కాలిక మౌలికవనరులు, షెడ్లు లేదా టెంట్లు వంటి వాటిని కూడా తొలగించడం జరుగుతుందని, క్షేత్రస్థాయి కమాండర్లు తమ నిరంతర సమీక్షలు, సమావేశాలు మాత్రం కొనసాగిస్తారని తెలుస్తోంది. ఒక్కోవైపున నిఘా వ్యవస్థలు ఉంటాయి. దేశ్‌పాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో ఈ నిఘా మరింతగా ఉంటుందని, పెట్రోలింగ్‌కువెళ్లేముందుగా సమాచారం కూడా ఇచ్చిపుచ్చుకోవడం జరుగుతుందని తెలుస్తోంది. గతవారంలోనే రెండుదేశాలు ఎవరికివారు పెట్రోలింగ్ నిర్వహించుకునేందుకు ఒప్పందం జరిగింది. దీనితో ఏళ్లతరబడి కొనసాగుతున్న మిలిటరీ, దౌత్యపరమైన ఉద్రిక్తతలకు తెరపడనట్లయింది. ప్యాంగాంగ్ సరస్సు ప్రాంతంలో 2020 మేనెలనుంచి తరచూఈ ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. లడక్‌లోని గాల్వాన్ లోయలో కూడా జూన్‌నెలలో జరిగిన ఘర్షణలో 20 మంది భారత సైనికులు చనిపోయిన సంగతి తెలిసిందే. వారాలు నెలల తరబడి గాల్వాన్ హింస రెండుదేశాలమధ్య కూడా కొనసాగింది. దీనితో ఈప్రాంతాల్లో మిలిటరీ మోహరింపు అనివార్యం అయింది. నిర్ధారణకాని అంతరాజతీయ సరిహద్దు వెంబడి ఎవరికి వారు కలుదువ్వుకుంటుండటం కనిపించింది. అయితే గత ఏడాది ఆగస్టులో 70 వేల మంది సైనికులు, 90 ట్యాంకులు ఈ ప్రాంతానికి రవాణా అయ్యాయి. వందలాదిగా యుద్ధవాహనాలు కూడా వచ్చాయి. సుఖోయ్ యుద్ధవిమానాలు, జాగ్వార్ యుద్ధవిమానాలు తూర్పులడక్‌లో మోహరించడంతో యుద్ధవాతావరణాన్ని తలపించింది. అదేస్థాయిలో చైనా కూడా సైనికులను మోహరించింది. తూర్పులడక్‌నుంచి ఉత్తరప్రాంతం వరకూ కూడా ఈ మోహరింపు జరిగింది. తూర్పు కమాండ్ వద్దకూడా ఆర్మీ ఇరువైపులా మోహరించాయి.

# కెనడాలో ఘోర రోడ్డు ప్రమాదం

## టెస్లా కారులో చెలరేగిన మంటలు, నలుగురు భారతీయులు మృతి



**టొరంటో, అక్టోబరు 25:** కెనడాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టొరంటో సమీపంలో అర్ధరాత్రి సమయంలో ఓ టెస్లా కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు భారతీయుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. మృతుల్లో ఇద్దరు గుజరాత్‌లోని గోద్రాకు చెందిన వారిగా గుర్తించారు. గోద్రాకు చెందిన కేతా గోహిల్ (30), నిల్ గోహిల్ (26), మరో ఇద్దరితో టెస్లా కారులో ప్రయాణిస్తున్నారు. అయితే, వీరు ప్రయాణిస్తున్న కారు టొరంటో సమీపంలోని డివైడర్‌ను ఢీకొట్టింది. తర్వాత కారులో మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన తర్వాత కారు బ్యాటరీకి మంటలు అంటుకున్నట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా ప్రాణాలు కోల్పోయారు. అటుగా వెళ్తున్న వాహనదారులు కారులోని వారిని రక్షించేందుకు ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మృతుల్లో ఇద్దరు ఇటీవలే కెనడా పౌరసత్వం పొందినట్లుగా తెలిసింది.

# బిష్ణోయ్ సోదరుడి ఆచూకీ చెపితే రూ.10 లక్షల రివార్డు

## ఎన్ఐఎ లుకౌట్ నోటీసులు కూడా జారీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌సోదరుడు అన్మోల్‌బిష్ణోయ్ ఆచూకి చెప్పినవారికి పదిలక్షల రూపాయలు రివార్డు ఇస్తామని జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ ప్రకటించింది. ప్రస్తుతం జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్‌బిష్ణోయ్‌కు వరుసకు తమ్ముడవుతాడు. సల్మాన్‌ఖాన్ నివాసం ముందు జరిగిన కాల్పుల సంఘటనలో అన్మోల్ ప్రమేయం ఉందన్న సమాచారంతో ఎన్ఐఎ ఆతడిపై నిఘా పెంచింది. అన్మోల్ బిష్ణోయ్ అలియాస్ భాను ప్రస్తుతం కెనడాలో ఉంటున్నట్లు ఎన్ఐఎ అనుమానిస్తోంది. అంతేకాకుండా అమెరికాకు తరచూ ప్రయాణిస్తున్నట్లు కూడా గుర్తించింది. మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్యకేసులో అన్మోల్ పాత్రకూడా ఉందని, తెరవెనుక కుట్ర అంతా ఆతడిదేనని ఎన్ఐఎ అనుమానిస్తోంది. ముంబయిలోని బాంద్రాలో ఈనెల 12వ తేదీ మాజీ మంత్రి సిద్దికీని నలుగురు సాయుధ దుండగులు అతిసమీపంనుంచి కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఈకేసులో సల్మాన్ ఇంటివద్ద పేలుళ్లకేసులోని ఇద్దరు నిందితులకు కోర్టు బెయిల్ నిరాకరించింది. అన్మోల్ ఒత్తిడితోనే వారంతా ఖాన్‌ను హత్యచేసేందుకు కుట్రచేసారని పోలీసులు అభియోగాలునమోదుచేసారు. అన్మోల్, లారెన్స్ ఇద్దరూ కూడా పంజాబ్‌లోని ఫాజిల్కానుంచి వచ్చినవారే. లారెన్స్ ప్రస్తుతం గుజరాత్‌లోని సాబర్మతిజైలులో ఉన్నాడు. గత ఏప్రిల్‌లోనే అన్మోల్‌పై లుకౌట్‌నోటీస్ జారీ అయింది. తొమ్మిది మంది నిందితులపై ఎన్ఐఎ కేసులునమోదుచేసింది. వీరిలో బిష్ణోయ్ సోదరులు కూడా ఉన్నారు.ఢిల్లీ, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఉగ్రతరహా దాడులుచేసేందు నిధులు సేకరించడంలో నిమగ్నం అయ్యారని వీరిపై ఆరోపణలున్నాయి.

# బిన్‌లాడెన్ స్థావరంలో పాక్ మెగా ఉగ్ర ఫ్యాక్టరీ

## పసిగట్టిన భారత్ ఇంటెలిజెన్స్



**అబోటాబాద్ (పాకిస్థాన్), అక్టోబరు 25:** ప్రపంచం విస్తుపోయే విధంగా పాకిస్థాన్ ఓ మెగా ఉగ్ర ఫ్యాక్టరీని అబోటాబాద్‌లో నడుపుతోంది. ఈ విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. ఈ ఉగ్ర శిబిరాన్ని ఏకంగా సైన్యంలోని కీలక జనరల్ పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆంగ్లపత్రిక ఎన్డీటివి కథనంలో పేర్కొంది. నిషేధిత ఉగ్ర సంస్థలు, లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిద్దీన్లు ఏకంగా పాక్ సైనిక స్థావరం పక్కనే సంయుక్తంగా ఓ మెగా టెర్రర్ క్యాంప్‌ను ఏర్పాటు చేశాయి. ఇందులోకి అనుమతి లేకుండా బయటి వ్యక్తులు అడుగుపెట్టడం అసాధ్యం. పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీకి చెందిన ఓ గుర్తుతెలియని జనరల్ దీనిని పర్యవేక్షిస్తున్నారు. ఇక్కడ యువకులు, యువతకు ఆయుధ వినియోగం, ఇతర టెర్రర్ కార్యకలాపాల్లోను శిక్షణ ఇస్తున్నారు. గతంలో అబోటాబాద్‌లోని ఓ సేఫ్‌హౌస్‌లోనే అల్‌ఖైదా ఉగ్ర సంస్థ నాయకుడు దాక్కొన్నాడు. 2011 మే నెలలో అమెరికా కమాండోలు రహస్యంగా హెలికాప్టర్లలో ఇక్కడికి వచ్చి లాడెన్‌ను మట్టుబెట్టడంతో ప్రపంచం మొత్తం అవాక్కయింది. ఆ తర్వాత పాకిస్థాన్ ఆ ఇంటిని పూర్తిగా ధ్వంసం చేసింది. అదే స్థలంలో ఇప్పుడు అక్కడి సైన్యం కొత్తగా ఉగ్రవాద శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అనుమానిస్తున్నారు. ఈప్రదేశంపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. టెర్రర్ చీఫ్‌లు హాఫీజ్ సయీద్, మసూద్ అజర్,సయ్యద్ సలావుద్దీన్‌లు ఈ శిబిరాన్ని సందర్శించినట్లు తెలుస్తోంది. ఇది పాకిస్థాన్‌లోనే అతిపెద్ద టెర్రర్ క్యాంప్‌గా ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. లష్కరే, జైషే, హిజ్బుల్ సంస్థలు ఇక్కడే నియామకాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్లుగా జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడులు తీవ్రం కావడంతో అబో టాబాద్‌లో ఉగ్రశిబిరం అంశం వెలుగులోకి రావడం గమనార్హం.

26-10Pg6exHMNWJQE.qxd:26-10Pg6exHMNWJQE.qxd 01/01/01 10:10 AM Page 1



# క్రీడారంగానికి పారిశ్రామికవేత్తల తోడ్పాటు అవసరం

## - పిపిపి విధానం అమలుకు ప్రభుత్వం కృషి
## - శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు



**మంగళగిరి,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** క్రీడారంగం అభివృద్ధికి పారిశ్రామికవేత్తల తోడ్పాటు అవసరమని ఆదిశగా ఏపిఐఐసీ కూడా సహకరించాలని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు,గుంటరు జిల్లా మంగళగిరి లోని ఏపిఐఐసి కార్యాలయంలో ఏపిఐఐసీ చైర్మణ మంతెన రామరాజును శాప్ చైర్మన్ మర్యాదపూర ్వకంగా కలిసి దుశా ్శలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భగా రవినాయుడు మాట్లాడుతూ క్రీడారంగం అభివృద్ధిలో పరి శ్రమలు,కార్పొరేట్ కంపెనీల పాత్ర కీలకమని పారి శ్రామికవేత్తలు కూడా ఆర్థికంగా తోడా ్పటునందిస్తే క్రీడారంగంలో సత్ఫలితాలను సాధించవచ్చున్నారు.సీఎం చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉన్నారన్నారు.అలాగే క్రీడారంగం అభివృద్ధికి పిపిపి విధానం అమలుపైత్ర్యేక దృష్టిసారిస్తున్నామన్నారు.ఏపిని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని వివరించారు. దీనిలో భాగంగా ఏపిఐసిసి చైర్మన్‌గా తమరు కూడా పారిశ్రమికవేత్తలు క్రీడారంగాన్ని ప్రోత్సహించేలా ప్రభావతం చేయాలని కోరారు.దీనిపై మంతెన రామారాజు కూడా సానుకూలంగా స్పందించారు.ఈ సందర భంగా ఆయన మాట్లాఉుతూ క్రీడారంగంలో పిపిపి విధానాన్ని అమలుచేయడం ఒక బృహత్తర కార్యక్రమమన్నారు.కీడ్రారంగాన్ని అభివృద్ధి చేయడంలో ఏపిఐఐసి నుంచి అందించాలి ్సన పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని తనవంతు సాయశక్తుల కృషిచేస్తానని రామరాజు బదులిచ్చారు.

# ఉచిత ఇసుకపై జిల్లా నేతలు అధికారులతో సమీక్షించిన ఇన్‌చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ధవళేశ్వరం కాటన్ అతిథి గృహంలో శుక్రవారం రాత్రి ఉచిత ఇసుకపై జిల్లా నేతలు, అధికారులు, మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాలొ ్గన్న ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు, కలెక్టర్ ప్రశాంతి, జేసి ఎస్ చిన్న రాముడు, ఆర్డీఓలు రాణి సుస్మిత, ఆర్. కృష్ణ నాయక్, పోలవరం సీఈ నరసింహమూర్తి, ఎస్ఈజీ శ్రీనివాసరావు ఇతర అధికారులు డిమాండ్‌కు అనుగుణంగా ప్రజలకు ఇసుక సరఫరా చేయడానికి ఉన్న అడ్డంకులపై సమీక్ష అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సులువుగా ఇసుక లభించేలా సమస్యను వెంటనే పరిష్కరించాలని మంత్రి అన్నారు.

# విదేశీ, అంతర్రాష్ట్ర డ్రగ్స్ సరఫరాదారులు అరెస్ట్

## వివరాలు వెల్లడించిన హైదరాబాద్ సిపి ఆనంద్



**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 25, ప్రభాత వార్త:** విదేశీ డ్రగ్‌పెడ్లర్‌ను నగర పోలీసులు అరెస్ట్ చేయడమే కాకుండా అతని వద్ద నుండి విలువైన మత్తు పదార్థా లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నగర పోలీసు కమీషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. శుక్రవారం నగర పోలీసు కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలను వెల్లడించారు. మహ్మద్ అబ్దుల్ రహ్మాన్ సౌత్‌డార్ఫన్, సూడాన్ దేశస్థుడు. 2016 సంవత్సరంలో సంవత్సరం చెల్లబాటు అయ్యే స్టూడెంట్ వీసా పొంది హైదరాబాద్‌కు చేరుకున్నాడు. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయాలని నిర్ణయించుకున్నాడు. గురువారం సాయంత్రం విశ్వసనీయ సమాచారం మేరకు హుమయూన్‌నగర్ పోలీసులు, హెచ్‌న్యూటీం సంయుక్తంగా రహ్మాన్‌ను అదుపులోకి తీసుకన్నారు. అతని వద్ద నుంచి 50 గ్రాముల ఖరీదైన ఎండిఎం డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు రహ్మాన్ అరెస్ట్ చేసినట్లు కమిషనర్ అధికారికంగా వెల్లడించి తదుపరి చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. కంచన్‌భాగ్ పోలీసులు,హెచ్‌న్యూ సంయు క్తంగా విశ్వసనీయ సమాచారం మేరకు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి అంతరాష్ట్ర డ్రగ్ సరఫరాదారు, స్థానిక డ్రగ్‌పెడ్లర్లను అదుపులోకి తీసుకు న్నారు. కమీషనర్ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం.. కేరళ రాష్ట్రానికి చెందిన ఇంటర్ స్టేట్ డ్రగ్ పెడ్లర్ మహ్మద్ ఇమ్రాన్, హైద రాబాద్‌కు చెందిన మహ్మద్ ఇమ్రాన్, చందానగర్‌కు చెందిన నవీన్ మత్తు పదార్థాల అమ్మకం సాగించసాగారు. కంచన్‌భాగ్ పోలీసులు, హెచ్‌న్యూ సిబ్బంది వీరిని అదుపులోకి తీసుకున్నారు. వీరివద్ద నుండి 80 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్,10ఎల్ఎస్‌డిబ్లాస్ట్స్, మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# ఇండిగో విమానానికి బాంబు బెదరింపు

## తనిఖీలు నిర్వహించి బాంబు లేదన్న అధికారులు

**శంషాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ నుంచి జార్ఖండ్ వెళ్లా ల్సిన ఇండిగో విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరించి అగాంతకులు కలకలం సృష్టించారు. శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయం నుంచి జార్ఖండ్ వెళ్లాల్సిన విమానానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. అందులో ఉన్న ప్రయాణికులను కిందికి దింపి సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు సిఐఎస్ఎఫ్ సిబ్బంది వెంటనే అవిమానాన్ని నిలిపివేసి తనిఖీలు నిర్వహించారు. పేలుడు పదార్థాలను పసిగట్టే వస్తువులతోపాటు మెటల్ డిటెక్టర్ శునకాలను రంగంలోకి దింపి విమానంలో అణువణువునా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వ హించారు. అందులో ఎలాంటి పేలుడు పదార్థం లభించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలోని విమానాలకు ఈ నెలలో వచ్చిన ఐదవ ఫేక్ బాంబు బెదిరింపుగా అధికారులు పేర్కొన్నారు.

# తప్పుడు ధ్రువీకరణపత్రాల కేసులో శ్రీకాంత్‌గౌడ్ లొంగుబాటు

## తన వాహనంలో విడిచిపెట్టిన మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 25, ప్రభాతవార్త:** మాజీమంత్రి శ్రీని వాస్‌గౌడ్ సోదరుడు శ్రీకాంత్‌గౌడ్ పోలీసుల ఎదుట లొంగిపోవడం సంచ లనంగా మారింది. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ పల్లి శివారులోని 523 సర్వే నంబర్‌లోని ప్రభుత్వం భూమిని తప్పుడు ధ్రువీకరణ పత్రాలు.. సంతకాలతో ప్లాట్లుగా చేసి విక్రయాలు చేసిన వ్యవహా రంలో నలుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు అయిన సంగతి తెలిసిందే. మహ బూబ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలోన కేసు నమోదు విచారణ చేపట్టిన పోలీసులు ముగ్గురిని రిమాండ్ చేశారు. ఎ4గా ఉన్న శ్రీకాంత్‌గౌడ్ కొన్నిరోజులుగా బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయించినప్పటికీ ఫలితం లేకపోవడంతో లొంగిపోయారు. మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ తన సోదరుడిని స్వయంగా వాహనంలో తీసుకొచ్చి మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ ్టేషన్ లో వదిలిపెట్టారు. కాగా శ్రీకాంత్‌గౌడ్ లొంగిపోతున్న విషయం తెలు సుకు న్న పలువురు బిఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు.

# డబుల్‌బెడ్ ఇళ్ల కోసం ప్రజావాణికి భారీగా తరలివచ్చిన మహిళలు

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 25, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 509దరఖాస్తులు అందాయి. వీటిలో మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 200దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 76దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 57దరఖాస్తులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 35దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణీ ద్వారా 5దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 136 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా. జి. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.



# నదీ ప్రవాహం తగ్గిన వెంటనే అందుబాటులోకి ఓపెన్ రీచ్‌లు

## బోట్స్‌మ్యాన్ సొసైటీ సభ్యులతో సమస్యలపై చర్చించిన మంత్రి రామానాయుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, శాసనసభ్యులు, మైనింగ్, ఇరిగేషన్ అధికారులతో కలిసి వాడపల్లి, ఔరంగాబాద్ ఇసుక ర్యాంపులను క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, బోట్స్‌మ్యాన్ సొసైటీ సభ్యులతో ముఖాముఖి సంభాషించి, వారి ఇబ్బందులు తెలుసుకుని, అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు మరింత సరళీకృత విధానంలో వినియోగదారులకి అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగా నేడు క్షేత్రస్థాయిలో ఇసుక ర్యాంపులు పరిశీలన నిమిత్తం రావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఇష్టానుసారం ఇసుక దోపిడీ చేసిందన్నారు. నేషనల్ ట్రిబ్యునల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అభ్యంతరాలు ఉండటం వలన కొన్ని ఇసుక ర్యాంపులను ప్రారంభించలేకపోయామని, దీంతో ప్రారంభించిన ఇసుక ర్యాంపులు పైనే ఒత్తిడి ఉండటం క్షేత్రస్థాయి పరిశీలన చేసిన సందర్భంలో గమనించడం జరిగిందని పేర్కొన్నారు. బోట్స్‌మ్యాన్ సొసైటీ సభ్యులతో తీసుకువచ్చే ఇసుకను ఆన్లైన్, ఆఫ్‌లైన్ విధానంలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా, సమస్యను పరిష్కరించి వినియోగదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా గోదావరిలో అటు కృష్ణానదిలో వరద ప్రభావం ఉందని దీనిని అధిగమించి వినియోగదారులకు పూర్తిస్థాయిలో ఇసుకను అందజేస్తామన్నారు. ఓపెన్ రీచ్‌లు కూడా ప్రారంభమైతే వినియోగదారుల డిమాండ్ తగ్గట్టుగా అందరికీ అందుబాటులో ఇసుక ఉంటుందనే విషయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. వినియోగదారులకు డిమాండ్‌కు అనుసరించి ఇసుకను అందుబాటులో ఉండేలా రెవెన్యూ, ఇరిగేషన్, మైన్స్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆదేశించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 30 నుంచి 40 వేల కోట్లు రూపాయలను ఇసుకపై అక్రమ ఆదాయాన్ని సమకూర్చుకుందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పథకం ద్వారా ప్రజలకు ఉచితంగానే ఇసుకను అందించాలని ప్రభుత్వ నిర్ణయానికి అందరూ సహకరించాలని మంత్రి కోరారు. వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లపై ఇసుకను ఉచితంగా తీసుకుని వెళ్లవచ్చు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే స్పష్టం చేశారన్నారు. ఈ విధానానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు అధికారులు పని చెయ్యాల్సి ఉంటుందని, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరదనీరు తగ్గిన తరావ్త మరో వారం, పది రోజుల్లో ఓపెన్‌రీచ్‌లను పూర్తి స్థాయిలో ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందన్నారు. సముద్ర తీర ప్రాంతంలో 50 కిలోమీటర్ల దూరంలో ఇసుకను త్రవ్వేందుకు అనుమతులు లేదని ఎన్జీటీ వారి ఉత్తర్వులు మేరకు తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు అవసరమైన ఇసుక కొవ్వూరు రాజమండ్రి నుంచి వినియోగదారులకు అందుబాటులో అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇసుకరీచ్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చే విధంగా కలెక్టర్‌కు, మైన్స్ డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ప్రజలకు పూర్తిస్థాయిలో ఉచిత ఇసుకను ఆన్లైన్ ఆఫ్‌లైన్ విధానంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆ దిశగా ప్రతీరోజూ ఇసుక ర్యాంపులను పరిశీలించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో త్రవ్విన ఇసుకకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆ మేరకు జిల్లా కలెక్టర్‌కు, అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బోట్స్‌మ్యాన్ సొసైటీలకు అక్టోబర్ 13 నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను చెలి ్లంపులు జరుపుతామని ఆ మేరకు అధికారులకి స్పష్టంగా ఆదేశించడం జరిగిందన్నారు. ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే వారు రాకపోతే ఆఫ్ లైన్‌లో వచ్చిన వారికి ఇసుకను అందించే విధంగా అధికారులు సహకరించాలన్నారు.

వాడపల్లి ఇసుక ర్యాంపు ద్వారా ప్రతీరోజూ 5వేల టన్నులు బయటకి వెళ్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ ప్రక్రియను కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. దీనివలన డిమాండ్ తగ్గి సప్లై పెరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా అన్ని రీచ్‌లలో ఇసుక లభ్యత ఉంటుందో అంతా మార్కెట్‌లోనికి పంపించడం వలన ఇసుక డిమాండ్ తగ్గి సప్లై పెరుగుతుందని తద్వారా బ్లాక్ మార్ట్ మార్కెటింగ్ కూడా నిరోధించ వచ్చునని మంత్రి పేర్కొన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు వెంట శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, బత్తుల బలరామకృష్ణ, కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఆర్డీఓ ఆర్.కృష్ణనాయక్, రాణి సుస్మిత, ఏడి మైన్స్ డి ఫణి బూషణ్ రెడ్డి, పోలవరం సిఈ నరసింహమూర్తి, ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాసరావు, కొవ్వూరు డిఎస్పి దేవకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మఆలయంలో 30న శ్రీ మహాలక్ష్మి యాగం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 25, ప్రభాత'వార్త' :** ఈనెల 30న ధనత్రయోదశి సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. రు.1000ల రుసుము గల ఈటికెట్లతో ఉదయం 8గంటలకు దంపతులు నూతన యాగశాలలో జరిగే ఈ యాగంలో పాల్గొనాలని తెలిపారు. - దుర్గమ్మ సేవలో మంత్రి నారాయణ: దుర్గమ్మను శుక్రవారం రాష్ట్ర మున్సిపల్, అర్బన్ డెవలెప్‌మెంట్ శాఖ మంత్రి పి నారాయణ, కేంద్ర హడ్కో అధికారులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు.
వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - దుర్గమ్మవారి సేవలో హైకోర్టున్యాయమూర్తి: దుర్గమ్మవారిని శుక్రవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె సుమతి దంపతులు తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. న్యాయమూర్తి దుర్గమ్మ వారి పంచ హారతుల కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేద పండితులు వేదా శీర్వచనాలు పలికారు. - సౌందర్య లహరి, శివానందలహరి పారా యణం : దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం కళావేదికపై వి ప్రసన్న కుమార్ బృందం సౌందర్యలహరి, శివానందలహరి లను తమ శిష్యులతో కలిసి పారాయణం చేసి భక్తులను రంజింపచేశారు.



మంత్రి నారాయణ, హడ్కో అధికారులకు దుర్గమ్మవారిచిత్రపటం అందిస్తున్న ఇఓ కెఎస్ రామారావు

# రేపటితో ముగియనున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

## నాలుగోరోజు 67 శాతం హాజరు
## నేడు పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్ పరీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఈ నెల 21 నుంచి తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు రేపటి (ఆదివారం)తో ముగియనున్నాయి. నాలుగు రోజులుగా మెయిన్స్ పరీ క్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం క్వాలిఫైయింగ్ టెస్ట్ జనరల్ ఇంగ్లీష్ జరుగగా.. మంగళవారం పేపర్-1 జనరల్ ఎస్సే పరీక్ష జరగింది, బుధవారం పేపర్-2 హిస్టరీ, కల్చర్ అండ్ జియోగ్రఫీ పరీక్ష జరిగింది. గురువారం పేపర్-3 ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్ అండ్ గవర్నెస్ పరీక్ష జరగగా.. శుక్రవారం పేపర్-4 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ పరీక్ష జరిగింది. మంగళవారం నుంచి సబ్జెక్టు పరీక్షలు ప్రారంభం అయ్యాయి. సోమవారం జరిగిన క్వాలిఫైయింగ్ పరీక్ష జనరల్ ఇంగ్లీష్‌కి 31,383 మందికి గానూ 22,744 మంది(72.40 శాతం) మంది హాజరు కాగా.. ఆ తరువాత నుంచి జరిగే సబ్జెక్టు వారీ పరీక్షలకి 70 శాతం లోపు హాజరు ఉంటుంది. శుక్రవారం జరిగిన పేపర్-4 ఎకానమీ అండ్ డెవలప్ మెంట్ పరీక్షకు 31,383 మందికి గానూ 21,759 మంది హాజర య్యారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహి స్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లోని 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రిలిమ్స్ పరీక్ష అనంతరం మెయిన్స్‌కి 31,383 మందిని ఎంపిక చేశారు. వారికి హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 27 కలిపి ... మొత్తం 46 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. రేపటి(అక్టోబర్ 27)తో పరీక్షలు ముగియనున్నాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష కావడంతో.. మధ్యాహ్నం 1.30 గంటలకే పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తున్నారు. 1.30 లోపుగా వచ్చిన అభ్యర్థులను మాత్రమే పరీక్షా కేంద్రాల్లోనికి పోలీసులు అనుమతిస్తున్నారు. నేడు(అక్టోబర్ 26న) పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్ పరీక్ష జరగనుండగా.. రేపు(అక్టోబర్ 27న) చివరి పరీక్ష పేపర్-6 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ పరీక్ష జరగనుంది. దీంతో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ముగియనున్నాయి.

# ఎప్‌సెట్(బైపిసి) కౌన్సెలింగ్‌కు ముగిసిన వెబ్‌ఆప్షన్లు


## 10,354 మంది వెబ్‌ఆప్షన్లు.. 28న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఇంటర్మీ డియట్‌లో బైపీసీ గ్రూపునకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఎప్‌సెట్-2024లో (బైపీసీ) విభాగంలో కౌన్సె లింగ్‌కు సంబంధించిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ గురు వారం(అక్టోబర్ 25)తో ముగిసింది. ఎప్‌సెట్ (బైపిపి) కౌన్సెలింగ్ ముగిసే సరికి 16,913 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో సుమారు 9786 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజర య్యారు. ఈ నెల 19 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నెల 21 నుంచి విద్యా ర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. బుధవారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగిసింది. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ కూడా గురువారంతో ముగి సింది. 10354 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. ఎప్‌సెట్(బైపీపీ) కౌన్సెలింగ్‌లో భాగంగా.. బీఫార్మ సీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజి నీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను చేపట్టను న్నారు. ఈ నెల 21 నుంచే ప్రారంభమైన వెబ్ ఆప్షన్లకి 10354మంది విద్యార్థులు వెబ్‌ఆప్షన్లను ఇచ్చా రు. అన్ని కోర్సుల్లో కలిపి 9531 సీట్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఈ నెల 28న మొదటివిడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 28 నుంచి 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లిం చి సెల్ఫ్ రిపోర్టింగ్‌న చేయాల్సి ఉంటుంది. 212 బీ ఫార్మసీ కాలేజీల్లో 7,835 సీట్లు... 72 ఫార్మా డీ కాలేజీల్లో 1449 సీట్లు అందుబాటులో ఉన్నా యి. రెండు కాలేజీల్లో 51 బయో మెడికల్ ఇంజనీరింగ్ సీట్లు.. 4 కాలేజీల్లో 166 బయో టెక్నాలజీ సీట్లతోపాటు ఒక కాలేజీలో 30 ఫార్మాస్యూటికల్ సీట్లు అందు బాటులో ఉన్నాయి.

## గుజరాత్‌లో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌కు రూ.24,819 కోట్ల

# సాంప్రదాయేతర విద్యుత్ ట్రాన్స్‌మిషన్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** గుజరాత్‌లో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సాంప్రదాయేతర విద్యుత్ ట్రాన్స్‌మిషన్ రూ. 24819 కోట్లతో ఏర్పాటు చేయడానికి లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందుకొంది. టిబిసిబి ద్వారా మొదటి హెచ్‌విడిసి ప్రాజెక్టు ఖవ్డా లో 30జిడబ్ల్యు సాంప్రదాయేతర ఇందన పార్క్ అ త్య ం త కీ ల క వై న ప్ర దే శా ల కు వి ద్యు త్ ట్రాన్స్ మిషన్ చేయడానికి లోడ్ సామర్థ్యం పెంచుకోవడానికి



ఏర్పాటు చేయబోతున్నారు. కేంద్రప్రభుత్వ మంత్రిత్వశాఖ పరిధిలోని మహారత్న పవర్ గ్రిడ్ కంపెనీ 2024 సెప్టెంబర్ 30 నుంచి తనకున్న ట్రాన్స్‌మీషన్ సిస్టమ్‌తో 99.8శాతం మేరకు విద్యుత్ ప్రసారం చేస్తున్నది. 279 సబ్‌స్టేషన్లు, 178195 సికెఎం ట్రాన్స్ మిషన్ లైన్లతో 537,276 ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్‌లతో మానవ రహిత డిజిటల్ సొల్యూషన్‌తో మెరుగైన రీతిలో విద్యుత్ ప్రసారాలు గరిష్ఠ ప్రయోజనాలు అందేలా ఏలాంటినష్టాలు దొర్లకుండాచేస్తున్నది. ట్రాన్స్‌మీషన్ లాస్ చాలా తక్కువ మొత్తంలో ఉందని ఆ సంస్థ ప్రకటించుకొంది. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మహా రత్న ఎంటర్‌ప్రైజ్ గుజరాత్‌లో 6000 ఎండబ్ల్యు, 800 కెవి హెచ్‌విడిసి టెర్మినల్ మహా రాష్ట్రలో నాగరపూర్ కెపిఎస్2 800కెవి హెచ్‌విడిసి బైపోల్ లైన్ కపిఎస్2నాగపూర్ 1200కిమి మధ్య గుజరదాత్ మరియు వార్ధా ఎల్ఐఎల్ఓ ఆఫ్ వార్ధ మధ్య లైన్లు వివిధ ఈక్విప్‌మెంట్ లతో విద్యుత్ ట్రాన్సిమిషన్ చేస్తున్నాయి. మహారాష్ట్రలలోని నాగపూర్‌లో 765కెవిడి/సి లైన్ సరఫరా అసోసియేటెడ్ ఈక్విప్‌మెంట్ ఇంటరక్షన్‌ఆఫన్ టెర్మినల్ వివిధ అనుబంధ పరికాలతో సమర్థవంతంగాజరగుతున్నది.

# చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన జానీమాస్టర్

**హైదరాబాద్ (సైదాబాద్), అక్టోబరు 25, ప్రభాతవార్త:** అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగికదాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీబాషా అలియాస్ జానీమాస్టర్‌కు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శుక్రవారం చంచల్‌గూడ జైలు నుంచి విడుద లయ్యారు. లైంగిక వేధింపులు, పోక్సో కేసులో జానీమాస్టర్‌ను రాజేం ద్రనగర్ ఎస్ఒటి పోలీసులు గోవాలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గోవా కోర్టులో ప్రవేశపెట్టి పిటి వారెంట్ తీసుకుని హైదరాబాద్ తీసుకువచ్చి చంచల్‌గూడజైలుకు తరలించారు. న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేయడంతో ఆయన జైలునుంచి విడుదలయ్యారు. జానీ కుటుంబ సభ్యులు, అభిమానులు జైలు వద్దకు చేరుకుని ఆయనకు స్వాగతం పలి కారు. పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేష నల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించిన విషయం తెలిసిందే.

# భవనం పైనుంచి దూకి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బలవన్మరణం

**హైదరాబాద్ (నార్సింగి), అక్టోబరు 25, ప్రభాతవార్త :** పని ఒత్తిడిని తట్టుకోలేని ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఏడంతస్థుల భవనం పైనుంచి దూకి బలవన్మరణం చెందాడు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీ సుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తణుకు ప్రాంతానికి చెందిన నాగ ప్రభాకర్ రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లోని ఓ వసతి గృహంలో ఉంటూ గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల తను పని చేస్తున్న కంపెనీలో పనిఒత్తిడి పెరిగింది. దీన్ని తట్టుకోలేక తరుచూ స్నేహితులతో తన బాధను చెప్పుకొనేవాడు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం కోకాపేట్‌లో తానుంటున్న వసతిగృహం ఏడో అంతస్థు పైనుంచి కిందకు దూకి దుర్మరణం చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ప్రాంతానికి తరలించారు.

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో కెఎ పాల్ వాదనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 25:** బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు శుక్రవారం(అక్టోబర్ 25) మరోసారి విచా రించింది. బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కెఎ పాల్ హై కోర్టులో తాజాగా పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ప్రతి వాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో పాల్ పార్టీ ఇన్ పర్సన్ (స్వయంగా) కెఎ పాల్ వాదనలు వినిపించారు.


# పిఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు

## గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ

**గుంటూరు కలెక్టరేట్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** పిఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోవచ్చుని యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించి స్వయం ఉపాధి రంగల్లో మెరుగైన అవకాశాలు పొందేలా శిక్షణ అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్ర అధికారులకు



సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు,స్కిల్ శిక్షణ ఇచ్చే సంస్థల అధికారులతో ఉపాధి అవకాశాలు అందించే అంశాలపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి బ్యాంకర్లకు ఎన్ని దరఖాస్తులు అందాయి వాటిలో ఆమోదించనివి తిరస్కరించినవి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలతో పాటు ఎంతమందికి రుణాలు మంజూరు చేశారు. తదితర వివరాలు అందజేయాలని సూచించారు. బ్యాంకర్ల సమావేశంలో కూడా విశ్వకర్మ పథకం గురించి వివరించడం జరిగిదని,అయిన లోన్‌ఇవ్వడానికి స్యూరిటీలు అడుగుతున్నారని లీడ్ బ్యాంక్ మేనేజర్ ఈ విషయంలో శ్రద్ద చూపాలని జిల్లా కలెక్టర సూచించారు. జిపియుఎల్‌బి క్రింది 63,689 దరఖాస్తులు వచ్చాయని, వీటిలోస్టేజ్ 1లో 52,286, స్టేజ 2 లో 4928, స్టేజ్ 3లో 3,885దరఖాస్తులకు రికమండ్ చేయడం జరిగిందన్నారు. అలాగే మండలస్థాయిలో పియంనికే పథకం క్రింద 29,200దరఖాస్తులు అందాయని వీటినలో స్టేజ్ 1 కింద 28,195రికమండ్ ,నాన్‌రికమండ్ కింద 289దరఖాస్తులు, పెండింగ్ దరఖాస్తులు 716ఉన్నాయన్నారు సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తదారులకు శిక్షణకు ఎంపికైన వారికి ఫోన్‌చేసి మాట్లాడినా వస్తున్నామంటునా న్నరే కానీ శిక్షణకు రావడం లేదని ట్రైనింగ్ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ట్రైనింగ్ కేంద్రాలకు బ్యాంకర్లు వచ్చి లక్ష రూపాయల లోన్ అందించడానికి ష్యూరిటీ



అడుగుతున్నారన్నా రు. అలాగే జిల్లాస్థాయి కమిటీలో దరఖాస్తు చేసుకున్నవారి కాంటాక్ట్ నెంబర్లు ఇవ్వడం లేదని తెలిపారు. ఉచితంగా అందించాల్సిన దరఖాస్తులను రూ.150నుంఇ 300ల వరకు తీసుకుంటున్నారని కలెక్టర్ కు తెలిపారు. పంచాయతీ స్టేజ్‌లో ఉన్నవాటికి వెరిఫికేషన్ చేయకుండా తిరస్కరిస్తున్నారని కలెక్టర్‌కు తెలియజేశారు. ట్రైనింగ్ పొందేవారికి స్టైఫండ్‌ఇవ్వడం లేదని, గతంలో ట్రైనింగ్ తీసుకున్న వార మాకే స్టైఫండ్ అందలేదని, లోన్ రాలేదని, కొత్తగా ట్రైనింగ్ కు వచ్చే వారికి చెబుతునా న్నరని అందువల కొత్తవారు శిక్షణకు రావడం లేదని కలెక్టరుకు తెలియజేశారు. సమావేశంలో జిల్లా విశ్వకర్మ పథకం కమిటీ సభ్యులు టి.రామకృష్ణ, కుమార్ గౌడ్‌చక్ర, జిఎంసి డిప్యూటీ కమీషనర్ డి.శ్రీనివాస్, ఎల్‌ఎడిఎం మహిపాల్‌రెడ్డి, డిఎస్‌డిఓ సంజీవరావు ,ప్రత్యేక ఆహ్వానితులు రవికాంత్, పాలెం రవీంద్ర, ఈఎస్ శ్యామ్‌బాబు, ఎం.రమేష్, టివిఎస్ సతీష్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# 27నుండి దూరవిద్య పరీక్షలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** వర్సిటీలోని దూరవిద్యా కేంద్రంన నిర్వహిస్తున్న పిజి,యుజి పరీక్షలు ఈనెల 27నుంచి ప్రారంభమవుతాయని దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ డిగ్రీ కోర్సులకు 44వేల మంది,పిజి ,డిప్లోమా కోర్సులకు 15,300మంది మొత్తం 59,300మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారని వివరించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందలు లేకుండా అన్ని పరీక్షా కేంద్రాలకు పరిశీలకులను,ప్రత్యేక స్క్వాడ్ బృందాలను,రీజనల్ కోఆర్డినేటర్లు నియిమించినట్లు రామచంద్రన్ తెలిపారు. ఈ పరీక్షల కోసం 114పరీక్షాకేంద్రాలను ఎంపికచేసినట్లు వివరించారు.

# 27న అఖిల భారత యాదవ మహాసభ

**గుంటూరు విద్య,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** ఈనెల 27న ఉదయం 10గంటలు వైన్ డీలర్స్ కళ్యాణ మండపం 2/4అరండల్‌పేటలో అఖిల భారత యాదవ మహాసభ గుంటూరు జోనల్ సభ జరగనుందని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నాగ మల్లేశ్వరీ యాదవ్ తెలిపారు. సభకు కేంద్ర,రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని గుంటూరు జోనల్లో ఉన్న యాదవులను ఐక్యత పరిచి అభివృద్ధి పథంలో నడపడమే అఖిల భారత యాదవ్ మహసభ ముఖ్యలక్ష్యమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు దాటినా యాదవుల అభివృద్ధి అగమ్యగోచరంగా ఉందని, అందుకే రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాష్ట్రంలోని ఆరు జోన్లలో 26జిల్లాలు పర్యటించి యాదవ మహిళలను చైతన్న పరుస్తూ గుంటూరు జోనల్ అధ్యక్షురాలిగి ఈ సభను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. అందరూ కలసి వచ్చి ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా నియమితులైన ఆవుల వీర శేఖర్ యాదవ్, మాట్లాడుతూ అఖిల భారత యాదవ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సొంప్రకాష్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు నాగమల్లేశ్వరీ యాదవ్‌లు నాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని తెలిపారు. విలేకరుల సమావేశంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు తాడిపోయిన లక్ష్మీప్రసాద్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు కొల్లికొండ శంకరరావు, పొన్నూరు అధ్యక్షుడు ఆలా సాంబశివరావు, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకురాలు చాముండేశ్వరీ, రాదాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మస్థైర్యం-అవయవదానం-పర్యావరణం స్విమ్మర్లకు శిరోధార్యం

## జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీల్లో జగ్గయ్యపేట స్విమ్మర్ల ఖ్యాతి : డిఎస్పీ కిషోర్‌బాబు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికి ఆరోగ్యం, ఆనందం అవసరమని యోగా, సూర్యనమస్కారాలు, ధ్యానం ద్వారా సాధించే శక్తి, ప్రజలను ఈత ద్వారా మరింతగా



సాధించుకోవచ్చునని కృష్ణా స్విమ్మర్స్ అసోసియోషన్ గౌరవాధ్యక్షులు, డిఎస్పీ మోటు పోతుల కిషోర్‌బాబు అన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 24వ తేదీన కృష్ణా స్విమ్మర్స్ అసోసియోషన్ ఆవిర్భావ దినోత్సవంగా గత పుష్కరకాలంగా నిర్వహిస్తున్న స్విమ్మర్స్ జగ్గయ్యపేటలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి డిఎస్పి కిషోర్‌బాబు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సభలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ ఏర్పడిన తర్వాత తొలి అధ్యక్షులు డాక్టర్ జూటూరి అప్పారావు నుండి గత రెండు సంవత్సరాల కాలంగా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించిన పిన్నెల్లి పాండురంగారావు వరకు వారు చేసిన సేవలను సభలో వక్తలు కొని యాడారు. ముఖ్యఅతిథి కిషోర్‌బాబు మాట్లాడు తూ సమాజానికి ఉపయోగపడే పనులు చేయటం పౌరులుగా ప్రతిఒక్కరి కర్తవ్యం కావాలని, అందుకు స్ఫూర్తినందిస్తూ కృష్ణా స్విమ్మర్స్ అసోసియోషన్ సభ్యులు ఒక కుటుంబంగా సత్కార్యాలు నిర్వర్తిస్తున్నారని అభినందించారు. ఆత్మసై ్థర్యం-అవయవదానం- పర్యావరణం శిరోధార్యంగా స్వీకరించటం అభినందనీయమని పలువురు వక్తలు ప్రశంసించారు. తెలంగాణాలోని మదిర, వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు కూడా విశేషమైన సామాజిక సేవా కార్యక్రమాలను స్ఫూర్తితో నిర్వహిస్తున్నారని ఛాఘించారు. క్రమశిక్షణ, ఆరోగ్యం, సామాజిక సేవా స్ఫూర్తిని కలిగివున్న స్విమ్మర్లు సమాజానికి అవసరం అన్నారు. ఆరోగ్యవంతులు స్వశక్తితో ఎంతటి కష్టతరమైన పనులనైనా అవలీలగా నిర్వర్తిస్తారని వారిలో ఆత్మవిశ్వాసం బలపడుతుందన్నారు. ప్రాతఃకాలంలో ఈత, యోగా, సూర్య నమస్కారాలు, క్రీడలు మనలో దాగివున్న శక్తియుక్తులను వెలికితీస్తాయన్నారు. సభలో నూతన అసోసియేషన్ కార్యవర్గంలో కిషోర్‌బాబు ప్రమాణస్వీకారం నిర్వహించారు. అధ్యక్షునిగా సీనియర్ స్విమ్మర్ కొమ్మవరపు కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా చింతలచెరువు హుస్సేన్, కోశాధికారిగా గునుగు భాస్కర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం స్విమ్మర్లు కిషోర్‌బాబు జన్మదినోత్సం సందర్భంగా ఘనంగా సత్కరించా రు. కార్యక్రమంలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, గోగుశెట్టి వెంకటమహేష్, చెరుకూరి రమేష్, పిన్నెల్లి పాండురంగారావు, స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక ప్రతినిధి, పిఆర్‌ఓ యలదండి శ్రీనివాసరావు, కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, ప్రతినిధులు శ్రీరాం రామ్మూర్తి, కొల్లిమార్షల్ స్టాలిన్, కొత్తమాసు మల్లిఖార్జునరావు, నీలకంఠ కృష్ణమోహన్, పచ్చిపాల నాగేశ్వరరావు, రాయపూడి ఆర్‌ో, మందాటి శ్రీనివాసరావు, పసుపులేటి సత్యశ్రీనివాసరావు, గద్దే సుధీర్, అగ్రహారం ఆర్‌కె, వజ్రాల హరికృష్ణ, విఎస్‌పి లక్ష్మీనారాయణ, తుపాలకుల పిచ్చయ్య, సలాది సూరిబాబు, కొఠారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# 28న డయల్‌యువర్ కమిషనర్



**గుంటూరు సిటీ, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** గుంటూరు నగర ప్రజల సమస్యల పరిష్కారానికి 28వ తేదీ సోమవారం డయల్‌యువర్ కమిషనర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరునగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలు తమ స్థానిక సమస్యలైన త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు, సచివాలయ సేవలు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి 0863-2224202 నెంబరుకు కాల్ చేసి నేరుగా కమిషనర్ దృష్టికి సమస్యలను తెలియజేయవచ్చన్నారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రూ.5.50కోట్ల విలువైన అక్రమ రవాణా విదేశీ సిగరెట్లు ధ్వంసం

## -కస్టమ్స్ కమీషనర్ సాదు నరసింహారెడ్డి

**గుంటూరు విద్య,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా చేస్తూ సుంకం చెల్లించకుండా వేర్వేరు కేసుల్లో పట్టు బడిన 5.50కోట్ల విలువచేసే విదేశీ సిగరెట్లను ధ్వంసం చేసినట్లు ఏపి కస్టమ్స్ కమిషనర్‌సాదు నరసింహారెడ్డి తెలిపారు. గుంటూరు విశాఖపట్నం లలో గల జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌లో స్వాధీనం చేసుకున్న సిగరెట్లను శుక్ర వారం కాల్చి బూడిద చేసే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్‌మాట్లాడుతూ కాకినాడ, విజయవాడ ,నెల్లూరు, తిరుపతిల్లో తమ అధికారులు పట్టుకున్న 82,71,836విదేశీ సిగరెట్లు స్టిక్కులను స్వచ్ఛతాహి సేవ 4.0కార్యక్రమంలో భాగంగా నాశనం చేసినట్లు తెలిపారు. గుంటూరుజిందాల్ ప్లాంట్‌వారి సహకారంతో 73.71లక్షల సిగరెట్లను విశాఖ జిందాల్ ప్లాంట్ వారి సహకారంతో 9లక్షల సిగరెట్ల స్టిక్‌లను ధ్వంసంచేశామన్నారు. ఈ స్మగుల్ సిగరెట్లు మార్కెట్‌లో విక్రయించడం చట్టరీత్యా నేరమని కమిషనర్ వెల్లడించారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే నాసిరకంతో కూడుకున్న ఇలాటి సిగరెట్లు అక్రమ రవాణా పై చర్యలు చేపడతామన్నారు. సిగరెట్లు ధ్వంసం కార్యక్రమంలో డిఆర్‌ఓ,డిసి సాహన సూర్య,కస్టమ్స్ ఎసిఅజిబుల్ అజీమ్ కస్టమ్స్,సూపరింటెండెంట్లు కిషోర్, వివేక్, వేణుగోపాల్,నందిపాటి శ్రీనివాస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీఎస్టీలకు డిఎస్సీ రెసిడెన్షియల్ ఉచిత కోచింగ్ కొరకు ధరఖాస్తు గడువు పెంపు

**గుంటూరు విద్య,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు డిఎస్సీ రెసిడెన్షియల్ ఉచిత కోచింగ్ కోసం దరఖాస్తు గడువును ఈనెల 27వరకు పొడిగించినట్లు గుంటూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.మధుసూధనరావు తెలిపారు. ఆయా అభ్యర్థులు జ్ఞానభూమి వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవాలని పేర్కొన్నారు. డిఎస్సీ కోచింగ్ ఇన్స్టిట్యూషన్లలో ఎంప్యానల్‌మెంట్ రిజిస్ట్రేషన్ ఇప్పటికే ముగిసిపోయిందని,ఇక పొడిగింపులు లేవని డిప్యూటీ డైరెక్టర్ పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు జరపాలి

**గుంటూరు విద్య,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** ఎన్డీఏ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై దృష్టి సారించి వర్గీకరణ బిల్లును సీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించేలాగా కృషిచేయాలని స్వరాష్ట్ర ఆంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఎమ్మార్పిఎస్ సిటీ కార్యాయంలో జరిగిన కార్యకర్తల,నాయకుల సమావేశంలో ఏసుబాబు మాట్లాడుతూ దళితుల్లో అత్యధికంగా వెనుకబడిన కులాలకు న్యాయం చేయాలని డిమాండ్‌తో దండోరా ఉద్యమం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు వచ్చిందన్నారు. 1994జూలై 7న ఈదుమూడి గ్రామం ప్రకాశం జిల్లాలో 20మంది యువకులతో దండోరా ఉద్యమం ఏర్పడిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్స్ ఎస్సీ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం విభజించి అణగారిన కులాల ఆత్మగౌరవం, సమన్యాయం, పంపిణీ విలువల కేంద్రంగా మొదలైన దండోరా ఉద్యమం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఉద్యమ సంస్థగా ఎదిగి, కులాల ఉద్యమంగా నిలిచిందన్నారు. దళిత బహుజన కులాల ఆత్మగౌరవం హక్కుల పోరాటాలు దండోరా స్ఫూర్తితో వచ్చాయన్నారు. ఎమ్మార్పిఎస్ అజెండా కొరకు ఎంతోమంది వీరుల ప్రాణత్యాగం చేశారన్నారు. సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు ఈ పోరాటానికి ఒక నాందిగా మారిందన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఎమార్పిఎస్, కూటమి ప్రభుత్వానికి ఎంతో సహకరించిందని విస్తృత ప్రచారం గావించిందని స్వయంగా చంద్రబాబు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఏసుబాబు గుర్తుచేశారు. సాధ్యమైనంత త్వరగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఎస్సీ వర్గీకరణ అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఏసుబాబు మాదిగ కోరారు. సమావేశంలో పార్టీ నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ, ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ ఇన్‌చార్జి మక్కెన ప్రభాకర్ మాదిగ, ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్ నమోదు గడువు నవంబర్ 6 వరకు మాత్రమే : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నకరికల్లు, అక్టోబరు 25 ప్రభాతవార్త :** కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సమయం ఎక్కువగా లేనందున తప్పనిసరిగా గ్రాడ్యుయేట్స్ తమ ఓటు నమోదు పట్ల జాగ్రత్త తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుత కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో నూతనంగా ఓటు హక్కును పొందాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో తమకు ఓటు నమోదు ఉందని నిర్లక్ష్యం చేసే పొరపాటు చేయవద్దన్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున్నపార్టీ గ్రామ, వార్డు స్థాయి నాయకులు ఓటు హక్కుకు సంబంధించి ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహిస్తు న్నారని తెలిపారు. గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలోనూ ఓటర్ నమోదు ప్రతి రోజు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు.



# లింగాల గ్రామ మున్నేరు ఒడ్డున ఇసుక త్రవ్వకాలు నిషిద్ధం

**వత్సవాయి అక్టోబరు 25 ప్రభాతవార్త:** వత్సవాయి మండలం లింగాల గ్రామ మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరా పథకం ద్వారావత్సవాయి మండలం లోని అన్ని గ్రామాలకు త్రాగునీరు సరఫరా చేయబడుతున్నది. ఆంధ్రప్రదేశ్ వాల్టా చట్టం 2002 నిబంధనలు అనుసరించి గ్రామీణప్రాంతాలలో తాగునీటి సరఫరా పరిధిలో ఇసుక త్రవ్వకాలు నిషిద్ధం అని తాసిల్దార్ నరసింహారావు తెలిపారు. అక్కడ ఉచిత ఇసుక పథకంలో భాగంగా కొంతమంది వ్యక్తులు ఇసుక తరలించుచున్నారని ఆ ప్రాంతంలో ఇసుక త్రవ్వకం వలన గ్రామీణ మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగునని, గ్రామీణ మంచినీటీ సరఫరా వ్యవస్థ సంబంధిత అధికారులు ఆందోళన చెందుతున్నారని అక్కడ త్రవ్వకాలు ఆపించవలసినదిగా కోరియున్నారు అని అన్నారు. కావున వత్సవాయి మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా వాల్టచట్ట పరిధిలోకి వచ్చే ఆ ప్రాంతంలో ఇసుక త్రవ్వటం చట్ట విరుద్ధం అని తెలియజేయటమైనది అని తెలిపారు.



# ప్రజలందరూ ఆధార్ కార్డు కలిగిఉండుట కనీస బాధ్యత

**కర్లపాలెం,అక్టోబర్25,ప్రభాతవార్త:** ప్రజలందరూ ఆధార్ కార్డు కలిగిన ఉండుట కనీస బాధ్యత అని కర్లపాలెం ఎంపిడివో అద్దురి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కర్లపాలెం మండలం పాత నందాయపాలెం, దమ్మనవారిపలెం గ్రామాలలో ఆధార్ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మరియు టిడిపి రాష్ట్ర నాయకులు అడ్వకేట్ తిరువీధుల శంకర్ ప్రసాద్, బిజెపి మైనార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా కలిసి ఆధార్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆధార్ కార్డు లేని ఎస్‌టి, యానాదులకు నాన్ అవబుల్ సర్టిఫికేట్, పుట్టినరోజు సర్టిఫికేట్, ఆర్డివో దొర ఎస్టీలకు ఇప్పించి ఏ సర్టిఫికెట్స్ లేని యానాదులకు మరియు ఎస్‌టిలకు ఆధార్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ కర్లపాలెం మండలంలోని యానాదులకు గతంలో ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి ఈ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాయంలో అందరికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇల్లస్థలం, ఇల్లు ,50సంవత్సరాలు దాటిన ఎస్‌టిల వారికి పెన్షన్లు లాంటి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సియం చంద్రబాబు హాయంలో గిరిజనుల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు అందాలంటే ప్రతి ఒక్కరికి ఆధార్, రేషన్ కార్డులు అందరికి అందజేయాలని అన్నారు.



# అపార్ ఐడి ప్రతి విద్యార్థికి తప్పని సరి

## -మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి

**పొన్నూరు, అక్టోబరు 25,ప్రభాతవార్త:** అపార్ ఐడి అనేది ప్రతి విద్యార్థికి తప్పని సరి అని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి చెప్పారు. పట్టణంలోని శ్రీరామా మునిసిపల్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి అపార్ ఐడి, ఎండిఎం రికార్డులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందించే ఆహారాన్ని నాణ్యతగా తయారు చేసి రుచి, శుచిగా ఉండేవిధంగా వడ్డించాలన్నారు. ఉపాధ్యాయులు భోజనంపై ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యంగా తయారు చేయించే విధంగా చూడాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్‌పర్సన్ విమలకుమారి, ప్రధానోపాధ్యాయుడు లాజర్‌బాబు, ఉపాధ్యాయుడు మన్నవ గౌతమ్ తదితరులున్నారు.



# సహన మృతికి కారణమైన నవీన్‌ను శిక్షించాలి

## -సిఐటియు నాయకుల డిమాండ్

**పొన్నూరు, అక్టోబరు 25,ప్రభాతవార్త:** తెనాలికి చెందిన సహన మృతికి కారణమైన నవీన్‌ను కఠినంగా శిక్షించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. అందుకు సంబంధించిన దాడి ఘటనపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెనాలి ఘటనపై ఇప్పటి వరకు ఎందుకు స్పందించాలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం తరపున రూ.10లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదని, ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సహన కుటుంబానికి న్యాయం జరగకపోతే సిఐటియు, అంగన్‌వాడీ, ఆశ తదితర సంఘాలు ఉద్యమిస్తాయని సిఐటియుగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తల రాంబ్రహ్మాచారి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైల్వే లైన్ కింద భూములు పోయి రైతులకు నష్ట పరిహారం

## తక్షణమే చెల్లించాలి : సిపిఎంనాయకులు

**వీరులపాడు అక్టోబరు 25 ప్రభాతవార్త:** ఎర్రుపాలెం అమరావతి రైల్వే క్రింద భూములు పోయే రైతులకు 2013 భూసేకరణ చట్టప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి అని వీరులపాడు సీపిఎం నాయకుడు డిమాండ్ చేశారు. సిపిఎం వీరులపాడు మండల ఎనిమిదవ మహాసభలు కామ్రేడ్ కోడూరు పిచ్చేశ్వరరావు అద్దంకి స్వామి అధ్యక్షతన సభా కార్యక్రమం నిర్వహించారు. ఈసభ కార్యక్రమం అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగినది. మండల కార్యదర్శిగా చాట్ల రవి, మండల కమిటీ సభ్యులుగా పల్లె కంటి బాబు షేక్ లాల్ అహ్మద్ గడ్డం ప్రభాకర్ అద్దంకి స్వామి మారపాక శీను బాబు, గుంజి వీరయ్య మరియు చాంద్ బేగం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఆంజనేయులు నిలబడి పనిచేస్తుందని స్తోత్ర బద్ద రాజకీయాలతో దేశంలో రాష్ట్రంలో నడుస్తుందని ఈ నేపథ్యంలోనే రైతాంగ కార్మిక వ్యవసాయ కార్మిక సమస్యల పైన సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ మద్యకాలంలో రైల్వే జోన్ పేరుతో అమరావతి ఎర్రుపాలెం రైల్వే లైన్ కింద భూములు సేకరించిరైతులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని వారికి న్యాయంజరిగిన తర్వాతనే రైల్వే జోన్ పనులు ప్రారంభించాలనేఇ ఆయన అన్నారు. అదేవిధంగా కూడలి దాములూరు మద్య కట్టలేరు. లైన బ్రిడ్జి నిర్మించినదని దానికి రోడ్డు నిర్మించాలని వరదలకు కొట్టుకుపోయిన రోడ్లను మరమ్మత్తులు చేసి బాగు చేయాలని వరదల్లో నష్టమైన రైతులు కవులు రైతులు ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రెటరీ సభ్యులు కోట కళ్యాణ్ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదుల పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వట్టికొండ పార్థసారథి రమేషు, మంగళపూడి సుందర్రావు షేక్ చాంద్ బేగం వివిధ గ్రామాల నుంచి సీపిఎం సభ్యులు సానుభూతిపరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి సమృద్ధిగా మంచినీటి సరఫరా చేయాలి

## -చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలో ప్రతి ఇంటికి కుళాయి పంపు అందివ్వాలని, సమృద్ధిగా మంచినీటి సరఫరా చెయ్యాలనేది తమ సంకల్పమని, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ సహకారంతో ఈలక్ష్యాన్ని సాధించే దిశగా కృషి జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి చైర్మన్ రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. పలు సమస్యలపై స్వపక్ష, విపక్ష కౌన్సిలర్లు ప్రశ్నల వర్షం కురిపించారు. డ్రైనేజీ, రోడ్లు, కుక్కలు, దోమలు, వీధి దీపాలు, మంచినీటి సరఫరాలపై ప్రధానంగా కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తంచేశారు. సభలో చైర్మన్ రాఘవేంద్ర అన్ని విషయాలు, ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. బాధ్యులైన సంబంధిత మున్సిపల్ శాఖల అధికారులకు పలు సూచనలిచ్చారు. పట్టణవాసులకు నేడు సరిపడ మంచినీరు అందివ్వలేకపోతున్నామన్నారు. రోజుకు 80 లక్షల లీటర్ల నీటిని పట్టణంలో సరఫరా చేస్తున్నామన్నారు. అయితే పైపులైన్ లీకులు, వాల్వ్‌పిట్స్ మరమ్మతులు వంటి సమస్యల వలన నీటి సరఫరాలో అవాంతరాలు వస్తున్నాయని, వాటిని కూడా పరిష్కరింపజేస్తామని అన్నారు. కరెంటు బిల్లులు చెల్లించటం కష్టతరంగా ఉందన్నారు. నీటిపన్ను ఆదాయం కంటే కరెంటు బిల్లులు నాలుగురెట్లు ఎక్కువగా వస్తుందన్నారు. ఒక్క మున్సిపల్ కార్యాలయం లోనే నెలకు 3 వేల యూనిట్ల కరెంటుకు రూ.30 వేల బిల్లు చెల్లించాల్సి వస్తుందని, ఇప్పటికే కోటి రూపాయలకు పైగా బిల్లు బకాయిలున్నాయన్నారు. కార్యాలయానికి సోలార్ విద్యుత్ ఏర్పాటుకు రూ.19.50 లక్షల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారని, ఎంఎల్ఏ సహకారంతో సోలార్ విద్యుత్ ఏర్పాటుకు కృషిచేస్తున్నామన్నారు. కాగా ప్రస్తుతం కృష్ణా జలాల ప్రాజెక్టును నిర్మాణ సంస్థ కోయా అండ్ కోయా నిర్వహిస్తుందని, డిసెంబర్‌తో వారి గడువు పూర్తి కానుండగా అక్కడ పనిచేసే పది మంది



నిర్వహణ సిబ్బంది కూడా వెళ్ళిపోతారని, ప్రత్యామ్నాయాన్ని మనం ఏర్పాటుచేసు కోవాల్సి వుందని అన్నారు. పాత మున్సిపల్ కార్యాలయాన్ని తొలగించే దిశగా, అలాడే ఐడిఎస్ఎంటి షాపింగ్‌కాంప్లెక్స్‌లో శిధిలావస్థలో వున్న పై అంతస్థులను మరమత్తు చేయటం లేదా పూర్తిగా తొలగించటం అవసరమైవుందన్నారు. కార్యాలయంలో కమిషనర్ సీటులో లేకుంటే ఆరోజు సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించటంలేదని, ఇక అలా సాగనివ్వమని హెచ్చరించారు. సమావేశంలో తుమ్మల ప్రభాకర్, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, గింజుపల్లి వెంకట్రావు, వెంకట్, సైదేశ్వరరావు, పి రోశయ్య, వి అలేఖ్యతదితరులు పలు సమస్యలపై ప్రశ్నించారు.

# చంద్రబాబునాయుడును కలిసిన జనసేన నాయకులు బొర్రా

**సత్తెనపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శుక్రవారం జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను బొర్రా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలియజేశారు. సంక్షేమ పథకాలతో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు సంక్షేమం ముందుకు వెళ్తుందని బొర్రా వెంకట అప్పారావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలియజేశారు.



# పోస్టింగ్స్ దొరకని డిఈఓలు ప్రభుత్వానికి రిపోర్టు

**గుంటూరు విద్య,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా జిల్లా విద్యాశాఖాధికారుల బదిలీల్లో భాగంగా బదిలీ అయిన అదికారులకు పోస్టింగులు దొరకని అంశాల్లో ఆయా జిల్లా విద్యాశాఖాధికారులు గవర్నమెంట్‌కు రిపోర్టు చేయాలని ఉత్తర్వులు వెలువడినట్లు విశ్వాసంగా సమాచారం, బదిలీ అయినప్పటికి పోస్టింగులు దొరకని అధికారుల్లో ఏలూరు డిఈఓ ఎస్.అబ్రహాం, కృష్ణాజిల్లా డిఈవో తెహరా సులా ్తనా, గుంటూరు డిఈఓ పి.శైలజ, ప్రకాశం జిల్లా డిఈవో డి.సుభద్ర ,చితూ ్తరు జిల్లా డీఈవో సి.దేవరాజు, వైఎస్సార్ కడప జిల్లా డీఈవో ఎం.అనురాధ, కరూ ్నలు జిల్లా డిఈఓ కె.శామ్యూల్ లు ఉన్నారు.

26-10pg10exH.qxd:26-10pg10exH.qxd 01/01/01 9:13 AM Page 1



# ఎదురు లేని టీమిండియా



## పేస్ అస్త్రంతో సత్ఫలితాలు
## సొంత గడ్డపై టెస్టుల్లో జెట్ స్పీడ్

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా టీమిండియాతో సిరీస్ అంటేనే ఇతర దేశాల జట్లు భయపడే పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో స్పిన్‌తో దెబ్బకొట్టిన టీమిండియా, ఇప్పుడు పేస్ అస్త్రాన్ని ప్రయోగించి ఫలితం రాబట్టడంలో పట్టు బిగిస్తోంది. ఇలాంటి ఫీట్‌ను సాధించిన ఏకైక జట్టుగా భారత్ నిలిచింది. ఒకటి రెండు టెస్టు మ్యాచ్‌ల్లో మినహా టీమిండియా గత 12 ఏళ్లుగా సిరీస్ ఓటమే లేకుండా జైత్ర యాత్రను కొనసాగిస్తోంది. దీంతో ఎంతటి ప్రత్యర్థి అయినా సొంత గడ్డమీద భారత్ జట్టును ఓడించాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. తాజాగా స్వదేశంలో తమకు తిరుగులేదని టీమిండియా మరోసారి నిరూపించింది. పాకిస్థాన్‌ను ఓడించి జోష్ మీదున్న బంగ్లాదేశ్‌ను రెండు టెస్టుల సిరీస్‌లో టీమిండియా మట్టి కరిపించింది.

బంగ్లాదేశ్‌తో తొలుత చెన్నై మైదానంలో జరిగిన మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిచిన భారత్, వర్షం కారణంగా ఫలితం వస్తుందో లేదోనన్న సందేహాల మధ్య సాగిన రెండో టెస్టులోనూ ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయం సాధించింది. ఇప్పటికే ఓటముల కంటే విజయాలే ఎక్కువగా సాధించిన జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టిస్తోంది. ఇప్పటి వరకూ 581 టెస్టులు ఆడిన టీమిండియా 180 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, 178 టెస్టుల్లో ఓటమి పాలైంది. అయితే గత 12 ఏళ్లుగా భారత్ ఒక్క సిరీస్‌ను కూడా కోల్పోలేదు. ధోనీ కెప్టెన్సీలో టీమిండియా 2012/13 సీజనులో ఇంగ్లండ్‌తో 1-2 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఆ తర్వాత నుండి తాజాగా బంగ్లాతో సిరీస్ వరకూ 18 టెస్టు సిరీస్‌లను వరుసగా గెలుచుకుంది. ఇప్పటి వరకూ స్వదేశంలో జరిగిన ఏ ఒక్క సిరీస్‌ను ప్రత్యర్థికి ఇవ్వలేదు. అంటే దాదాపు 4,300కు పైగా రోజుల నుండి గెలుస్తూనే ఉంది. ఇక దక్షిణాఫ్రికా జటుటన దాదాపు 1,704 రోజుల పాటు స్వదేశంలో సిరీస్ ఓటమే లేకుండా సాగిపోయింది. చివరిసారిగా 2019/20లో ఆ జట్టు ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగు టెస్టు సిరీస్‌ను 3-1 తేడాతో కోల్పోయింది. అలాగే ఆస్ట్రేలియా స్వదేశంలో బలమైనదే కాని భారత్ చేతిలోనే బోర్డర్-గవస్కర్ ట్రోఫీ-2021ని కోల్పోయింది. అప్పటినుండి 1,348 రోజుల పాటు సొంత మైదనాంలో ఒక్క టెస్టు సిరీస్‌ను కూడా చేజార్చుకోలేదు. కాగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ టీమ్‌ల మధ్య పోరాటం ఉత్కంఠంగా ఉంటుంది. స్వదేశంలో ఇంగ్లండ్‌కు చెక్ పెట్టే అవకాశం భారత్‌కు వచ్చినా కాస్తలో అది మిస్ అయింది. కానీ ఆసిస్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదలిపెట్టే జట్టు కాదు. దాదాపు మూడున్నరేళ్ల క్రితం 1,200 రోజులకు పైగా ఇంగ్లండ్‌ను ఆస్ట్రేలియా దెబ్బ కొట్టింది. ఆ తర్వాత బజ్‌బాల్ క్రికెట్‌తో ఇంగ్లీష్ జట్టు వరుసగా గెలుస్తూ వస్తోంది. ఇక పసికూనగా పేరొందిన జింబాబ్వే కూడా గత 589 రోజులుగా తమ దేశంలో టెస్టు సిరీస్‌ను కోల్పోలేదు. చివరిగా 2023 ఫిబ్రవరిలో వెస్టిండీస్ చేతిలో సిరీస్‌ను చేజార్చుకుంది. ఆ తర్వాత ఒక్క టెస్టూ ఆడకపోవడం గమనార్హం.

పాకిస్థాన్ విషయానికి వస్తే గత కొన్నేళ్లలో ఎవరిపైనైనా గెలిచిందంటే అది ఒక్క శ్రీలంకపైనే అని చెప్పుకోవచ్చు. 2023 జూలైలో రెండు టెస్టుల సిరీస్‌ను శ్రీలంక కోల్పోయింది. అప్పటి నుండి మూడు సిరీస్‌లు జరిగితే అన్నింటినీ లంక కైవసం చేసుకుంది. దీంతో 427 రోజులుగా సిరీస్‌ను ఓడిపోని జట్టుగా శ్రీలంక కొనసాగుతోంది.





## భారత్ ముంగిట భారీ లక్ష్యం
### టెస్ట్‌లో 301 పరుగుల ఆధిక్యంలో కివీస్

**న్యూఢిల్లీ:** టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ పట్టు బిగిస్తోంది. భారత్ కంటే ఇప్పటికే భారీ స్కోర్ చేసి ఆధిక్యంలో కొనసాగుతోంది. పూణే వేదికగా భారత్‌తో జరుగుతున్న టెస్టులో రెండో రోజు శుక్రవారం నాటి ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 301 పరుగుల ఆధిక్యంలో కానసాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 5 వికెట్ల నష్టానికి 195 పరుగులతో ఉంది. ఓపెనర్ టామ్ లేథమ్ 133 బంతుల్లో 86 పరుగులు, 10 ఫోర్లు చేసి సెంచరీతో ఆకట్టు కున్నాడు. ప్రస్తుతం క్రీజులో గ్లెన్ ఫిలిప్ 9 పరుగులు, టామ్ ట్లండెల్ 30 పరుగులతో ఉన్నారు. భారత్ బౌలర్లు వాషింగ్టన్ సుందర్ 4 వికెట్లను పడగొట్టగా, రవిచంద్రన్ అశ్విన్ 1 వికెట్ దక్కించుకున్నాడు. అంతకు ముందుకు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 156 పరుగులకు ఆలౌట్ అయింది. బౌలింగ్‌లో అదరగొట్టిన టీమిండియా, బ్యాటింగ్‌లో తడబాటుకు గురైంది. 16-1 ఓవర్ నైట్ స్కోర్‌తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ రెండో రోజు శుక్రవారం పెద్దగా రాణించ లేకపోయింది. వరుసగా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ 30 పరుగులు, శుభ్‌మన్ గిల్ 30 పరుగులు, రవీంద్ర జడేజా 38 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. భారీ అంచనాలతో క్రీజులోకి దిగిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి 1పరుగుతో తీవ్ర నిరాశ పర్చాడు. మిచెల్ శాట్నర్ 7 వికెట్లతో సత్తా చాటగా, గ్లెన్ ఫిలిప్ 2 వికెట్ల, టిమ్ సౌథీ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా తొలి ఇన్నింగ్స్‌లోనే 103 పరుగుల ఆధిక్యం సంపాదించిన కివీస్, రెండో ఇన్నింగ్స్‌లోనూ పట్టు బిగిస్తోంది. ఇప్పటికే సగం వికెట్లు కోల్పోయినా 301 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇక మూడో రోజు న్యూజిలాండ్ ఎక్కువ సమయం బ్యాటింగ్ కొనసాగితే టీమిండియా ముందు భారీ టార్గెట్ ఉంచడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఓపెన్ టెన్నిస్ టోర్నీలో సహజ ఓటమి



**న్యూఢిల్లీ:** అబిర్టో టాంపికో ఓపెన్ డబ్ల్యూటీఏ-125 ఛాలెంజర్స్ టెన్నిస్ టోర్నీలో భారత్‌కు ఎదురు దెబ్బతగిలింది. భారత్ నంబర్ వన్, తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ ఓటమిని చవిచూసింది. మెక్సికోలో జరుగుతున్న ఈ టోర్నీలో మహిళల సింగిల్స్ మెయిన్ డ్రా తొలి రౌండ్‌ను దాట లేక సహజ పరాజయం పాలైంది. టాప్ సీడ్, ప్రపంచ 97వ ర్యాంకర్ స్పెయిన్‌కు చెందిన నూరియా పారిజా దియాజ్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 284వ ర్యాంకర్ సహజ 5-7, 4-6తో ఓడిపోయింది. గంటా 55 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీసును ఒకసారి బ్రేక్ చేసింది.

## ఒక్క పరుగుకు 8 వికెట్లు
### 53 పరుగులకే కుప్పకూలిన ఆస్ట్రేలియా





**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా దేశీ టోర్నీ వన్డే కప్‌లో వెస్టర్న్ ఆస్ట్రేలియాకు ఊహించిన పరాభవం ఎదురైంది. టాస్మానియాతో మ్యాచ్‌లో 52 పరుగుల వద్ద కేవలం 2 వికెట్లు కోల్పోయిన ఈ జట్టు తదుపరి ఘోర వైఫల్యాన్ని ఎదుర్కొంది. ఈ స్కోరుకు కేవలం ఒక్క పరుగు జత చేసి మిగిలిన 8 వికెట్లు నష్టపోయింది. ఆ ఒక్క రన్ కూడా వైడ్ రూపంలో కావడం విశేషం. లిస్ట్-ఎ మ్యాచ్‌లో భాగంగా టాస్ గెలిచిన టాస్మానియా కెప్టెన్ జోర్డాన్ సిల్క్ వెస్టర్న్ ఆసియాను తొలుత బ్యాటింగ్‌కు అహ్వానించాడు. ఈ క్రమంలో ఓపెనర్ అరోన్ హారీడ్ 7 పరుగులతో పేసర్ టామ్ రోజర్స్ ఔట్ చేయగా, మరో ఓపెనర్ ఆర్సీ షార్ట్ 22 పరుగులకు చేరుకోగానే బ్యూ వెబ్‌స్టర్ పడగొట్టాడు. వన్‌డౌన్ బ్యాటర్ బాన్ క్రాఫ్ట్ 14 పరుగులుతో ఉండగా అతడిని కూడా పడగొట్టి తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ నేపథ్యంలో వెస్టర్న్ ఆస్ట్రేలియా 15 ఓవర్లలో 2 వికెట్లు నష్టానికి 49 పరుగులు చేసింది. అయితే ఆ తర్వాతి ఓవర్ నుంచే టాస్మానియా స్పిన్నర్ బ్యూ వెబ్‌స్టర్ తన మ్యాజిక్ మొదలుపెట్టాడు. 16వ ఓవర్లో 2 వికెట్లు తీయగా, వెస్టర్న్ ఆస్ట్రేలియా స్కోరు 52/4గా ఉంది. ఇక ఆ తర్వాత వెబ్‌స్టర్ వెనుదిరిగి చూడలేదు. పేసర్ బిల్లీ స్టాన్‌లేక్‌తో కలిసి కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు బ్యాటర్లకు దిమ్మతిరిగేలా షాకిస్తూ వరుసగా పెలివియన్‌కు పంపాడు. వెస్టర్న్ ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 17వ ఓవర్లో బిల్లీ స్టాన్‌లేక్ 2 వికెట్లు కూల్చగా, 18వ ఓవర్ ఆఖరి బంతికి వెబ్‌స్టర్ తన ఖాతాలో మరో వికెట్‌ను జమ చేసుకున్నాడు. అదే విధంగా 20వ ఓవర్లో మరో 2 వికెట్లు తీసిన ఈ రైటార్మ్ ఆఫ్ బ్రేక్ స్పిన్నర్ ఆ మరుసటి ఓవర్లో 10 వికెట్‌ను కూల్చాడు. దీంతో వెస్టర్న్ 20.1 ఓవర్లలో 53 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ క్రమంలో 28 బంతుల వ్యవధిలో వైడ్ రూపంలో ఒక్క పరుగు పొందిన వెస్టర్న్ ఏకంగా 8 వికెట్లు కోల్పోవడంగమనార్హం. 53 పరుగులకే చాపచుట్టేసిన వెస్టర్న్ ఆస్ట్రేలియా వన్డే కప్ చరిత్రలో రెండో అత్యల్ప స్కోరు నమోదు చేసింది.

## హాకీ టెస్ట్‌లో జర్మనీ గెలుపు
### రెండో ఆటలో భారత్ ఆధిక్యం






**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత జర్మనీకి భారత్ గట్టి షాక్ ఇచ్చింది. పురుషుల హాకీ టెస్ట్ టోర్నమెంట్‌లో ఢిల్లీ మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో జర్మనీతో తన చివరిదైన రెండో మ్యాచ్‌లో టీమిండియా 5-3 గోల్స్ తేడాతో ఆధిక్యం సంపాదించి జర్మనీని ఓడించింది. భారత్ తరపున సుఖ్‌జీత్ సింగ్ 34వ నిముషం, 48వ నిముషంలో 2 గోల్స్ చేశాడు. అలాగే కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ 42వ నిముషంలోను, 43వ నిముషంలోను 2 గోల్స్ కొట్టాడు. ఇక అభిషేక్ 45వ నిముషంలో ఒక గోల్ చేసి భారత్ హాకీ జట్టు విజయానికి మార్గం చూపించాడు. ఈ విజయంతో జర్మనీ, భారత్ గోల్స్ సమమైంది. ఇక జర్మనీ జట్టుకు ఇలియన్ మస్కోర్ 7వ నిముషం, 57వ నిముషంలో 2 గోల్స్ అందిచాడు. అలాగే 60వ నిముషంలో హెన్రిక్ మెర్టెజెన్స్ ఒక గోల్ చేశాడు. ఈ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో భారత్ జట్టు 0-2 తేడాతో ఓడిపోయింది. దీంతో రెండో మ్యాచ్‌లో భరత్ నెగ్గడంతో సిరీస్ 1-1తో సమమైంది. ఈ నేపథ్యంలో సిరీస్ విజేతను నిర్ణయించేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా షూటౌట్ నిర్వహించి విజేతను నిర్ణయించారు. ఈ షూటౌట్‌లో 3-1 తేడాతో జర్మనీ గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకుంది.

# వాణిజ్యం

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, అక్టోబరు 25:** గత కొన్నిరోజులుగా ఇన్వెస్టర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు, శుక్రవారం మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 900 పాయింట్ల మేర నష్టపోగా, తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 24,200 పాయింట్ల దిగువకు చేరింది. బలహీన త్రైమాసిక ఫలితాలు, ఎఫ్ఐఐల అమ్మకాల కారణంగా సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టపోయి రెండున్నర నెలల కనిష్ట స్థాయికి చేరాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.6లక్షల కోట్లు క్షీణించి దాదాపు రూ.43.7 లక్షల కోట్లకు చేరింది. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లోనే చలించింది. చివరికి సెన్సెక్స్ 662 పాయింట్ల నష్టంతో 79,402 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 218.60 పాయింట్లు క్షీణించి 24,180.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.09గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, భారీ నష్టాలను చవిచూసింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, అదానీ పోర్ట్స్ ప్రధానంగా నష్టపోయాయి. ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకువంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.70 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2,732 డాలర్ల వద్ద ట్రేడయింది.



బలహీన త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపరుస్తున్నాయి. పెద్ద పెద్ద, ప్రధాన కంపెనీల త్రైమాసిక ఫలితాల్లో మెరుపులు లేకపోవడం సూచీల పతనానికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. గతేడాదితోపోలిస్తే లాభంలో 40శాతం క్షీణత నమోదు చేసిన ఇండస్ ఇండ్ బ్యాంకు, శుక్రవారం ఇంట్రాడేలో ఏకంగా 19శాతం నష్టపోయింది. విదేశీయ ఇన్వెస్టర్ల అమ్మకాలు కూడా మన సూచీలపై ఒత్తిడి పెంచుతున్నాయి. గత 19సెషన్లుగా ఎఫ్ఐఐలు విక్రయదారులుగా కొనసాగుతున్నారు. ఈ యేడాది ఎన్నడూ లేనిరీతిలో అమ్మకాలకు తెగబడుతున్నారు. గురువారం నాటి ట్రేడింగ్‌లో రూ.5,062కోట్ల విలువైనషేర్లను వీరు విక్రయించగా, డిఐఐలురూ.3,620కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.

## 63% పెరిగిన సత్య నాదెళ్ల వేతనం

**వాషింగ్టన్, అక్టోబరు 25:** ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల జీతం పెరిగింది. 2024 ఆర్థిక సంవత్సరంలో ఆయన 79.1 మిలియన్ డాలర్ల వేతనం అందుకోనున్నారు. ఈ విషయాన్ని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో అదుకున్న 48.5 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది 63శాతం ఎక్కువ. జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మైక్రో సాఫ్ట్ వృద్ధిలో దూసుకెళ్లింది. దీంతో కంపెనీ షేర్లు దాదాపు 31.2 శాతం లాభపడ్డాయి. అలా మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ 3 లక్షల కోట్ల డాలర్లను దాటింది. దీంఒ నాదెళ్ల స్టాక్ అవార్డులు 39 మిలియన్ డాలర్ల నుంచి 71 మిలియన్ డాలర్లకు పెరిగాయి. కృత్రిమ మేధ (ఎఐ) రేసులో రాణించేందుకు కంపెనీ ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అందులో భాగంగానే చాట్‌జిపిటి మాతృసంస్థ ఓపెన్ ఎఐ పెట్టుబడులు పెట్టింది. మైక్రోసాఫ్ట్‌లో అందించిన సేవలకుగానూ నాదెళ్ల కు 5.2 మిలియన్ డాలర్లు నగదు ప్రోత్సాహకం అందునున్నట్లు కంపెనీ ఫైలింగ్ తెలిపింది. అయితే ఆయనకు రావాల్సిన 10.7 మిలియన్ డాలర్ల కంటే ఇది తక్కువ. ఈ ఆర్థిక సంవత్సరంలో అనేక సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘనల కారణంగా



ప్రోత్సాహకం తగ్గినట్లు తెలుస్తోంది. ఇక కంపెనీ సిఇఒల వేతనాల విషయానికి వస్తే, ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ 2023లో 63.2 మిలియన్ డాలర్ల జీతం పొందారు. చిప్ తయారీ కంపెనీ ఎన్వీడియా సిఇఒ జెన్సన్ హువాంగ్ 2024లో 34.2 మిలియన్ డాలర్ల వేతనం అందుకోనున్నారు.

## పిఎం ముద్ర యోజన రుణ పరిమితి రెట్టింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ప్రధాన మంత్రి ముద్ర యోజన రుణ పరిమితిని కేంద్రం పెంచింది. ఈ పథకం కింద అందించే రుణాలను రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సూక్ష్మ, చిన్నతరహా సంస్థలకు రుణాలను అందించడమే లక్ష్యంగా కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకానికి సంబంధించి రుణ పరిమితిని పెంచుతున్నట్లు బడ్జెట్‌లో ఇదివరకే నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ పథకంలో మూడు రకాల రుణాలు ఉంటాయి. శిశు రుణాల కింద రూ.50వేల వరకు, కిశోర రుణాల కింద రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు, తరుణ్ రుణాల కింద రూ.5-10 లక్షల మేర ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారు. అయితే తాజాగా తరుణ్ ప్లస్ పేరిట కొత్త కేటగిరీని జోడించారు. ఈ తరహా రుణ పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే ఇంతకుముందు



ఎవరైతే ఈ తరహా రుణాలు పొంది వాటిని తిరిగి చెల్లించి ఉంటారో వారికి మాత్రమే ఈ రుణాలు అందుతాయని స్పష్టం చేసిది. 2015లో కేంద్రం పిఎంఎంవైను ప్రారంభించింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు నిధులు సమకూర్చాలనే ఉద్దేశంతో కేంద్రం దీన్ని తీసుకొచ్చింది.

## బాధలో కూరుకుపోయిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, అక్టోబరు 25:** ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో సేవలు అందిస్తున్న ట్విట్టర్ ప్లాట్‌ఫారమ్‌ను దాదాపు 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. మస్క్ వచ్చిన తర్వాత ట్విట్టర్ పేరును ఎక్స్‌గా మార్చారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ కంపెనీలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. వీటన్నింటి తర్వాత 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆర్థిక ఫలితాల వివరాలను కార్పొరేట్ వ్యవహారాల శాఖలో దాఖలు చేసింది. ఇండియాలో ట్విట్టర్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా పనిచేస్తున్న ఎక్స్ ఆదాయాలతో పాటు లాభాలు భారీగా క్షీణించినట్లు వెల్లడైంది. గత యేడాదితో పోలిస్తే కంపెనీ భారతీయ విభాగం ఆదాయం దాదాపు 90శాతం పడిపోయింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.207.7 కోట్లుగా ఉన్న ట్విట్టర్ ఆదాయం ప్రస్తుతం రూ.21.1 కోట్లకు తగ్గింది. ఇదే క్రమంలో కంపెనీ లాభం కూడా 90శాతం తగ్గి రూ.30.4 కోట్ల నుంచి రూ.3.1 కోట్లకు పడిపోయింది. ట్విట్టర్ కంపెనీని మస్క్ స్వాధీనం చేసుకున్న తర్వాత ఇండియాలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో 90శాతం మందిని తొలగించింది. దీని తర్వాత కంపెనీ ఆదాయం కూడా భారీ క్షీణతను చూసింది. ట్విట్టర్‌లో ప్రస్తుతం భారతదేశంలో 12 మంది మాత్రమే పని చేస్తున్నారు. వారి జీతాలు,ఖర్చులు కేవలం రూ.6.2 కోట్లుగా, తొలగింపులకు ముందు వ్యయాలురూ.130.1 కోట్లుగా ఉన్నాయి. ఉద్యోగుల తొలగింపులతో ఖర్చులు దాదాపు 95శాతం తగ్గిపోయాయి. మస్క్ ట్విట్టర్ కంపెనీని సొంతం చేసుకున్న తర్వాత సబ్‌స్క్రిప్షన్ మోడల్ తీసుకురావడంతో ఆదాయాల మార్గం ఏర్పడింది. అయితే ఇతర మార్గాల్లో వస్తున్న ఆదాయాలు భారీగాక్షీణతను చూసినట్లు వెల్లడైంది. వాస్తవానికి ఇండియాలో కోట్ల మంది కస్టమర్లు ఉన్న ట్విట్టర్ దాని ద్వారా ఆదాయాలను ట్యాప్ చేయడంలో భారీగా వెనపడిందని చెప్పుకోవచ్చు. కేవలం ఒక్క రోజులో ఎలాన్ మస్క్ సంపద ఏకంగా 33.5 బిలియన్ డాలర్లు పెరిగి 270 బిలియన్ డాలర్లకు చేరుకుంది. వాస్తవానికి ఇదొక పెద్ద రికార్డు. ఎందుకంటే ఇంత భారీ స్థాయిలో డబ్బును కేవలం ఒక్క రోజులో ఏ బిలియనీర్ సంపాదించి ఉండకపోవచ్చు. మస్క్ తర్వాత బిలియనీర్ల జాబితాలో రెండవ స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్ మధ్య దాదాపు 61 బిలియన్ డాలర్లు తేడా ఉంది.



## రతన్ టాటా పెంపుడు శునకం ‘టిటో’కు వాటా!

**ముంబై, అక్టోబరు 25:** రతన్ టాటా మూగజీవాలపై ఎంత ప్రేమ చూపించేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన చివరి శ్వాస వరకూ తన పెంపుడు జంతువుల సంరక్షణకు లోటు రాకుండా ఏర్పాట్లు చేశారు. ఒక నివేదిక ప్రకారం రతన్ టాటా రాసిన రూ.10వేల కోట్ల వీలునామాలో తన పెంపుడు జర్మన్ షెపర్డ్ శునకం ‘టిటో’ను చేర్చారు. ఈ శునకానికి ‘అపరిమిత’ సంరక్షణ కోసం ప్రత్యేక నిబంధనలను రూపొందించినట్లు తెలిసింది. ఐదారేళ్ల క్రితం ఇదే పేరుతో ఇంతకు ముందున్న శునకం చనిపోయిన తర్వాత ఇప్పుడున్న టిటోను ఆయన తెచ్చుకుని సంరక్షణ బాధ్యతలు చూసేవారు. రతన్ టాటా దగ్గర చాలా యేళ్లుగా వంటమనిషిగా పనిచేస్తున్న రాజన్ షా ఇకపై టిటో సంరక్షణ బాధ్యతలు చూసుకుంటారు. నివేదిక ప్రకారం టాటాతో మూడు దశాబ్దాలుగా ఉంటున్న పనిమనిషి సుబ్బయ్యకు సంబంధించిన నిబంధనలను కూడా వీలునామాలో చేర్చారు. రూ.10 వేల కోట్లకుపైగా ఉన్న రతన్ టాటా ఆస్తులలో అలీ బాగ్‌లోని 2వేలచదరపు అడుగుల బీచ్ బంగ్లా, ముంబైలోని జుహు తారా రోడ్‌లోని 2-అంతస్తుల ఇల్లు, రూ.350 కోట్లకు పైగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు, టాటా సన్స్‌లో 0.83శాతం వాటా లున్నాయి. దీన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్‌కి బదిలీ చేయనున్నారు.



## మరో కొత్త సేవలకు స్విగ్గీ శ్రీకారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** త్వరలో పబ్లిక్ ఇష్యూకు రాబోతున్న ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ మరో కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. విదేశాల్లో ఉంటున్న వారు భారత్‌లో ఉండే తమ బంధుమిత్రులకు ఫుడ్ ఆర్డర్ చేసుకునేలా ఇంటర్నేషనల్ లాగిన్ సదుపాయాన్ని తీసుకొచ్చింది. అమెరికా, కెనడా, జర్మనీ, యుకే తదితర దేశాల నుంచి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది. స్విగ్గీలో ఫుడ్ ఆర్డర్‌తో పాటు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో వస్తువులు, డైనవుట్ ద్వారా టేబుల్స్ కూడా బుక్ చేయొచ్చని స్విగ్గీ తెలిపింది. ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డులు, యుపిఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చని పేర్కొంది. విదేశాల్లో ఉంటున్న వారు భారత్‌లో నివసిస్తున్న తమ వారిని సర్‌ప్రైజ్ చేసేందుకు ఈ సదుపాయం వినియోగించుకోవచ్చని స్విగ్గీ సహ వ్యవస్థాపకులు ఫణి కిషన్ పేర్కొన్నారు. త్వరలో స్విగ్గీ ఐపిఒకు రాబోతోంది. ఇప్పటికే సెబి నుంచి ఆమోదం పొందిన ఆ సంస్థ, సుమారు రూ.10వేల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఫ్రెష్, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనుంది. ఈ క్రమంలోనే ఇటీవల ప్లాట్‌ఫామ్ ఫీజు పెంచింది. దీంతో పాటు ఆహార నాణ్యతకు సీల్, బోల్ట్ పేరుతో 10 నిమిషాల్లోనే ఫుడ్ డెలివరీ, బల్క్ ఆర్డర్ల కోసం ఎక్స్‌ఎల్ పేరిట కొత్త తరహా సేవలకు శ్రీకారం చుడుతూ వస్తోంది. తాజాగా ఇంటర్నేషనల్ లాగిన సదుపాయాన్ని తీసుకురావడం విశేషం.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps